ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.TELTEL / 2013 /50370

గురువారం 07.08.2025 | సంపుటి :12 సంచిక : 19 | పేజీలు :12 వెల : రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

బీసీ రిజర్వేషన్ ఇస్తారా?.. గద్దెదిగుతారా?..

తేల్చుకోండి

ప్రధాని మోదీకి సీఎం రేవంత్ సవాల్

టీపీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన మహాధర్నా కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు • బీసీలపై మీకెందుకు ఇంత కక్ష?

తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది? • మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సీఎం

ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్వేగపూరిత ప్రసంగం

న్యూఢిల్లీ(జనంసాక్షి):బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్ర ధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్ర ధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించు కుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్ర ధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహా ధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపోతే ప్రధాని మో డీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధా ని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల ని బంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నిం చారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రా హుల్ గాంధీని మిగతా 2లో..

బీసీల రిజర్వేషన్ల బిల్లును సాధించి తీరుతాం

- మోడీని గద్దెదించితేనే అది సాధ్యం
- ఢిల్లీలో మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో

బీసీ రిజర్వేషన్ పోరాటానికి అన్ని స్థాయిల్లో మద్దతు

మహాధర్నాకు హాజరై సంఘీభావం ప్రకటించిన కనిమొళి

బీసీలపై కాంగ్రెస్‌ది కపట ప్రేమ: బండి

కులగణనతో దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిన తెలంగాణ

- బీసీ కోటా బిల్లును తొక్కిపెట్టిన మోడీ ప్రభుత్వం
- ఢిల్లీ మహాధర్నాలో మహేశ్ కుమార్ గౌడ్

కులగణన ఆధారంగా సామాజిక న్యాయం కోరుతున్నాం

బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు:రాహుల్

పార్ట 2లో

భారత్‌పై అమెరికా పన్నుల యుద్ధం

టారీఫ్‌లు మరో 25% పెంపు

- మళ్లీ ట్రంప్ సుంకాల మోత..
- మొత్తం 50 శాతానికి చేరిన వడ్డింపులు

వాషింగ్టన్(జనంసాక్షి):

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు పేల్చారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపు తున్న భారత్‌పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధించారు. దీంతో భారత్ నుంచి దిగుమ తయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయం లో అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా అన్నంత పనీ చేశారు. రష్యా నుంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా చమురు కొనుగో ళ్లు జరుపుతున్నందునే ఈ టారిఫ్ విధిస్తున్నట్లు ఎగ్జి క్యూటివ్ ఆర్డర్‌లో ట్రంప్ స్పష్టంగా పేర్కొన్నారు. ప్రతీ కార సుంకాల్లో భాగంగా ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానుం డగా.. కొత్తగా విధించిన 25 శాతం అదనపు సుం కాలు ఆగస్టు 27 నుంచి మిగతా 2లో..

మోదీ చేతులను ట్రంప్ కట్టేశారు

- అమెరికాలో అదానీపై విచారణ సాగుతోంది
- అందుకే ప్రధాని మౌనంగా ఉన్నారు:రాహుల్

ట్రంప్ సుంకాల వేళ..

రష్యాకు డోభాల్

భారత్‌లాంటి దేశాన్ని దూరం చేసుకోవద్దు

ట్రంప్ సుంకాల పెంపుపై నిక్కీ హేలీ ఆసక్తికర వ్యాఖ్యలు

పార్ట 2 లో

భారత్,పాక్ ఉద్రిక్తతలకు

కశ్మీర్ సమస్యే ప్రధాన కారణం

ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు

ఇస్లామాబాద్(జనంసాక్షి):

జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దయి ఆరేళ్లు పూర్త యిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కశ్మీర్ అం శంపై మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త తలకు కశ్మీర్ ప్రధాన కారణమని మరోసారి నోరు పారేసుకున్నారు. శాంతిస్థాపన కోసం 2019లో భారత ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు చేయడంపై అక్కసు వెళ్లగ క్కారు. ఈ విషయంలో న్యూఢిల్లీ ఏకపక్షంగా చర్యలు తీసుకుందంటూ ఆయన భారత్‌పై నిందలు మోపారు. ఈ సమస్యకు న్యాయపరమైన పరిష్కారానికి తమ విదేశాంగ విధానం కట్టుబడి మిగతా 2లో..

తొలగించిన ఓటర్ల వివరాలు ఇవ్వండి

సంక్షేమ పథకాలపై సీఎం చిత్రం వాడుకుంటే తప్పేంటి?

మద్రాస్ హైకోర్టు తీర్పును తోసిపుచ్చిన సుప్రీం

న్యూఢిల్లీ(జనంసాక్షి):సంక్షేమ పథకా ల్లో సీఎం ఫొటోను వినియోగించే విష యంలో సర్వోన్నత న్యాయస్థానం కీల క తీర్పును వెలువరించింది. ఇదే అం శంపై మద్రాస్ హైకోర్టు ఇచ్చిన మిగతా 12లో..

- ఆగస్టు 9వ తేదీలోగా అందించాలి
- బీహార్ ఎన్ఐఆర్ వ్యవహారంలో ఈసీకి సుప్రీం కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు6(జనంసాక్షి):

బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ ఈనెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది. దీనిపై సుప్రీంకోర్టు బుధవారంనాడు ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలను ఆగస్టు 9వ తేదీ లోగా తమకు సమర్పించాలని ఆదేశించిం ది. బిహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌ను అసో సియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే ఎన్‌జీఓ గతంలో సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితా మిగతా 12లో..

చేనేతకు పూర్వవైభవం తీసుకొస్తాం

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు

హైదరాబాద్(జనంసాక్షి):

చేనేత రంగానికి, నేతన్నల కుటుంబాలకు పూర్వ వైభవం తీసుకువచ్చే దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం(ఆగస్టు 7) సందర్భంగా నేతన్నలకు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తున్నదో, అంతే ప్రాధాన్యత నేతన్నలకు ఇస్తున్నదని చెప్పారు. చేనేత కార్మికుల పాత బకాయిలు విడుదల చేయడంతో పాటు, చేనేత కార్మికులకు లక్ష రూపాయల వరకు ఉన్న రుణాలు మాఫీ చేయడం జరిగిందని చెప్పారు. చేనేత కార్మికుల సమగ్రాభివృద్ధికి తెలంగాణ చేనేత అభయ హస్తం పథకం, తెలంగాణ నేతన్న పొదుపు , నేతన్న బీమా, తెలంగాణ నేతన్నకు భరోసా వంటి వినూత్న కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

వదలని వరద

నిన్న ఉత్తరకాశీ.. నేడు హిమాచల్‌ప్రదేశ్

- ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న ఆకస్మిక వరదలు
- ధరాలీలో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్ చిక్కుకుపోయిన యాత్రికులు

ఢిల్లీ(జనంసాక్షి):హిమాచల్ ప్రదేశ్, ఉత్తరా ఖండ్ రాష్ట్రాలను ఆకస్మిక వరదలు చుట్టుము డుతున్నాయి. ఉత్తరకాశీ జిల్లాలో జలవిల యం బీభత్సం సృష్టించిన విషయం తెలిసిం దే. తాజాగా హిమాచల్ ప్రదేశ్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. హిమాచల్ రాష్ట్ర వ్యాప్తంగా గతకొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. టాంగ్లింగ్ ప్రాంతంలో కురిసిన వర్షం కారణంగా కిన్నెర్ కైలాష్ యాత్ర మార్గంలో ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ వరద ల్లో వందలాది మంది యాత్రికులు పర్వత మార్గంలో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీ సులు వెంటనే రంగంలోకి దిగారు. సాహ సోపేతమైన ఆపరేషన్ చేపట్టారు. రోప్‌వే సాయంతో దాదాపు 413 మంది యాత్రికు లను రక్షించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కాగా, రెండు రోజుల నుంచి హిమాచల్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు చాలాచోట్ల మిగతా 2లో..

డిమాండ్ మేర యూరియా సరఫరా చేయండి

కేంద్రమంత్రులు జెపి నడ్డా,నిర్మలా సీతారామన్‌లకు మంత్రి తుమ్మల వినతి

న్యూఢిల్లీ(జనంసాక్షి):బీసీలకు 43 శాతం రిజర్వేషన్లు కల్పించేలా ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో ధర్నాకు హాజరైన మంత్రి తుమ్మల,పార్లమెంట్ లో కేంద్ర మం త్రులను కలిసి రాష్ట్రానికి కేటాయింపుల ప్రకారం రావా ల్సిన యూరియాను వెంటనే సరఫరా చేయాలని కోరడం జరిగింది. ఎప్రిల్ నుండి ఇప్పటి వరకు యూరియా సరఫరాలో ఏర్పడిన లోటును కూడా ఆగస్టు నెల కేటాయింపులతో పాటే సరఫరా చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రం లో కేవలం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, సరఫరాలో ఆల స్యం తలెత్తితే రైతులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని కేంద్ర మంత్రి నడ్డాగారి దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు నెలకు రాష్ట్రానికి 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందని.. కేటా యించిన యూరియాను తక్షణమే సరఫరా చేయాల న్నారు. ఎప్రిల్ నుండి జులై వరకు రాష్ట్రానికి రావాల్సిన యూరియాలో 2.10 లక్షల మిగతా 2లో..

నేను కేవలం గేమింగ్ యాప్‌నే

ప్రమోట్ చేశా..

ఈడీ విచారణలో నటుడు విజయ్ దేవరకొండ

హైదరాబాద్(జనంసాక్షి): తాను గేమింగ్ యాప్‌నే ప్రమోట్ చేశానని, గేమింగ్ యాప్స్ కు, బెట్టింగ్ యాప్స్‌కు తేడా ఉందన్నారు న టుడు విజయ్ దేవరకొండ దాదాపు నాలు గున్నర గంటల పాటు ఈడీ విచారణ అనం తరం ఆయన మీడియాతో మాట్లాడారు.

మిగతా 2లో..

సంధ్యథియేటర్ తొక్కిసలాట ఘటనపై

మళ్లీ దర్యాప్తు జరపండి

ఆరు వారాల్లో మరో నివేదిక ఇవ్వాలి • తెలంగాణ సీఎస్‌కు ఎన్‌హెచ్ఆర్‌సి నోటీసు

హైదరాబాద్(జనంసాక్షి):

అల్లు అర్జున్ పుష్ప-2' సినిమా విడు దల సందర్భంగా హీరో అల్లు అర్జున్ అతిథిగా వచ్చారు. దీంతో తమ అభిమాన హీరోను చూస్తేందుకు వేల సంఖ్యలో ఫ్యాన్స్ అక్కడకు వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగి.. ఒక మహిళ మిగతా 2లో..

మోడీ చైనా పర్యటన

ఖరారు

ఆగస్టు 31 నుంచి ప్రారంభం

కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని

న్యూఢిల్లీ(జనంసాక్షి):ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటన ఖరారైంది. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ.. రెండు రోజుల పాటూ చైనాలో ప్రధాని పర్యటించనున్నారు. అక్కడ టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఇక చైనా పర్యటన అనంతరం ప్రధాని మోదీ జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. 2019 గాల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనా పర్యటకు వెళ్తుండటం ఇదే తొలిసారి. మరోవైపు భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల వేళ మోదీ చైనా పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.

కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

దేశ రాజధాని ఢిల్లీలో ఉమ్మడి కేంద్ర సచివాలయ ప్రాజెక్టు కింద మొత్తం 10 కార్యాలయ భవనాల నిర్మాణాన్ని 22 నెలల్లో పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రకటించింది. వాటిలో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. సీసీఎస్-3గా పరిగణిస్తున్న కర్తవ్య భవన్‌లోకి కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాల శాఖ, పెట్రోలియం శాఖలతోపాటు ప్రధానమంత్రికి ముఖ్య శాస్త్ర వ్యవహారాల సలహాదారు కార్యాలయాలు తరలివెళ్లనున్నాయి. 2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో సిద్ధమైన మొదటి భవనమిదే. ప్రస్తుతం శాస్త్రి భవన్, కృషి భవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్ భవన్‌లలో ఉన్న కేంద్ర మిగతా 9లో..

రాహుల్ గాంధీకి

ఊరట

అమిత్‌షా పరువు నష్టం కేసులో బెయిల్ మంజూరు

హైదరాబాద్(జనంసాక్షి):

కేంద్రం హోం మంత్రి అమి త్‌షా పరువుకు భంగం కలిగిం చేలా వాఖ్యలు చేశారనే కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీకి ఊరట లభిం చింది. ఈ కేసులో ఆయనకు జార్ఖాండ్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు చే సింది. రాహుల్ గాంధీ స్వ యంగా చాయిబాసా కోర్టు ముందు బుధవారంనాడు హాజ రయ్యారు. దీనికి ముందు, మిగతా 9లో..

డిమాండ్ మేర యూరియా సరఫరా చేయండి

కేంద్రమంత్రులు జెపి నడ్డా,నిర్మలా సీతారామన్‌లకు మంత్రి తుమ్మల వినతి

న్యూఢిల్లీ(జనంసాక్షి):బీసీలకు 43 శాతం రిజర్వేషన్లు కల్పించేలా ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో ధర్నాకు హాజరైన మంత్రి తుమ్మల,పార్లమెంట్ లో కేంద్ర మం త్రులను కలిసి రాష్ట్రానికి కేటాయింపుల ప్రకారం రావా ల్సిన యూరియాను వెంటనే సరఫరా చేయాలని కోరడం జరిగింది. ఎప్రిల్ నుండి ఇప్పటి వరకు యూరియా సరఫరాలో ఏర్పడిన లోటును కూడా ఆగస్టు నెల కేటాయింపులతో పాటే సరఫరా చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రం లో కేవలం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, సరఫరాలో ఆల స్యం తలెత్తితే రైతులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని కేంద్ర మంత్రి నడ్డాగారి దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు నెలకు రాష్ట్రానికి 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందని.. కేటా యించిన యూరియాను తక్షణమే సరఫరా చేయాల న్నారు. ఎప్రిల్ నుండి జులై వరకు రాష్ట్రానికి రావాల్సిన యూరియాలో 2.10 లక్షల మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
07.08.2025

తేల్చుకోండి

బీసీ రిజర్వేషన్ ఇస్తారా? గద్దె దిగుతారా?..

ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్ధతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్?తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని.. జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు.దిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా?మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది?తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా?ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా?పేరు బంధం తెగిన తెరాస పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈసందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మరోసారి విరుచుపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్ధతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు- ఇటు- గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు.వంద మాటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను కడిగిపారేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.బీసీల ఓట్లు- మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలే తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బీసీ రిజర్వేషన్ పోరాటానికి అన్ని స్థాయిల్లో మద్దతు

న్యూఢిల్లీ(జనంసాక్షి):బీసీ రిజర్వేషన్ల పెంపుకోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి డీఎంకే మద్దతు ఇస్తోందని ఆ పార్టీ ఎంపీ కనిమొళి అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ కోటా కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర జరుగుతోన్న మహాధర్నాకు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన కనిమొళి.. రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో తమ మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఈ పోరాటంలో తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్‌కు డీఎంకే మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ ఒక పెద్ద తప్పును సరి చేస్తోందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కేంద్రం అభివృద్ధిని అడ్డుకుం టోందని విమర్శించారు. ప్రజల యోగక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ మద్దత్తుగా ఉంటామన్నారు. రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు కనిమొళి.. తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తమిళినాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నా యని చెప్పారు. పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందన్నారు. దేశంలో పోరాటం చేసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏ-కై-క రాష్ట్రం తమిళనాడు అని తెలిపారు. పార్లమెంటు-లో కూడా ఈ అంశంపై తెలంగాణ ఎంపీలు చేసే పోరాటానికి డీఎంకే మద్దతు ఉంటుందన్నారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను కేంద్రం ఆమోదించాలనే డిమాండ్‌తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆగస్టు 6న జంతర్‌మంతర్ దగ్గర మహా ధర్నా నిర్వహిస్తోంది. ఇప్పటికే డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు- మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీలోని బీసీ నేతలు, బీసీ సంఘాల నాయకులంతా హాజరయ్యారు.

బీసీలపై కాంగ్రెస్‌ది కపట ప్రేమ

హైదరాబాద్(జనంసాక్షి):50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీలను పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా?.. సీఎంను చేసిన లెక్కలు ఉన్నాయా ఉంటే చెప్పాలని కేంద్ర మంత్రి బండిసంజయ్ ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని ఆరోపణలు చేశారు. ఇది కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదని.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనేనని విమర్శలు చేశారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీ వేదికగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీ ముసుగులో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని క్లారిటీ ఇచ్చారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు బండి సంజయ్. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని నిలదీశారు. తెలంగాణ కేబినెట్, నామినేటెడ్ పదవుల్లో ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా? అని సవాల్ విసిరారు. లోక్‌సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీనా బీసీల గురించి తమకు నీతులు చెప్పేది? అని నిలదీశారు. బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదేనని ఉద్ఘాటించారు బండి సంజయ్. 27మంది బీసీ కేంద్రమంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత బీజేపీదేనని బండి సంజయ్ కేంద్రంపై నెపం మోసిందని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల నుంచి కాంగ్రెస్ నేతలు తప్పుకోవాలనుకుంటున్నారని ధ్వజమెత్తారు. యూపీ, బెంగాల్, బిహార్ తరహాలో తెలంగాణలోనూ కాంగ్రెస్ కనుమరుగవడం తథ్యమని బండి సంజయ్ హెచ్చరించారు. ఈరోజు న్యూఢిల్లీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్పా బీసీల కోసం కానేకాదని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌పై కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు. మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్‌ను అమలు చేయాలనుకుంటోందని విమర్శించారు. బీసీలను ఘోరంగా మోసం చేస్తోంది. అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని బండి సంజయ్ ఆక్షేపించారు.

భారత్,పాక్ ఉద్రిక్తతలకు కశ్మీరే ప్రధాన కారణం

ఉందంటూ మళ్లీ పాత పాటే పాడారు. ఓ ర్యాలీలో పాక్ ఉప ప్రధాని ఇషాక్‌దార్ మాట్లాడుతూ.. తాము పొరుగుదేశాలతో స్నేహపూర్వక సంబంధాలను కోరుకుంటున్నామన్నారు. ఘర్షణల కంటే దౌత్యాన్నే ఇష్టపడతామంటూ వ్యాఖ్యలు చేశారు. ఈసందర్భంగా ఎవరైనా దురాక్రమణలకు పాల్పడితే గట్టిగా బదులు ఇచ్చేందుకు తమ సాయుధ దళాలు తగిన సామర్థ్యం కలిగి ఉన్నాయన్నారు. ఆర్టికల్ 370 రద్దుకు వ్యతిరేకంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో సహా పలు ప్రావిన్స్‌లలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం గమనార్హం.

ఈపీఎస్ కనీస పింఛనుపై త్వరలో ప్రకటన..

కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయ

విశాఖపట్నం: ఈపీఎస్-95 పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయను విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ కోరారు. ప్రభుత్వం రంగ సంస్థలు (పీఎస్‌యూ), ప్రైవేట్ రంగాల నుంచి పదవీ విరమణ చేసిన వేల మంది ఉద్యోగులు తక్కువ పెన్షన్‌తో జీవితాన్ని కొనసాగిస్తున్నారని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పెన్షన్ మొత్తం పెంపు, చెల్లింపుల వేగవంతం తదితర అంశాలను పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందిస్తూ.. పెన్షనర్లకు కనీస పెన్షన్ నిర్ణయంపై కేంద్రం త్వరలో కీలక ప్రకటన చేస్తుందని ఎంపీకి కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. ఉద్యోగ భవిష్య నిధి చందారులకు ఈపీఎస్-95 కింద చెల్లించే కనీస పెన్షన్ మొత్తాన్ని పెంచాలని చాలా ఏళ్లుగా డిమాండ్లు వస్తున్నాయి. పెన్షన్ మొత్తాన్ని కనీసం రూ.7 వేలకు పెంచాలని ఈపీఎస్-95 ఆందోళన కమిటీ ఎప్పటి నుంచో కోరుతోంది. ఢిల్లీ వేదికగా పలుమార్లు ఈ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు కూడా నిర్వహించారు. పెన్షనర్లు, వారి జీవిత భాగస్వామికి ఉచిత ఆరోగ్య బీమా కల్పించాలన్న డిమాండ్ కూడా ఉంది. కేంద్రం దీనిపై సానుకూల నిర్ణయం తీసుకుంటే దేశంలో సుమారు 80 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది.

బీసీల రిజర్వేషన్ల బిల్లును సాధించి తీరుతాం

న్యూఢిల్లీ(జనంసాక్షి):బీసీ బిల్లును కేంద్రం ఆమోదించకపోతే మోదీని గద్దె దించుతామని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రాహుల్‌ను ప్రధానిని చేసి బిల్లు ఆమోదింప చేసుకుంటామని అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలన్నారు. కేంద్రం 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కులగణనతో దేశానికి రోల్ మాడల్‌గా నిలిచిన తెలంగాణ

న్యూఢిల్లీ(జనంసాక్షి):తెలంగాణలో కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులు ఆమోదించామని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. కులగణన చేసి దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించి పంపిన బీసీ కోటా బిల్లులను ప్రధాని మోడీ నాలుగు నెలలుగా తొక్కిపెట్టారని విమర్శించారు. బీసీ కోటా బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపితే రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని ప్రధాని మోడీ భయమని ఎద్దేవా చేశారు.ఢిల్లీలో టీ-పీసీసీ చేపట్టిన బీసీ మహాధర్నా చూసైనా కేంద్రంలోని మోడీ సర్కార్ కు కనువిప్పు కలగాలని..మోడీ తల్చుకుంటే సాయంత్రాని కే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ కోటా బిల్లు తేవటం చారిత్రాత్మకమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్న మొనగాడు సీఎం రేవంత్ రెడ్డి అని.. ఆయన చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. బీసీ కోటా బిల్లుతో మోడీ పరేషాన్లో ఉన్నారని అన్నారు. ఇన్నాళ్లు బీసీలకు రిజర్వేషన్లు అడిగితే ఏ లెక్కన అడుగుతున్నారని అన్నారు. ఇప్పుడు కుల గణన చేసి ఆ లెక్కల ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని అడుగుతున్నామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలో కులగణన చేసి అసెంబ్లీలో ఆమోదించామని.. ఇప్పుడు దేశంలోని బీసీలంతా తెలంగాణ వైపు.. రేవంత్ వైపు చూస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ ఎక్కడ మాట్లాడినా.. తెలంగాణ వైపు చూడండి.. రేవంత్ వైపు చూడండి అని చెప్తున్నారని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బీసీ కోటా బిల్లులను నాలుగు మాసాలుగా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందని ఫైర్ అయ్యారు. మోడీకి బీసీల బాధ తెలియాలనే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎప్పుడైనా పనిచేసి గెలిచారా..? ఎప్పుడూ రాముడు, హనుమంతుడు పేరు చెప్పి గెలవాలని చూస్తారని విమర్శించారు. మేము కూడా దేవుళ్లను పూజిస్తాం కానీ దేవుని పేరుతో రాజకీయం చేయం ఓట్లు- అడగమన్నారు. బీజేపీ ముస్లింల పేరు చెప్పి బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని చూస్తోంది. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేకనే ఇలాంటి సొల్లు కబుర్లు చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కులగణన ఆధారంగా సామాజిక న్యాయం కోరుతున్నాం: రాహుల్

న్యూఢిల్లీ(జనంసాక్షి):కులగణన ఆధారంగా సామాజిక న్యాయం కోరుతున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దిల్లీలో తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బీసీ ధర్నాపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదించాలనే డిమాండ్‌తో ధర్నా జరిగినట్లు చెప్పారు. కాంగ్రెస్ మహాధర్నాకు రాష్ట్రపతి స్పందిస్తారని ఆశిస్తున్నా. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు అవుతుంది. ఈ పోరాటం కేవలం తెలంగాణ కోసమే కాదు.. దేశంలోని అణగారిన వర్గాలందరి కోసం. ఈ ధర్నాకు హాజరైన ఇండియా కూటమి నేతలకు ధన్యవాదాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

నేను కేవలం గేమింగ్ యాప్‌నే ప్రమోట్ చేశా

"బెట్టింగ్ యాప్ కేసులో నా పేరు రావడంతో విచారణకు పిలిచారు. దేశంలో బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్.. ఇలా రెండు రకాలు ఉన్నాయి. నేను %ూ%23 అనే గేమింగ్ యాప్‌ని ప్రమోట్ చేశానని క్లారిటీ ఇచ్చా. బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌కి సంబంధం లేదు. గేమింగ్ యాప్స్ చాలా రాష్ట్రాల్లో లీగల్. గేమింగ్ యాప్స్‌కి జీఎస్టీ, టాక్స్, అనుమతులు, రిజిస్ట్రేషన్ ఉంటాయి. నా బ్యాంకు లావాదేవీల వివరాలన్నీ ఈడీకి సమర్పించా. నేను ప్రమోట్ చేసిన 23 యాప్ తెలంగాణలో ఓపెన్ కాదు. నేను లీగల్ గేమింగ్ యాప్‌ను మాత్రమే ప్రమోట్ చేశా. సంబంధిత కంపెనీతో నేను చేసుకున్న ఒప్పందం వివరాలూ ఈడీకి వెల్లడించా" అని తెలిపారు.

హైదరాబాద్‌లో డీకే..

మర్యాదపూర్వకంగా కలిసిన రాజగోపాల్

హైదరాబాద్(జనంసాక్షి): కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో బస చేసిన డికెతో ఓ ప్రైవేట్ హోటల్లో.. భేటీ అయ్యారు. రాజగోపాల్ రెడ్డి, డీకే శివకుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అయితే తాజాగా రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని తెలిపారు. కాంగ్రెస్‌లో తనని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని కుండబద్దలు కొట్టారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగాని-కై-నా రెడీ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే గత కొన్నిరోజులుగా.. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్, రాజగోపాల్ రెడ్డిల భేటీ- ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే గురువారం డీకే శివకుమార్, సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్నట్లు- సమాచారం.

భారత్‌పై అమెరికా పన్నుల యుద్ధం

వర్తింపజేస్తున్నట్లు ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు. ఒకవేళ ఈ సుంకా లకు ప్రతీకారంగా భారత్ ఏదైనా సుంకాలు వడ్డించా లని ప్రయత్నిస్తే ఈ టారిఫ్‌లను అధ్యక్షుడు సవరిం చొచ్చని వైట్‌హౌస్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొం ది. దీనిపై కేంద్రం ఏవిధంగా బదులిస్తుందో చూడాలి.తాజా పరిణామంపై కాంగ్రెస్ స్పందించింది. నరేంద్ర మోదీ మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మొత్తంగా 50 శాతం సుంకం విధించారని తెలిపింది. ట్రంప్ నిరంతరం మన దేశంపై చర్యలు తీసుకుంటున్నా.. ప్రధాని మోదీ మాత్రం కనీసం ఆయన పేరు ను కూడా ప్రస్తావించడం లేదం టూ విమర్శించింది. ఇప్పటికైనా ప్రధాని మోదీ ధైర్యం చూపించాలని, ట్రంప్ చర్యలకు తగిన సమాధానం ఇవ్వాలని కోరుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది.

మోదీ చేతులను ట్రంప్ కట్టేశారు

భారత్‌పై గణనీయంగా టారిఫ్‌లు పెంచుతానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగిన సంగతి తెలిసిందే. వీటిపై ప్రధాని మోదీ మౌనంగా ఉండటంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. ఈసందర్భంగా మోదీ చేతులు కట్టేశారంటూ ఎద్దేవా చేశారు.అమెరికాలో అదానీపై విచారణ జరుగుతుంది కాబట్టి.. టారిఫ్‌లపై ట్రంప్ పదేపదే బెదిరింపులకు పాల్పడినా మోదీ మౌనంగా ఉండిపోయారని రాహుల్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ విషయాన్ని దేశ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. మోదీ, (అదానీ, అంబానీలను ఉద్దేశిస్తూ), రష్యా చమురు ఒప్పందాల ఆర్థిక వ్యవహారాలు బయటపడతాయని వ్యాఖ్యానించారు. మోదీ చేతులు కట్టేశారంటూ విమర్శించారు. రష్యా తో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తుండటంతో భారత్‌పై ట్రంప్ మండిపడుతున్నారు.

రష్యా పర్యటనకు డోభాల్

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో భారత్‌పై సుంకాల హెచ్చరికలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రతరం చేశారు.ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ రష్యా పర్యటనకు వెళ్లారు. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది.డోభాల్ పర్యటన ముందుగానే ఖరారైందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. అయితే, భారత్- రష్యా సంబంధాలపై ట్రంప్ ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఈ పర్యటన చర్చనీయాంశంగా మారింది. మాస్కోతో రక్షణ, ఇంధన సంబంధాల బలోపేతమే ఈ పర్యటన ముఖ్య లక్ష్యంగా తెలిపాయి. రష్యా చమురు సరఫరాలు, పరిశ్రమల సహకారం వంటి వాటితో పాటు మరిన్ని ఎస్-400 క్షిపణి వ్యవస్థలు, రష్యాకు చెందిన ఎస్‌యూ-57 యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించిన కీలక అంశాలపై మాస్కో అధికారులతో డోభాల్ చర్చలు జరిపే అవకాశం ఉందని వెల్లడించాయి. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కూడా ఈ నెలాఖరులో రష్యాలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. ఇరుదేశాల మధ్య రక్షణ, ఇంధన, వాణిజ్య చర్చలే లక్ష్యంగా ఆయన పర్యటన ఉండనున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ద్వైపాక్షిక, అంతర్జాతీయ అంశాలపై చర్చించేందుకు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో సమావేశం కానున్నారు.

భారత్‌లాంటి దేశాన్ని దూరం చేసుకోవద్దు..

న్యూయార్క్(జనంసాక్షి):భారత్ లాంటి బలమైన మిత్ర దేశంతో అమెరికా తన సంబంధాలను దెబ్బతీసుకోకూడదని భారత సంతతికి చెందిన రిపబ్లికన్ నాయకురాలు నిక్కీ హేలీ పేర్కొన్నారు.భారత్ తమకు మంచి భాగస్వామి కాదంటూ, దానిపై సుంకాల భారాన్నీ గణనీయంగా పెంచుతానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నిక్కీ హేలీ ఇరుదేశాల సంబంధాలపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయకూడదు కానీ, చైనా చేయొచ్చా అని ఆమె ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. రష్యా నుంచి చైనా అత్యధికంగా ఇంధనం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అలాంటి దేశానికి మాత్రం సుంకాల నుంచి 90 రోజులు మినహాయింపు ఇచ్చారని ట్రంప్ పరిపాలనపై పరోక్షంగా విమర్శలు చేశారు. ఈసందర్భంగా చైనాకు ఇలాంటి అనుమతులు ఇస్తూ.. భారత్ లాంటి బలమైన మిత్ర దేశంతో సంబంధాలను దూరం చేసుకోవద్దని సూచించారు.దక్షిణ కరోలినా మాజీ గవర్నర్ అయిన హేలీ.. ట్రంప్ మొదటిసారి అధికారంలో ఉన్నప్పుడు ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారిగా ఉన్నారు. 2024లో అధ్యక్ష అభ్యర్థి రేసులో పోటీ చేసిన ఆమె.. ఆ తర్వాత ట్రంప్‌నకు మద్దతు తెలిపారు.ఇదిలాఉండగా.. నిన్న, మొన్నటివరకు భారత్‌ను తమ మిత్రదేశంగా పేర్కొన్న ట్రంప్, తాజాగా మాట మార్చేశారు.

వదలని వరద

కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ కారణంగా దాదాపు 450 రోడ్లను అధికారులు మూసివేశారు. ముఖ్యంగా మండి జిల్లా అత్యంత ప్రభావితమైంది. ఇక్కడ దాదాపు 295 రోడ్లు మూసుకుపోయాయి. ఇక సిమ్లాలోని చక్కీమోర్ వద్ద కొండచరియలు విరిగిపడటంతో కీలకమైన చండీగఢ్-సిమ్లా జాతీయ రహదారిని అ

సింగరేణి కార్యకలాపాలపై లోక్‌సభలో గళమెత్తిన ఎంపీ కావ్య

న్యూఢిల్లీ (జనంసాక్షి) : వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం లోక్‌సభలో సింగరేణి కంపెనీపై కీలక ప్రశ్నలు అడిగారు. వరంగల్ ప్రాంతానికి సింగరేణి ఇచ్చిన ఉద్యోగాలు, ఎస్సీ అభ్యర్థుల నియామకాలు, మరియు భవిష్యత్తులో సింగరేణి విస్తరణ గురించి వివరాలు తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ కోరారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి గారు సమాధానం ఇచ్చారు. అందులో భాగంగా 2020 నుండి 2025 వరకు వరంగల్‌లో 1,136 స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. సింగరేణి కారణంగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలతో పాటు ఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరగాలన్నారు. సింగరేణి ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత ఉండాలని స్పష్టం చేసారు. అలాగే, వరంగల్‌లో సింగరేణి విస్తరణ జరగితే యువతకు మరిన్ని ఉద్యోగాలు వస్తాయని, జిల్లా అభివృద్ధి వేగవంతమవుతుందని ఎంపీ అభిప్రాయపడ్డారు. సింగరేణి కంపెనీ విస్తరణకు వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య కోరారు.

'బీబీసీ'తో విశ్వసనీయ సమాచారం

కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వల్లూరి రాంచంద్రం

వరంగల్ (జనంసాక్షి) : నేడు పోటీ ప్రపంచంలోనూ బీబీసీ న్యూస్ ఛానల్ విశ్వసనీయతకు డోకా లేదని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాంచంద్రం నారు. హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ, దూరవిద్య న్యూ సెమినార్ హాల్ లో బుధవారం బిబిసి కలెక్టివ్ న్యూస్ రూమ్ అండ్ బిబిసి తెలుగు ఛానల్ ఆధ్వర్యంలో జర్నలిజం విద్యార్థులకు ఔట్ రీచ్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వల్లూరి రామచంద్రం ముఖ్యఅతిథిగా పాల్గొని వార్తలు సేకరించడంలో బిబిసి న్యూస్ ఇండియా ప్రపంచ దేశాలలో ప్రఖ్యాతి పొందిందని, రాష్ట్రంలో బిబిసి తెలుగు న్యూస్ విస్తరణతో తెలంగాణలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ అండ్ కల్చర్, బీబీసీ న్యూస్ ఇండియా విభాగాధిపతి, ఇక్బాల్ అహ్మద్ కీలకోపన్యాసం చేస్తూ బీబీసీ ఛానల్ ద్వారానే విశ్వసనీయ సమాచారం ప్రజలకు చేరవేస్తున్నారని, బిబిసి ఛానల్ ప్రజలు ఆకర్షించే కథనాల్లో, కచ్చితత్వం, విశ్వసనీయత, ఉండటం వల్లనే బీబీసీ ప్రపంచంలో ప్రజల మన్ననలు పొందుతున్నదని తెలిపారు. 2017లో బీబీసీ రెండు డిజిటల్ భాషల్లో ఉండేది. అందులో ఒకటి హిందీ మరొకటి తమిళ భాషల్లో వెలువడేది. అటువంటిది 2017 తర్వాత బీబీసీలో ఆరు భాషల్లోకి విస్తరించిందని తెలిపారు. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రంలో కూడా బిబిసి తెలుగు ఛానల్ ను ప్రవేశపెడుతున్నామని, బిబిసి లో ఒక కథనం పబ్లిష్ అయితే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉంటుందని అన్నారు. అందువల్ల బిబిసి ఛానల్ లో పనిచేయాలని ఉద్దేశంతో విద్యార్థులు ముందుకు వస్తే ఉద్యోగంతో పాటు, మంచి వేతనం లభిస్తుందని అన్నారు. సమావేశానికి దూరవిద్య కేంద్రం డైరెక్టర్, జర్నలిజం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ఆచార్య సురేష్ లాల్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఏఐ, చాట్ జిపిటి లాంటి అత్యాదునిక టెక్నాలజీ ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు విషయ పరిజ్ఞానం దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ మాట్లాడుతూ బీబీసీ ఔట్ రీచ్ ట్రైనింగ్ స్కీం ద్వారా విద్యార్థులు ఎన్నో మెలకువలు తెలుసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ,ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె బిక్షాలు, బీబీసీ ఛానల్ అసిస్టెంట్ ఎడిటర్, అనిల్, అధ్యాపకులు కంజర్ల నరసింహా రాములు, డాక్టర్ శ్రీకాంత్,డా. సుధాకర్, పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు,ఈర్ల సురేందర్,ప్రనూప్ పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధనే ఊపిరిగా
బతికిన జయశంకర్‌సార్

ఆయన సేవలను ఎప్పటికీ వెలకట్టలే: హరీశ్‌రావు

మహిళా ప్రతినిధి పట్ల పోలీసు చర్యలు బాధాకరం : హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 6 (జనంసాక్షి) : జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా, ఏకైక ఎజెండాగా బతికిన మహనీయుడు జయశంకర్ సార్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. ఆయన తెలంగాణ రాష్ట్ర సాధనకు చేసిన కృషి ఎప్పటికీ వెలకట్టలేమని పేర్కొన్నారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ప్రతీక, తెలంగాణ ముద్దుబిడ్డ, సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. భవిష్యత్ తరాలకు జయశంకర్ స్ఫూర్తిని అందించాలనే ఉద్దేశంతో వారి జీవిత విశేషాలను పాఠ్యపుస్తకాల్లో మాజీ సీఎం కేసీఆర్ చేర్పించారని గుర్తుచేశారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ, భూపాలపల్లి జిల్లాలకు వారి పేరు పెట్టడంతో పాటు, ఏటా ఆయన జయంతి, వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేలా నిర్ణయించారని తెలిపారు. జయశంకర్ సార్.. ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని వారి మార్గంలో పయనించడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు రోజురోజుకు దిగిజారిపోతున్నాయని, మొట్టమొదటి మహిళా హోంమంత్రి, సీనియర్ శాసన సభ్యురాలు అయిన సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ మహిళా సభ్యురాలి పట్ల ఇంత కర్కశంగా, అవమానకరంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా? మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడడం దుర్మార్గమన్నారు. సబితపై అనుచితంగా, అమర్యాదగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని కోరారు.

ఈనెల 9, 10న చలో హుజురాబాద్‌కు వందలాదిగా తరలిరండి

తహఫుజ్ ఖత్మే నబువ్వత్ ఆధ్యాత్మిక సదస్సును విజయవంతం చేయండి

గ్రామీణ ప్రాంత ముస్లింల ఈమాన్ విశ్వాసాన్ని కాపాడే యజ్ఞంలో మీరూ భాగస్వాములు కండి

ముస్లిం సమాజానికి ముఫ్తి ఫియాస్ మొయియుద్దీన్ పిలుపు

కరీంనగర్, ఆగస్టు 06 (జనంసాక్షి) : ప్రస్తుత పరిస్థితుల్లో ఖాధియాని, షకిలియత్ వంటి మొదలగు వర్గాల నుంచి ముస్లిం సమాజాన్ని మేలుకొలుపి, వారి బారి నుండి ముస్లింలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఉమ్మతే మహమ్మదీయా (మహమ్మద్ ప్రవక్త సల్లం అనుచరులపై) ఉందని మజ్లీస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్టు కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని 18వ డివిజన్ షేఖాన్ నగర్ మజీద్ లో నిర్వహించిన "ఇస్ దౌర్ మే ఫిత్నోసే అప్నే ఈమాన్ కో కైసే బచాయే" అనే అంశంపై ఈనెల 9, 10వ తేదీల్లో (శనివారం, ఆదివారం) హుజురాబాద్ జామియా మస్జిద్ లో నిర్వహించబోతున్న ఆధ్యాత్మిక సదస్సును పెద్దఎత్తున విజయవంతం చేయాలని కోరారు. శనివారం సాయంత్రం 5గంటల నుంచి మొదలై ఆదివారం సాయంత్రం 5గంటల వరకు ఈసదస్సు ముగుస్తుందన్నారు. ఈసందర్భంగా ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్తను చిట్ట చివరి ప్రవక్తగా అంగీకరించకుంటే ముస్లిం కాలేడని, విశ్వాసం ఈమాన్ నుండి బహిష్కృతులు అవుతారని చెప్పారు. ఇజ్రాయిల్, ఆంగ్లేయుల కనుసన్నల్లో భారత దేశంలో ఖాధియానియత్, షకిలీయత్, గోహర్ షాహీ, ఇంజనీర్ అలీ మీర్జా వంటి మోసగాళ్లు సోషల్ మీడియాలో ఇస్లాం ముసుగులో కార్యకలాపాలను కొనసాగిస్తూ, ముస్లింల ముసుగులో, వేషధారణలతో అమాయక ముస్లింలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ముస్లిం యువత ఇస్లాం గురించి పూర్తి స్థాయిలో తెలియకుండా ఖాధియాని, షకిలియత్ వర్గాలు ముస్లిం గురువులు, పండితులని నమ్మి, వారిబారిన పడి, ఇస్లాం, ఈమాన్ నుండి తమంతట తాము బహిష్కృతులు అవుతున్నారని, ఇంత పెద్ద ఘటన ఇది వీరికి తెలియకుండానే జరిగిపోతుందన్నారు. ఖాధియాని, షకిలియత్ వర్గాలను స్వీకరించి, వారు చెప్పిన బాటలో నడుస్తూ జీవితం గడిపి, ఒకవేళ మరణిస్తే కాఫీర్ గానే పరిగణించబడుతారని, ఖయామత్ ప్రళయదినం రోజు లేపబడుతారని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ముస్లింలను చేరదీసి, వారి ఈమాన్ విశ్వాసాన్ని కాపాడేందుకు మజ్లీస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్టు నిర్వహిస్తున్న ఈసదస్సులో ప్రతి ఒక్కరూ తమ విధిగా, బాధ్యతతో పాలుపంచుకొని, తోడ్పాటునందించాలని కోరారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో అలుపెరుగకుండా గ్రామీణ ప్రాంతాల్లో ముస్లింల, ఈమాన్, విశ్వాసాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్నామన్నారు. అమాయక గ్రామీణ ముస్లింలను ఇస్లాం నుండి మరలిపోకుండా కాపాడే కార్యక్రమంలో మహమ్మద్ ప్రవక్త అనుచరులుగా మనసా, వాచా, ఖర్మనా పాల్గొని సేవలు అందించాలని పిలుపు నిచ్చారు. ఈసదస్సుకు ఉమ్మడి జిల్లా నుండి గ్రామీణ ప్రాంతాల ముస్లింలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో హాఫిజ్ అహ్మద్ హిఫ్జి, కలిమ్ షరీఫ్, రాఫె, తౌహీద్, ముఖరం, అబ్దుల్ మన్నాన్, ముఫ్తి అబూ తలహా, మౌల్వి మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కాలజ్ఞాని ఆచార్య జయశంకర్

పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్

వరంగల్ (జనంసాక్షి) : తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిదని ఫూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ కొనియాడారు.ఈ రోజు పాస్ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 91వ జన్మదినం సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్స్ లో ని జయశంకర్ సారూ విగ్రహానికి పాస్ సభ్యులతో కల్సి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుచూ తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి జయశంకర్ సార్ ఉద్యమకారుడి నుండి మహోపాధ్యాయుడి దాకా ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచారని అయన సేవలను గుర్తుచేశారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన ఆచార్య జయశంకర్ సేవను తెలంగాణ ప్రజలు, భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విధంగా, వారి సంకల్పబలం రాష్ట్రసాధనకు చేసిన నిర్విరామ కృషి మరువలేనిదని, నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో చైతన్యం చేయడం వల్లనే రాష్ట్రసాధనకు ఆయువుపట్టు అయ్యారన్నారు. అయన ఆశించినట్టే రాజకీయ ప్రకియతోనే తెలంగాణ వచ్చింది కానీ, దశాబ్ద కాలంలో కొన్ని వర్గాలకు మాత్రం ఫలాలు అందినాయని,సారూ స్ఫూర్తితో సామాజిక తెలంగాణ కోసం మరో ఉద్యమం చేయడం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, ఉమ్మడి జిల్లా కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, పాస్ జిల్లా నాయకులు డాక్టర్ స్వర్ణలత, మెరుగు బాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఆర్టీవో

జగిత్యాల, ఆగస్టు6 (జనంసాక్షి) : తమ విధులను సక్రమంగా నిర్వర్తించటానికి కొందరు అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు పక్కా వల పన్ని ఓ అధికారిని పట్టుకున్నారు. మరికొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయబోతున్న ఓ జిల్లా అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. జగిత్యాల జిల్లాలో జరిగిన ఘటన వివరాలు.. జిల్లా రవాణాశాఖాధికారి భద్రునాయక్ ఈనెల 31న రిటైర్‌మెంట్ కాబోతున్నారు. అయితే పట్టుకున్న జేసీబీని విడిచిపెట్టేందుకు శశిధర్ అనే వ్యక్తి అధికారిని ఆశ్రయించాడు. ఇద్దరి మధ్య చివరకు రూ. 22 వేలు లంచంగా తీసుకునేందుకు డీటీవో అంగీకారం చేసుకున్నాడు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా బుధవారం జగిత్యాల రవాణాశాఖ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేశారు. డీటీవో పద్ద లభించిన రూ.22 వేలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

అమెరికా ఆంక్షలను వ్యతిరేకంగా క్యూబాకు సంఘీభావంగా నిలబడదాం

పోస్టర్ ఆవిష్కరణలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్

హైదరాబాద్ (జనంసాక్షి) : అమెరికా ఆంక్షలను వ్యతిరేకిస్తూ క్యూబా కు సంఘీభావంగా నిలబడదామని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ పిలుపు ఇచ్చారు. ఈరోజు ఆగస్టు 6న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయం(ఆర్ టి సి క్రాస్ రోడ్లోని)లో క్యూబా కు సంఘీభావంగా నిధులు సేకరించాలనే పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రతిఘటన కారణంగా ఆంక్షలను ఎదుర్కొంటున్న క్యూబాకు సంఘీభావంగా ఆగస్టు 13 వరకు క్యూబాకు ఆర్థికంగా మద్దతు ఇవ్వడానికి క్యూబా సాలిదారిటీ నిధిని సేకరించాలని పిలుపునిచ్చారు. అమెరికా క్యూబా ను ఆర్థిక దిగ్బంధనం లో ఉంచింది.ఇతర దేశాలు కూడా క్యూబా కు సహకరించకుండా గత 65 సంవత్సరాలుగా ఒత్తిడి చేస్తున్నది.అమెరికన్ సామ్రాజ్య వాదాన్ని ఎదిరించి దేశ సార్వభౌమత్వం కోసం పోరాడుతున్న క్యూబా కు సంఘీభావంగా దేశవ్యాప్తంగా నిధులు సేకరించాలనే ఎఐకెయస్ అఖిలభారత కమిటీ పిలుపు లో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 13 వరకు రైతుల దగ్గర నిధులు సేకరించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జంగారెడ్డి, అరిబండి ప్రసాద్ రావు, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, శివకుమార్ పాల్గొన్నారు.

బీహార్‌లో అధికారం కోసం బీజేపీ తహతహ

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

హైదరాబాద్ (జనంసాక్షి) : బీహార్‌లో అధికారం కోసం బీజేపీ తహతహలాడుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఆరోపించారు. పార్టీ రాష్ట్రకార్యదర్శివర్గ సమావేశం ఎస్ వీరయ్య అధ్యక్షతన బుధవారం హైదరాబాద్‌లోని ఎంబి భవన్‌లో జరిగింది.రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిని, భవిష్యత్ కర్తవ్యాలను చర్చించింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో జరుగబోతున్న ఎన్నికల్లో తనకు వ్యతిరేకంగా వున్న ఓట్లను తొలగించి, అక్రమ పద్ధతుల్లో అధికారంలోకి రావాలని బిజెపి కుట్రపన్నుతున్నదని, దాదాపు 64 లక్షల ఓట్లను ఎన్నికల కమిషన్ తొలగించిందని, ఇందులో అత్యధికంగా మైనారిటీలు, ప్రతిపక్షాలకు సంబంధించిన ఓట్లే వున్నాయని, బిజెపికి వ్యతిరేకంగా ఓట్లేస్తారని భావించి తొలగించిందని, ఎస్సీ నియోజకవర్గాలలో 40నుండి 60 శాతం ఓట్లను తీసేసిందని, ఎన్నికల కమిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అండదండలతో బిజెపి ఆ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని కుట్రపన్నుతున్నదని తెలిపారు. దీనిని వ్యతిరేకిస్తూ సిపిఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆగస్టు 8న తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి కేంద్రప్రభుత్వం పార్లమెంటులో చట్టం తీసుకురావాలని, 9వ షెడ్యూల్‌లో చేర్చాలని రాష్ట్రవ్యాపితంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఆగస్టు 9,10 తేదీల్లో ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. బిసిలకు సంబంధించిన రిజర్వేషన్లు మైనార్టీలు పొందకూడదని అక్రమ పద్ధతులలో బిజెపి నాటకమాడుతున్నదని, బిజెపి పాలిత రాష్ట్రాలైన గుజరాత్, యుపి, ఇతర రాష్ట్రాల్లో మైనార్టీలకు బిసి రిజర్వేషన్లు అమలుచేస్తూ, తెలంగాణలో దానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నదని, ముస్లిములో దూదేకుల తదితర అట్టడుగు తరగతుల వారున్నారు. వెనుకబడినవారు కాబట్టే వారికి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని, మతం ఆధారంగా రిజర్వేషన్లు కాదన్న విషయాన్ని మండల్ కమిషన్ కూడా చెప్పిందని, బిసిల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్ర అని, ఇప్పటికైనా బిజెపి ఆ పద్ధతులను ఉపసంహరించుకొని, రాష్ట్రంలో బిసిలకు రిజర్వేషన్లు అమలు జరిగేలా, కేంద్రంలో చట్టం చేయాలని ఒత్తిడి తేవాలని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అఖిలపక్షాన్ని, కలిసి వచ్చే శక్తులన్నింటినీ కలుపుకొని ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

మధ్యాహ్న భోజన కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలి

మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలను పరిష్కారం చేయాలని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయానికి వస్తుంటే కార్మికులను ఎక్కడికక్కడ పోలీసులు అరెస్టుచేసి, పోలీస్ స్టేషన్లలో పెట్టారు. ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి రమను గృహ నిర్భంధం చేశారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్‌ను పోలీసు స్టేషన్లో నిర్భందించారు. అరెస్టుల సందర్భంగా అనేక మంది కార్మికులు గాయపడ్డారు. వారి సమస్యలు పరిష్కరించకుండా అరెస్టులకు పాల్పడటాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఖండించారు. తమకు రావాల్సిన 10 నెలల వేతన బకాయిలు, ఆరునెలల గుడ్ల బకాయిలు వెంటనే చెల్లించాలని కార్మికులు అడుగుతున్నారని, గ్యాస్ ఉచితంగా సరఫరా చేస్తామని హామీనిచ్చారని, మెనూలో వారానికి మూడు గుడ్లు, ప్రతిరోజు రాగిజావ, రెండు మూడు రకాల కూరగాయలు, సాంబరు వంటివి ఇస్తామన్నారని, అయినా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ నిధులు కేటాయించడం లేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే జోక్యం చేసుకొని మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కొత్తగా అమలు చేస్తామన్న మెనూకు సరిపడా నిధులు కేటాయించాలని, వేతన బకాయిలు, గుడ్ల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో ధర్నాలు

కాంగ్రెస్‌పై ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు

హైదరాబాద్, ఆగస్టు6 (జనంసాక్షి) : బీసీల రిజర్వేషన్ల బిల్లు కోసం ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా పేరుతో నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి వట్టిగా ధర్నాలు చేయడం కాదని విమర్శలు చేశారు. బుధవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో జాగృతి జెండాను కవిత ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింలు ఉండవద్దని ముందు నుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ బీసీలను మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. బీసీల కోసం తాము హైదరాబాద్‌లో 72గంటల పాటు దీక్ష చేశామని ఉద్ఘాటించారు. కోర్టు నుంచి తమకు పర్మిషన్ రాలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు చేయడం కాదని, నిజమైన దీక్షలు చేయాలని హితవు పలికారు ఎమ్మెల్సీ కవిత. జాగృతిలోకి వచ్చేందుకు చాలామంది రెడీగా ఉన్నారని.. తమకు అన్నివర్గాల మద్దతు వస్తోందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీల కోసం కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు చిత్తశుద్ధితో పని చేయటం లేదని మండిపడ్డారు. బీసీల కోసం జాగృతి కార్యచరణ సిద్ధం చేస్తుందని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్లపై బండి సంజయ్ మాట్లాడకపోతేనే విచిత్రమని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, అన్ని పార్టీల నాయకులకు లేఖలు రాయాలని సూచించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ తీసుకొని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకొని వెళ్లాలనీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా, వారి బాటలో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్లిందని ఉద్ఘాటించారు. జయశంకర్ సార్ ఆలోచనలను తూచా తప్పకుండా పాటించామని చెప్పుకొచ్చారు. తెలంగాణ చూడకుండానే జయ శంకర్ సార్ దూరం అయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా జాగృతి ఫౌండేషన్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక తెలంగాణ కోసం పాటుపడాలని జయశంకర్ సార్ అనేక సార్లు చెప్పారని గుర్తుచేసుకున్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

హైదరాబాద్, ఆగస్టు 6 (జనంసాక్షి): తమ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లాల నుంచి భారీగా తరలివచ్చి, డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులపై పోలీసులు ఉక్కుపాదం మోపడంపై మండిపడ్డారు. మహిళా కార్మికులందరినీ బలవంతంగా పోలీసు వ్యాన్లలో ఎక్కించి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడమే కాకుండా తమను అరెస్టు చేయడంపై మహిళా కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం..? ఇదేనా ప్రజా పాలన? అని వారు ప్రశ్నించారు. బడి పిల్లలకు భోజనం పెట్టే వ్యవస్థను కూడా సరిగ్గా నడపలేని ఈ చేతగాని రేవంత్ సర్కార్ తీరుపై కార్మికులు మండిపడ్డారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
7 ఆగస్టు 2025

అమెరికా ఒత్తిళ్లకు తలోగ్గితే - భారతీయ వ్యవసాయ రైతులకు తీవ్ర నష్టం!

భారతదేశం అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం డబ్ల్యూటీవో నిబంధనలకు లోబడి మనం వ్యవహరిస్తే భారతీయ వ్యవసాయ రైతులకు తీవ్రమైన నష్టం వాటిలో ప్రమాదం లేకపోలేదు. ఎందుకంటే అమెరికాలో రైతులకు 61,286 డాలర్ల ప్రభుత్వ సబ్సిడీ లభిస్తే భారతీయ రైతుకు లభించేది కేవలం 282 డాలర్లు! రాయితీల చలవతో అమెరికా నుంచి గోధుమ పాల ఉత్పత్తులు చబకగా భారతీయ మార్కెట్ లోనికి వచ్చిన నేపథ్యంలో మన రైతుల జీవనాధారం దెబ్బతింటుందని చెప్పవచ్చు. భారత దేశ ఆహార భద్రతకు ముప్పు వాటిల్లుతుంది అమెరికాలో విరివిగా పండిస్తున్న జన్యు మార్పిడి సోయా మొక్కజొన్నలు మనదేశంలోనికి దిగుమతి అయ్యే అవకాశం ఉంది. దీనితో భారతీయ ఆహార భద్రతకు పెను ప్రమాదం పొంచి ఉంది. అయితే అమెరికాతో వాణిగ్య ఒప్పందం వల్ల భారతీయ వ్యవసాయ ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి చేసే స్థాయిలో మనం లేకపోవడం వల్ల విదేశాల నుండి ఆహార ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడం దీనితో భారతీయ ఆహార ఉత్పత్తులపై తీవ్రమైన ప్రభావం చూపుతోందని చెప్పవచ్చు. అమెరికాలో ఇస్తున్న రైతుల రాయితీ వల్ల అక్కడి రైతులు విరివిగా పంటలు పండించ డానికి అవకాశం ఏర్పడింది, దీనితో దిగుమతి అధికంగా రావడం మిగులు ఉత్పత్తి భారతదేశంపై రుద్దడానికి అమెరికా ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పడా నికి ఎలాంటి సందేహం లేదు. భారతీయ సాంప్రదాయక వ్యవసాయ విధానం భారతీయ రైతు కష్టపడే తత్వం ఏ మాత్రం రైతుకు లాభదాయకంగా లేదని చెప్పాలి. అమెరికాలో ఇతర దేశాలలో ఆధునిక యంత్ర పరికరాలతో వ్యవసాయ ఉత్పత్తులు చేపట్టడం వల్ల అక్కడి రైతులు పెద్దగా కష్టపడడం కనపడదు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అమెరికా ఉత్పత్తులను అడ్డుకోకపోతే ముఖ్యంగా వాటిపై సుంకాలు అధికం చేసి అడ్డుకోవలసిన పరిస్థితులు దాపరిస్తున్నాయి. ఇది గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సాగుదారుల అవసరాని చేసుకొని చాలా చోట్ల నాసిరకం ఎరువుల దందా యదేచ్ఛగా కొనసాగుతుంది. దానివల్ల అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నా రు. దీనికి సంబంధించి చాలా సంఘటనలు వెలుగు చూడడం లేదన్న వాస్తవం. నాసిరకం పెరుగులపై గత ఆర్థిక సంవత్సరం అయ్యా రాష్ట్రాల్లో నమోదైన కేసుల సంఖ్య.

మహారాష్ట్ర 1436, మధ్యప్రదేశ్ 849, తమిళనాడు 536, ఉత్తరప్రదేశ్ 411, రాజస్థాన్ 392, ఆంధ్రప్రదేశ్ 364, హర్యానా 226, కేరళ 180, పంజాబ్ 164, చతిస్గడ్ 152 బీహార్ 34(ఇది కేంద్ర ప్రభుత్వం అధికారికంగా లోకసభలో వెల్లడించిన వివరాలు).

అమెరికాలో దాదాపు 25 లక్షల మంది వ్యవసాయంపై ఆధారపడితే, భారత్లో అలాంటివారు కోట్ల సంఖ్యలో ఉన్నారు. మన దేశంలో మొత్తం ఉపాధిలో 41 శాతం వ్యవసాయ రంగంలోనే ఉన్నమవు తుంటే, అమెరికాలో అది కేవలం ఒక్క శాతమే. అమెరికా జీడీపీలో వ్యవ సాయ రంగం వాటా 0.92 శాతం కాగా, మన దగ్గర అది 14.6శాతం. అమెరికాలో సగటు భూకమత విస్తీర్ణం 180 హెక్టారైతే, మన దేశంలోనేమో అది కేవలం 1.08 హెక్టార్లే, కాబట్టి, అమెరికాతో ఒప్పందం విషయంలో జాగ్రత్తగా వ్యవహరించక తప్పదు. ప్రపంచ వాణిజ్య సంస్థ విధానాలు సైతం భారత్కు నష్టం కలిగించేవి గానే ఉంటున్నాయి. అమెరికాలో రైతులు చాలా తక్కువమంది కాబట్టి, వారికి అత్యధిక సబ్సిడీ లభిస్తోంది. భారత్లో అన్నదాత లు తక్కువ రాయితీతో సరి పెట్టుకోవాల్సి వస్తోంది.

సాధారణంగా ఇతర దేశాల నుంచి దిగుమతి అయ్యే వ్యవసాయ సర కులపై భారత్ 38శాతం సుంకం విధిస్తోంది. కొన్నింటిపై 65శాతం సుంకం వసూలు చేస్తోంది. ఇదంతా మన రైతుల ఆదాయాలనూ ప్రయోజనాలనూ కాపాడటానికే అధిక సబ్సిడీ మీద ఉత్పత్తి అవుతున్న అమెరికా పంటలను... ముఖ్యంగా గోధుమ, మొక్కజొన్న వంటి ఆహార 'ధాన్యాలను భారత్లోకి అనుమతిస్తే మన ఆహార పంటలకు ముప్పు వాటిల్లుతుంది. ప్రపంచ మార్కెట్లో ధరలు పడిపోయినప్పుడు ఆగ్ర రాజ్యం మన దేశంలోకి తన వ్యవసాయ సరకులను చాలా తక్కువ ధరకే పెద్దయెత్తున గుమ్మరించవచ్చు ఇలాంటి దంపింగ్ వల్ల మనం నష్టపోతాం.

మారిన ఆహారపు అలవాట్లు!

మారుతున్న కాలాన్ని బట్టి మనదేశంలో ప్రజలు ఆహార అలవాటుల్లో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. రోజువారి తలసరి ప్రోటీన్ అవసరాలను తీర్చడంలో తృణధాన్యాల వాటా బాగా తగ్గిపోయింది. మరోవైపు అదే సమ యంలో పప్పు ధాన్యాల వినియోగం పల్లెల్లో స్వల్పంగా పెరిగింది. పట్టణాల్లో ఒక శాతం మేర పడిపోయింది, గుడ్డు చేపలు మాంసం వినియోగం రెండు చోట్ల పెరిగింది. 2009-10,2023- 24 మధ్య దేశీయంగా ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పులు (శాతాల్లో)

గ్రామీణ ప్రాంతాలలో: పట్టణ ప్రాంతాలలో:
2009 -10, 2023- 24.

1. **తృణధాన్యాలు** 60.2 45.9, పట్టణ ప్రాంతాల్లో 51.3, 38.7
2. **పప్పు ధాన్యాలు** 8.3, 8.7, 10.1, 9.1.
3. **పాలు పాలు ఉత్పత్తులు** 9.4, 11.0, 12.5, 12.9
4. **గుడ్లు చేపలు మాంసం** 5.9, 12.4, 7.6 11.1
5. **ఇతర ఆహార పదార్థాలు** 16.3, 22.0, 18.5, 25.3.

(న్యూట్రిన్ ఇంటెక్ ఇన్ ఇండియా నివేదిక).

రైతులు భారీగా నష్టపోయి, మళ్లీ పంటలు వేయడానికి వెన తారు. ఫలితంగా దేశ ఆహార భద్రత దెబ్బతింటుంది. ఇండియా శీతలీకరించిన రొయ్యలు, బాస్మతి బియ్యం, మసాలా ద్రవ్యాలతో ప్రాసెస్ చేసిన ఆహార పంటలు, విలు వ జోడించిన ఆహారోత్ప అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. అక్కడి నుంచి ప్రధానంగా పిస్తా, అక్రోట్ పప్పులు దిగుమతి అవుతున్నాయి.భారత్-అమెరి కా వాణిజ్య ఒప్పందం త్వరలోనే కొలిక్కి వచ్చే అవకాశాలున్నాయి. మరోమా రు చర్చల నిమిత్తం మన ప్రతినిధి బృందం త్వరలోనే వాషింగ్టన్ వెళ్లనుంది. తాము ఎగుమతిచేసే వ్యవసాయ సరకులు, పాడి ఉత్పత్తులపై సుంకాలను భారీగా తగ్గించాలని ట్రంప్ సర్కారు పట్టుపట్టడంతో ఈ ఒప్పందం ఆలస్యమవుతూ వచ్చింది. అయితే, ఆగస్టు ఒకటి నుంచి ట్రంప్ ప్రతిపాదిత 'ప్రతీకార సుంకాలు' అమల్లోకి రానున్న క్రమంలో ఒప్పందం విషయంలో ఉత్కంఠ నెలకొంది.రెండు దేశాల్లో వ్యవసాయ డుల మధ్య తీవ్ర వ్యత్యాసం ఉం దని నీతిఆయోగ్ మార్చిలో వెలు చిన పరిశోధనా పత్రం వెల్లడించి భారత్లో సోయా సగటు హెక్టారుకు ఒక టన్ను కాగా.. 'కాలో అది 1.4 టన్నులు. భాద మొక్కజొన్న దిగుబడి హెక్టా 3. 5టన్నులైతే అమెరికాలో టన్నులు, మన దేశంలో వ్యవస్థ ఉత్పాదకత ఎన్నో రెట్లు పెడ ఉందని వ్యాఖ్యానించిన నీతి ఆయో తరువాత ఆ పత్రాన్ని ఉపసందా చింది. ఈ చర్యను కాంగ్రెస్ విమర్శించింది. సేద్య రంగంలో వి సంస్కరణలు తీసుకురావా ఇందుకు రాష్ట్రాలను పురిగొలా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రమేశ్ డిమాండ్ చేశారు ప్రైవేటు భాగస్వామ్యాన్ని పెంబ, 2020-వ్యవసాయ చట్టాలకు రైతుల ఎదురైన ప్రతిఘటనతో ఆ ప్రభా లకు తెరపడింది. ప్రపంచంలో వంట నూనె అత్యధికంగా కొంటున్నది భా శమే. అమెరికా దగ్గర అత్యధిక మాణంలో సోయా నూనె నిల్వణ అది జన్యుమార్పిడి పంట తీసింది. భారత్లో పత్తి తప్ప జన్యుమార్పిడి(జీఎం) పంటనూ చేయడం లేదు. అలాంటప్పుడ నూనెను ఎలా దిగుమతి చేసు మనే విమర్శ వినిపిస్తోంది. నీతిఆయోగ్ పత్రం అమెరికా జీఎం మొక్కజొన్న, సోయాబీన్లను సుంకాలు లేకుండా చేసుకోవాలని సూచించడంపై విమర్శలు వ్యక్తమయ్యా యి. ఆ భారత్-అమెరికా వాణిజ్య చర్చల్లో పాడి, సేద్య రంగాల ప్రయె లను పణంగా పెట్టేది లేదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతాల స్పష్టం చేశారు. జంతు మాంసం, తదితర ఉత్పత్తులతో తయ సిన దాణాను అమెరికాలో పాడి పశువులకు వేస్తారు. ఇది దేశంలో అన్ని వర్గాలకూ ఆమోదనీయం కాదు. పైగా జన్యుము పంటలతో ఆరోగ్యానికీ, పర్యావరణానికి హాని జరుగుతుందనే ఈన ఉంది. అందుకని, మన దేశ ప్రయోజనాలకు అనుగుణమైన లోనే అమెరికాతో వ్యవసాయ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలి. భారతీయ రైతుల ప్రయోజ నాలను కాపాడడానికి కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇతర దేశాలతో వ్యవసా య ఉత్పత్తుల దిగుమతుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అమెరికా భారతదేశానికి ఇప్పటి ముప్పడిగా వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి అవుతే భారతీయ వ్యవసాయ రైతుకు ఉరితాడే మిగులుతుంది. కాబట్టి ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అమెరికా వాణిజ్య ఒప్పందం విషయంలో ఆచి తూచి అడుగులు వేయాలి.

డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

మాన్యవర్ కాన్షీరామ్ చినిగిన కోట్లో సమాజ బాధల గాథ



మాన్యవర్ కాన్షీరామ్ జీవితం సామాజిక న్యాయం కోసం అంకితమైన ఒక అసాధారణ ప్రయాణం. ఆయన మాటలు, ఆలోచనలు, సమాజం లో శతాబ్దాలుగా కొనసాగుతున్న అసమాన తలు, అన్యాయాలను ఎదుర్కొనే ధైర్యసాహసాల సమాహారం. లండన్లోని అంబేద్కర్ ఇంటర్నేషనల్ మిషన్ మరియు బుద్ధ విహార్ సంస్థాన్ ఆయన కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గది, మాన్యవర్ జీవితంలోని సామాజిక పోరాట స్ఫూర్తికి నిదర్శనం. లండన్లో మూడు రోజుల పాటు కమ్యూనిటీ హాల్లో ఆయన చేసిన ప్రసంగాలు, సమాజంలోని బాధలను, సుఖదుఃఖా లను చర్చించిన అర్ధరాత్రి సంభాషణలు ఆయన సమాజం పట్ల ఎంతటి నిబద్ధత కలిగి ఉన్నారో తెలియజేస్తాయి.

మాన్యవర్ కోట్ భుజాలపై చినిగిపోయినా, ఆయన హృదయంలోని బలం, సమాజంలోని బడుగు బలహీన వర్గాల పట్ల ఆయన చూపిన ఆవేదన ఆయన మాటల్లో స్పష్టమవుతుంది. "నా కోట్ అంతగా చినిగిపోలేదు, కానీ నా సమాజంలోని స్త్రీల శరీరంపై వేల సంవత్స రాలుగా వస్త్రాలు చినిగిపోతున్నాయి. వాటిని కుట్టుకోవడానికి కనీసం దారం, సూది కూడా లేవు" అని ఆయన ప్రేమన్తో చెప్పిన మాటలు శతాబ్దాల నిర్లక్ష్యం, నిరాదరణలను ఒక్క మాటలో బయటపెట్టాయి. ఈ మాటలు కేవలం ఒక వ్యక్తి ఆవేదన కాదు, సమాజంలోని స్త్రీలు, బడుగు వర్గాలు ఎదుర్కొన్న అన్యాయాలకు గొంతు విప్పిన స్వరం.

ప్రేమన్ కళ్ళు కన్నీళ్లతో నిండినప్పుడు, మాన్యవర్ చినిగిన సాక్స్ను చూసి ఆయన మరోసారి అడిగిన ప్రశ్నకు, "నేను చెప్పులు లేని కాళ్ళతో నడవగలను. చాలాసార్లు చెప్పులు లేని కాళ్ళతో సైకిల్ తొక్కాను. నాకు చినిగిన చెప్పులు కూడా దొరకని అదృష్టం" అని చెప్పిన సమాధానం, ఆయన జీవితంలోని సామాన్యతను, అసాధారణ ధైర్యాన్ని చాటిచెప్పింది. ఈ మాటలు కేవలం ఒక వ్యక్తి కష్టాల గురించి మాత్రమే కాదు, సమాజంలోని అణగారిన వర్గాల జీవన సంఘర్షణను, ఆయన ఆత్మస్థైర్యాన్ని ప్రతిబింబిస్తాయి.

మాన్యవర్ కాన్షీరామ్ జీవితం, ఆయన సందేశం ఈ రోజున కూడా సమాజంలో అసమానతలను ఎదుర్కొనే వారికి స్ఫూర్తిదాయకం. ఆయన చెప్పినట్లు, "మనం ముందుకు సాగడానికి ధైర్యం, కాళ్ళు అవసరం" అనే మాటలు, సమాజంలో మార్పు తీసుకురావడానికి సామాజిక న్యాయం కోసం పోరాడే ప్రతి ఒక్కరికీ దీపస్తంభంలా నిలుస్తాయి. ఆయన చినిగిన కోట్, చినిగిన సాక్స్ కేవలం వస్తువుల కథ కాదు, సమాజంలోని చినిగిన ఆత్మగౌరవాన్ని, ఆడంబరం లేని జీవన సత్యాన్ని ప్రతిబింబించే గాథ. ఈ సందేశం ఈ రోజున కూడా మన సమాజంలోని అసమానతలను తొలగించడానికి, స్త్రీలు, బడుగు వర్గాల హక్కుల కోసం పోరాడడానికి ప్రేరణనిస్తుంది.

రష్యన్ ఆయిల్ వివాదంలో అమెరికాకు చురకలు

ఇటీవలి కాలంలో భారత్, అమెరికా మధ్య రాజకీయ, ఆర్థిక సంబంధాలు కొత్త మలుపు తిరిగాయి. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్పై ఒత్తిడి తెచ్చిన నేపథ్యంలో, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) దీటుగా స్పందించింది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాపై పాశ్చాత్య దేశాలు ఆర్థిక ఆంక్షలు విధించిన ప్పటికీ, భారతదేశం రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తన అవసరాల కోసం కొనసాగిస్తోంది. ఉక్రెయిన్ యుద్ధానికి ముందు భారత్ యొక్క చమురు దిగుమతులలో రష్యా వాటా కేవలం 0.2 శాతం మాత్రమే ఉండగా, ప్రస్తుతం అది 35-40 శాతానికి పెరిగింది. ఈ గణనీయమైన పెరుగుదలకు కారణం, రష్యా అందిస్తున్న తక్కువ ధరలో క్రూడాయిల్ ను భారత్ కు అందించడానికి సిద్ధపడింది. భారత్ కు ఇంధన అవసరాలు అనివార్యం. అయితే, భారత్ ఈ ఆయిల్ కొనుగోళ్లను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రం ప్ తీవ్రంగా విమర్శిస్తున్నారు.అందుకు పరిహారంగా ఆగస్టు 7, 2025 నుం చి భారత ఉత్పత్తులపై 25 శాతం సుంకం విధిస్తామని,ఇంకా ముందు రష్య న్ చమురు కొనుగోళ్లు ఆపకపోతే మరింత కఠిన ఆంక్షలు విధిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఇది భారత్-అమెరికా సంబంధాలలో ఒత్తిడిని పెంచింది.

భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ ఒత్తిడిని "అన్యాయమైన, అసమంజ సమైన" దాడిగా విమర్శించింది. భారత్ యొక్క చమురు కొనుగోళ్లు రాజకీయ ఆమోదం కోసం కాదు, ప్రపంచ మార్కెట్ పరిస్థితుల ఆధారంగా ఆర్థిక అవసరాలను తీర్చడానికి అని స్పష్టం చేసింది కూడా. ఈ స్పందనలో భారత్ యొక్క స్వయంప్రతిపత్తి అలాగే జాతీయ ఆసక్తులను రక్షించే నిశ్చయం స్పష్టంగా కనిపిస్తుంది. అమెరికా- ఐరోపా సమాఖ్య (ఈ.యూ.) రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తూనే, భారత్ పై ఒత్తిడి తీసుకొచ్చే "ద్వంద ప్రమాణాలు విధానాన్ని భారత్ ఖండించింది. ఉదాహరణకు, 2024లో ఐరోపా సమాఖ్య రష్యా నుంచి 16.5 మిలియన్ టన్నుల గ్యాస్ దిగుమతి చేసుకొంది. అమెరికా... యురేనియం, పల్లాడియం వంటి వస్తువులను రష్యా నుంచి దిగుమతి చేసుకొంటుంది. ఈ వాస్తవాలను ఎత్తిచూపుతూ, భారత్ అమెరికా యొక్క విమర్శలను తిప్పికొట్టింది.

భారత్ యొక్క ఈ స్పందన దాని దీర్ఘకాలిక "సంప్రదాయేతర" (నాన్-అలైన్మెంట్) విదేశాంగ విధానాన్ని ప్రతిబింబిస్తుంది. రష్యాతో దశాబ్దాలుగా కొనసాగుతున్న రక్షణ, మరియు శక్తి సంబంధాలను కొనసాగిస్తూనే, అమెరికాతో సహకారాన్ని బలోపేతం చేయడం భారత్ యొక్క వ్యూహం. ఈ సందర్భంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "మేక్ ఇన్ ఇండియా" ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విధానం దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక స్వావలంబనను సాధించడానికి ఉద్దేశించినది. ట్రంప్ యొక్క ఈ అసమంజస సుంకాలు, వాణిజ్య ఆంక్షలు భారత్ను ఈ దిశలో మరింత దృఢంగా నడవడానికి పురిగొల్పాయని చెప్పవచ్చు.

అమెరికా ఒత్తిడి వెనుక ఉద్దేశాలు:

ట్రంప్, ఒత్తిడి వెనుక రెండు ప్రధాన ఉద్దేశాలు కనిపిస్తాయి. మొదటిది, ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా ఆర్థిక ఆదాయాన్ని తగ్గించడం. రష్యన్ చమురు కొనుగోళ్ల ద్వారా భారత్, చైనా వంటి దేశాలు చెల్లించే ధనం రష్యాకు ఆర్థిక బలాన్ని అందిస్తున్నాయని అందుకే రష్యా యుద్ధం లో విజృంభణ కొనసాగుతుందని అమెరికా భావిస్తోంది. రెండవది, అమెరికాతో భారత్ యొక్క వాణిజ్య ఒప్పందంలో తమకు అనుకూలమైన షరతులను రుద్దడం. అమెరికా-భారత్ వాణిజ్య లోటు 45 బిలియన్ డాలర్లుగా ఉంది, దీనిని తగ్గించుకోవాలని ట్రంప్ భావిస్తున్నారు. అయితే, భారత్పై ఒత్తిడి తెచ్చే సమయంలో, చైనా, టర్కీ వంటి ఇతర రష్యన్ చమురు కొనుగోలుదారులపై మాత్రం ఇదే విధమైన సమాన ఒత్తిడి అమెరికా తేవడం లేదు.ఈ అసమాన వివక్ష విమర్శలకు దారితీసింది.

అమెరికా యొక్క ఈ ఒత్తిడి విధానం దాని స్వంత వైరుధ్యాలను బహిర్గతం చేస్తుంది. గతంలో, అమెరికా అధికారులు రష్యన్ చమురును తక్కువ ధరలకు కొనుగోలు చేయడం ద్వారా భారత్ ప్రపంచ చమురు ధరలను స్థిరీకరించడంలో సహాయపడిందని పేర్కొన్నారు. మాజీ రాయబారి ఎరిక్ గార్సెట్టి ఈ విషయాన్ని బహిరంగంగా అంగీకరించారు. అయినప్పటికీ, ఇప్పుడు ట్రంప్ యొక్క ఒత్తిడి ఈ వైరుధ్యాన్ని బయటపెట్టింది. భారత్ను ఒకవైపు రష్యాతో వాణిజ్యాన్ని ఆపమని చెప్పడం, మరోవైపు పాకిస్తాన్తో శక్తి ఒప్పందాలను ప్రోత్సహించడం ట్రంప్ విధానంలోని అస్థిరతను చూపిస్తుంది. పాకిస్తాన్తో అమెరికా యొక్క కొత్త వర్తక, వాణిజ్య సహకారం, ముఖ్యంగా చమురు మరియు ఖనిజ వనరుల సహకారం, భారత్ను మరింత అప్రమత్తం చేస్తుంది.

ఈ వివాదం భారత్కు రెండు ముఖ్యమైన సవాళ్లను తెస్తుంది. మొదట, రష్యన్ చమురు దిగుమతులను ఆపితే, భారత్ యొక్క చమురు దిగుమతి ఖర్చు సంవత్సరానికి 9-11 బిలియన్ డాలర్లు పెరిగే అవకాశం ఉంది. ఇది ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని తీవ్రంగా పెంచుతుంది. రెండవది, అమెరికాతో వాణిజ్య చర్చలలో భారత్ యొక్క స్థానం బలహీనపడే ప్రమాదం ఉంది. అయినప్పటికీ, భారత్ యొక్క ధీటైన స్పందన దాని జాతీయ ఆసక్తులను రాజీ పడబోదని స్పష్టం చేస్తుంది. ఆగస్టు 25-29 తేదీలలో న్యూఢిల్లీలో జరిగే వాణిజ్య చర్చలు ఈ సమస్యలను పరిష్కరించడానికి కీలకం కానున్నా యి. రష్యన్ చమురు వివాదం భారత్ యొక్క స్వయంప్రతిపత్తి, ఆర్థిక వ్యూహాన్ని పరీక్షిస్తోంది. అమెరికా యొక్క ఒత్తిడి ఒకవైపు రాజకీయ ఒత్తిడిగా కనిపిస్తుండగా, భారత్ యొక్క స్పందన దాని దీర్ఘకాలిక విదేశాంగ విధానాన్ని బలోపేతం చేస్తుంది. "మేక్ ఇన్ ఇండియా" ఉద్యమం, రష్యాతో సంబంధాల ను కొనసాగించడం ద్వారా, భారత్ తన ఆర్థిక రాజకీయ, సార్వభౌమాధి, కార స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి దృఢసంకల్పంతో ఉంది. ఈ సంక్షోభం అంతర్జాతీయ రాజకీయాలలో శక్తి(పవర్ ఇక్విలిబ్రియం) సమతుల్యతను, ద్వంద్వ ప్రమాణాలను మరోసారి బయటపెట్టింది. భవిష్యత్తులో, భారత్ ఈ సవాళ్లను ఎదుర్కొని, తన జాతీయ ఆసక్తులను రక్షించుకోవడం లో విజయవంతం కాగలదని ఆశిద్దాం.

డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.



గౌరవనీయులైన ముఖ్యమంత్రి
రేవంత్ రెడ్డి గారికి!

సామాజిక తత్వవేత్త బి.ఎస్ రాములు గారు రాయు బహిరంగ లేఖ!

1. అభినందనలు

మేము వెలువరించిన "భారత రాజ్యాంగం బీసీ నోట్ బుక్ "ను ఫిబ్రవరి 2024న అసెంబ్లీ ఆవరణలో కలిసి మీ చేత ఆవిష్కరింప చేసుకున్నాం. ఆ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు, స్పీకర్ గడ్డం ప్రసాద్ గారు, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, దనసరి సీతక్క గారు కూడా ఉన్నారు. అనంతరం శాసన మండలి సభ్యులకు, శాసన సభ సభ్యులకు పుస్తకం యొక్క 170 ప్రతులను అందజేయాల్సిందిగా సమర్పించాము. ఆ తరువాత బీసీ ప్రాతినిధ్యం కోసం అధిష్టానం, రాహుల్ గాంధీ కూడా కోరడం, కులాల వారీగా జనాభా లెక్కలు తీయడం, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం 42 శాతం రాజకీయ, సామాజిక ఉద్యోగ విద్యా రంగాలలో రాజ్యాంగ బద్ధం చేయాలనే కృషి ప్రారంభించడం అభినందనీయం.

2. గురుకుల పాఠశాలలు రద్దు చేయాలనే మీ ఆలోచన విరమించి, కొనసాగించాలనే సూచనను స్వీకరించి వాటిని కొనసాగిస్తున్న సందర్భంగా అభినందనలు.
3. ఆయా సాహితీ వేత్తల పేరిట ఇచ్చే పురస్కారాలను పునరుద్ధరించాలని చేసిన సూచనతో దాశరథి పురస్కారంతో తిరిగి ప్రారంభించిన సందర్భంగా అభినందనలు.

ప్రస్తుతం సూచిస్తున్నవి:

4. కాళేశ్వరం ప్రాజెక్టును రిపేర్ చేసి ఉత్తర తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని అనేక విధాల గుర్తు చేయడం, సూచించడం జరిగింది. ఇది కార్య రూపం దాల్చలేదు.
5. మేము మిమ్మల్ని మళ్లీ కలిసే అవకాశాల తలుపులు మూసివేయడం వల్లనే ఈ బహిరంగ లేఖ రాయడం జరుగుతున్నదని గమనించగలరు!

ముఖ్య మంత్రిగారూ!

6. రాయాల్సినవి చాలా ఉన్నాయి. మీకే చెవిలో చెప్పాల్సినవి బహిరంగ పరచలేము.
7. అందరికీ తెలియాల్సిన కొన్నిటిని ఇకనుండి గుర్తు చేస్తాను.!
8. కాళేశ్వరం కమిషన్ నివేదిక లీక్ చేసి రోజుకొక ఎపిసోడ్ విడుదల చేయడం వల్ల నిందితులను, దోషులను, వారి అనుచరులను అలర్టు చేసి నివేదికకు వ్యతిరేకంగా జన సమీకరణ చేయడానికి, ఉద్యమించడానికి అవకాశం ఇస్తున్నది. నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఒక్కసారిగా చర్చను. ప్రజలను ఉప్పెనలా ముంచెత్తాల్సిన విషయాలన్నింటిని లీకులతో ప్రభుత్వమే నీరు గార్చింది. కనక బాధ్యులపై చర్యలు తీసుకోకుండా పరస్పర చర్చలు నివేదికకు వ్యతిరేకంగా ఉద్యమాలకు పరిమితమవుతుంది. మళ్లీ సిట్ వేయాలనే ఆలోచన తప్పులు చేసిన వారికి చక్కని అవకాశం, కాలయాపన.
9. కాళేశ్వరం వల్ల పారాల్సిన పొలాలు నీళ్లు లేక పంటలు లేక ఉత్తర తెలంగాణ రైతాంగం వేల కోట్లు నష్టపోతున్నది. ప్రభుత్వానికిది పట్టడం లేదు. ఉత్తర తెలంగాణ రైతాంగం మీద పగ బట్టారా? బీఆర్ ఎస్ నాయకుల మీద ఆగ్రహానికి ఉత్తర తెలంగాణ ప్రజల మీద, సాగు నీరివ్వక ప్రతీకారం తీర్చుకుంటున్నారా?
9. చాలా విచిత్రమైన విషయం ఏమంటే... మంత్రులకు ప్రభుత్వానికి ఇది పట్టించుకోవలసిన, వెంటనే పరిష్కరించాల్సిన, రిపేర్ చేసి నీళ్లు ఎత్తిపోసి అక్కడి భూమిని సస్యశ్యామలం చేయాల్సిన సమస్యగా కనపడకప పోవడం!
10. ప్రభుత్వం యొక్క అనేక చర్యల వల్ల, కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రజలకు తెలంగాణ రాష్ట్రం వచ్చిన, తెచ్చిన, ఫీలింగే లేకుండా పోయింది.
11. కేవలం కాంగ్రెస్ రాజకీయాల సంస్కృతి చర్చలు తప్ప తెలంగాణ ఉద్యమ స్వభావం స్ఫూర్తి, తెలంగాణ పునర్నిర్మాణం ఉత్తేజం ఎక్కడా కనపడడం లేదు.
12. గత ప్రభుత్వంలో 25 నుండి 40 శాతం దాకా ఉద్యమకారులను ప్రభుత్వంలో భాగస్వాములను చేశారు. 60 - 70 శాతం ఉద్యమకారులకు ప్రభుత్వంలో భాగస్వామ్యం లేకుండా పోయింది. అందులో కొందరికైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో గుర్తింపు లేకపోగా, ఎంతో ప్రతిష్టాత్మకంగా పని చేసిన వారిని కూడా గత ప్రభుత్వంలో పని చేశారనే కారణంతో పక్కకు పెట్టారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వ విధులను నెరవేరుస్తారు. ఉద్యమకారులు కూడా అంతే. ప్రజలకు సేవలు అందించడం వారి లక్ష్యం తప్ప పార్టీలు కాదు.
13. అన్నింటికన్నా ఘోరమైన దుస్థితి ఏమంటే దోషులు. తప్పు చేసిన వారే బాగా దోచుకొని, దండుకున్న వారే తిరిగి ఉద్యమ స్ఫూర్తి, పునర్నిర్మాణాల గురించి మాట్లాడే దుర్దశ! ఇది ఎంత ఘోరం?
14. ఉద్యమ కారులకు ప్రభుత్వంలో స్థానం లేకపోవడం, ఉద్యమకారులకు ఇస్తానన్నవి ఊసే లేకపోవడం ఇంకింత ఘోర పరాభవం. ఇది రాజకీయాల్లో మీకు మంచి చేయదు. ఇలా ఈ ప్రభుత్వం తనను తాను తెలంగాణ రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తినుండి, సమగ్ర దృష్టి నుండి వైదొలగుతున్నది.
15. సమాజ పునర్నిర్మాణం, తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక పునర్ నిర్మాణం వంటి అనేక కర్తవ్యాలు వదిలి కేవలం కాంగ్రెస్ మార్కు రాజకీయాలకు కీచులాటలకు పరిమితమవుతున్నది. దానికి తాజా ఉదాహరణ కోమటిరెడ్డి రాజగోపాల్ ప్రవర్తన. నిన్న జి వివేక్ ప్రవర్తన.

తిరిగి మనం మన తెలంగాణ మనకు వచ్చింది అనే స్ఫూర్తి. ఉత్తేజం పొందే దశ వస్తుందని ఆశించ వచ్చా? అందుకు ఏమైనా పూనుకుంటారా?

- బి ఎస్ రాములు
-సామాజిక తత్వవేత్త
-శతాధిక గ్రంథకర్త.
తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ చైర్మన్
5: 8331966987

తేది: 06-07-2025. గద్దర్ అమరుడైన రోజు
గద్దర్ సహచరునిగా కర్తవ్యాలు గుర్తు చేస్తూ...

గద్దర్ ఆశయాల అడుగుజాడల్లో నడుద్దాం

సిద్ధిపేట బ్యూరో, ఆగస్టు 6 (జనంసాక్షి) : గద్దరన్న ఆశయాల అడుగుజాడల్లో నడుద్దామని ప్రజాయుద్ధనౌక గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్ వైస్ చైర్మన్ ఆస లక్ష్మణ్ ల పిలుపునిచ్చారు. గద్దరన్న రెండవ వర్ధంతి సందర్భంగా బుదవారం సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని పొన్నాల వై జంక్షన్ వద్ద ప్రతిపాదిత గద్దరన్న విగ్రహ నిర్మాణం స్థలంలో నేడు అనేక ప్రజా సంఘాల నాయకులు, ప్రజాస్వామిక శక్తులు గద్దరన్న అభిమానులు సమక్షంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకి ముఖ్య అతిథులుగా మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనుకరాజు హాజరై విగ్రహ నిర్మాణానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని నివాళులర్పిస్తూ నిర్వహించిన సభలో భాగస్వామయ్యారు. సభనుద్దేశించి పోచబోయిన శ్రీహరి యాదవ్ ఆసలక్ష్మన్ మాట్లాడుతూ సిద్ధిపేటలో గద్దర్ విగ్రహం ఏర్పాటుకు ముందుకు వచ్చిన అన్ని దళిత బహుజన ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక శక్తులు ఉపాధ్యాయ ఉద్యోగ కార్మిక విద్యార్థి యువజన సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సిద్ధిపేటలో గద్దర్ నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేసుకోవడం అంటే ఐదు దశాబ్దాల తెలంగాణలోని, మొత్తం భారతదేశంలోని, ప్రజా ఉద్యమాల్ని, హక్కుల కోసం గొంతు ఎత్తిన ఆదివాసీ దళిత బహుజన ప్రజా పోరాటాలని, ప్రాంతీయ ప్రజాస్వామ్యం కోసం, స్వయం గౌరవం, మానవ హక్కుల కోసం జరిగినటువంటి అన్ని ప్రజా ఉద్యమాల్ని మననం చేసుకున్నట్టేనన్నారు. సిద్ధిపేటకు గద్దర్ అన్నకి ప్రత్యేక అనుబంధం ఉందని, వారు మన ఉమ్మడి మెదక్ జిల్లా వాస్తవ్యులని, మన జిల్లా ఖ్యాతిని ప్రపంచ ప్రఖ్యాతిగావించి విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని ఆకాంక్షించే అన్ని ఉద్యమాల్లో ముందున్నాడన్నారు. సిద్ధిపేట మహనీయుల ఆశయాన్ని, వాళ్ళ అడుగుజాడల్లో నడవడానికి ముందుంటది, విగ్రహ ఏర్పాటు కూడా ముందుకురావడం మీ అందరి సహకారంతో ఈరోజు ఈ సభ నిర్వహించుకోవడమే కాకుండా భవిష్యత్తులో విగ్రహ ఏర్పాటు ఆవిష్కరణ సందర్భంగా వేలాది మంది ప్రజల సమక్షంలో ఆవిష్కరించడంలో కూడా మీరంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో జర్నలిస్ట్ నాయకులు రంగాచారి, బోయ రాములు, టి పి టి ఎఫ్ అసోసియేట్ అధ్యక్షులు గాడిపల్లి తిరుపతిరెడ్డి, కే. సత్తయ్య, అవని సంపాదకులు రాజిరెడ్డి, దళిత ప్రజా సంఘాల నాయకులు గ్యాదరి రామస్వామి, పంబాల ఎల్లయ్య తుమ్మ శ్రీనివాస్, మేరుగు మహేష్, అందె ప్రవీణ్, గ్యాదరి జగన్ ముత్యాల కనుకయ్య, సందులాపురం కనుకయ్య, బెల్లే రాములు, సుకూరి ఎల్లయ్య, దేవర ఎల్లం, పోతుల మోహన్, మెరుగు బద్దిరాజు ఆస బాబు, బీసీ సంఘాల నాయకులు పయ్యావుల రాములు యాదవ్, మామిళ్ల ఐలయ్య యాదవ్ కోరి ఎల్లయ్య కురుమ, కుమ్మరి సంఘం నాయకులు శ్రీను, బొల్లు రాము యాదవ్, కోరే ఎల్లయ్య కుర్మ, గంగిరెద్దుల సంఘం అధ్యక్షులు జిడ్డి కనకయ్య, నాయకం లక్ష్మణ్, పోలీసు రాజులు, పద్మశాలి సంఘం నాయకులు డాక్టర్ సతీష్, బూర మల్లేశం, బొల్లు రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా గాయకులు భీమసేన, చీకోడు నరసింహులు, గద్దర్ అన్న పాట ద్వారా నివాళులర్పించారు.

కాళేశ్వరం ప్రాజెక్ట్ ఆరోపణలపై అసెంబ్లీలో చర్చ జరగాలి

- **సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి**

జడ్చర్ల, ఆగస్టు 6 (జనంసాక్షి) : కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంపై వస్తున్న ఆరోపణలపై అసెంబ్లీలో చర్చ జరగాలని, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి వాస్తవాలను తెలంగాణ ప్రజలకు తెలియజేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జడ్చర్ల పట్టణం గౌడ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న సిపిఐ జిల్లా 23వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ కామ్రేడ్ లు ఉంటారని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం అయ్యాయని కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులు ప్రజా ప్రతినిధులు లేరనే సాకుతో ఆగిపోయాయని అన్నారు. ప్రభుత్వం బీసీలకు ఇస్తామన్నా 42 శాతం రిజర్వేషన్ బిల్లును గవర్నర్‌కు పంపడం జరిగిందని అక్కడి నుంచి రాష్ట్రపతికి వెళ్లిందని అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో బిసి బిల్లు ప్రవేశ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ ప్రభుత్వంతో చర్చలు జరిపి బిల్లు ఆమోదం పొందేలా చూడాలని అన్నారు. ఇక పోతే కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆంధ్ర ప్రదేశ్ లో కడుతున్న పోలవరానికి ఏవిధంగా అయితే నిధులు ఇచ్చారో ఇక్కడ కడుతున్న పాలమూరు, రంగారెడ్డి ఎత్తి పోతల పథకానికి నిధులు మంజూరు చేయాలని అలాగే ప్రాజెక్ట్ కి జాతీయ హోదా కల్పించాలని కోరారు. ఈ ప్రాజెక్ట్ పై మరోసారి డీపీఆర్ పరిశీలన చేయాలని, ప్రాజెక్ట్ కి నీళ్ళు లోపలి నుంచి తీసుకోవలసి ఉండేదని కానీ మిగులు జలాలు ఎత్తి పోసే విధంగా ప్రాజెక్ట్ రూపకల్పన జరిగిందని అసలు నీళ్లు వస్తాయో లేదో అనే అనుమానం కూడా ఉందన్నారు. కేసీఆర్ పాలమూరు ప్రాజెక్ట్ ను కుర్చీ వేసుకొని కడతానని, తనేమో ఫామ్ హౌస్ లో పెద్ద కుర్చీ వేసుకొని కూర్చున్నాడని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్ట్ లన్ని పూర్తి చేయాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో అక్రమాలు జరిగితే ఎంత వారైనా సరే శిక్షించాలని అన్నారు. సినీ కార్మికుల సమస్యల పై తమ కామ్రేడ్ లు పోరాడుతారని, రాష్ట్ర ప్రభుత్వం, సినీ పరిశ్రమ పెద్ద చిరంజీవి కలుగ జేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల నరసింహ, జిల్లా కార్యదర్శి బాల కిషన్, మాజీ జిల్లా కార్యదర్శి పరమేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి సురేష్, రాము, అల్వాల్ రెడ్డి, గోవర్ధన్, భాగీ కృష్ణయ్య యాదవ్, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్, నాగర్ కర్నూలు జిల్లా కార్యదర్శి ఫయాజ్, జడ్చర్ల సభ్యులు రాజు, దేవానంద్, కలీం, పద్మావతి, గోపాల్ నాయక్, ఆంజనేయులు, అమర జ్యోతి, శ్రీనివాసులు, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే రైతుల యూరియా గోసలు ప్రభుత్వం తీర్చాలి

బెజ్జంకి, ఆగస్టు 6 (జనం సాక్షి) : మండలంలోని రైతులకు యురియా అందుబాటులో ఉండేలా అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మండల బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు బిగుళ్ల మోహన్ ఆధ్వర్యంలో బుధవారం మండల వ్యవసాయాధికారి సంతోష్ కు వినతి పత్రం అందజేశారు.యూరియా కోసం రైతులు రోజు మండల కేంద్రానికి వచ్చి,ఇబ్బందులు పడుతున్నారని,అర కొర స్టాక్ రాగానే లైన్ కట్టి ఒక్క యూరియా బస్తా కోసం పడిగాపులు కాస్తున్నారు అని అన్నారు.కాబట్టి తక్షణమే యూరియా కొరత ను ప్రభుత్వం తీర్చి,రైతులకు యూరియా అందుబాటులో ఉండేలా,రైతు వేదికల ద్వారా గ్రామ గ్రామానికి యూరియా సరఫరా చేసి రైతుల గోసాలు తీర్చాలని,పడి గాపులు కాయకుండా చూడాలని రైతుల కోసం,రైతుల తరపున బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు బీగుళ్ల మోహన్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొర్వి తిరుపతి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఘనపురం తిరుపతి,బీఆర్ఎస్వీ నాయకులు సుదర్శన్,వానిమల్ల రమేష్,తిప్పరపు మహేష్,కల్లూరి అజయ్,దుమాల మహేష్,సంఘ నరేష్,రావుల మహేష్,పొట్లపెల్లి శివ,రాజు తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లాలోని అన్ని హాస్టల్‌లో మౌలిక సదుపాయాలు

- **భోజనంలో నాణ్యత ప్రమాణాలు పెంచాలి**
- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 6 (జనం సాక్షి) : జిల్లాలో ఉండే అన్ని వసతి గృహాలు, రెసిడెన్సీ యల్ గురుకులాల్లో మౌళిక సదుపాయాలు కలిపించి మంచి వాతావరణములో విద్యార్థులు చదువుకునే ఆవకాశం కలిపించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు ఎస్సి, బిసి, గిరిజన, మైనారిటీ సంక్షేమ అధికారులు, వసతి గృహాల వార్డెన్లతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశములో అయన మాట్లాడుతూ జిల్లా లో ఉండే అన్ని వసతి గృహాలకు ఇప్పటికే మొదటి విడతగా మంజూరు చేసిన నిదులతో వసతి గృహాలలో రిపేరు పనులు పూర్తి చేశామన్నారు. ప్రతి వసతి గృహంలో చేసిన రిపేరుకు ముందు ఫోటోలు తర్వాత ఫోటోలు పంపించాలి. పనులకు సంబంధించిన ప్రతి హాస్టల్ లో రూప్ లీకేజీ, టై లెట్స్, రన్నింగ్ వాటర్, కిటికీలు, తలుపులు, వసతి గృహల్లో మెనూ ప్రకారం భోజనం, త్రాగునీటికి ఆర్ఓ ప్లాంట్స్ అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకనూ ఏ హాస్టల్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు. ఎన్ని రూములు ఉన్నాయి. ఏ ఏ పనులు ఇంకా పెండింగ్ లో ఉన్నవి, చేసిన పనులే కాకుండా ఇంకా మిగిలిపోయిన పనులకు అధికారులు స్ట్రూడినీ చేసి ప్రణాలికలు సిద్దం చేయాలన్నారు. సమస్య ఎక్కడ ఉందొ అధికారులు హాస్టల్స్‌ను విజిట్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. పిల్లలు వారి తల్లితండ్రులను వదలి చదువు కోసము హాస్టల్‌కు వస్తారని, ఎలాంటి సమస్య రాకుండ భోజనం విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలని, మెనూ ప్రకారం భోజనం తయారు చేసేటప్పుడు నాన్యత ప్రమాణా లు పాటించాలని, పోషకహారము అందించాలని ఆదేశించారు. కె జి బి వి లు, హాస్టల్ లో పిల్లల చదువు పై హాస్టల్ వార్డెన్ లు బాధ్యత వహించాలని, విద్యార్థుల చదువు లో ఉత్తీర్ణ త, హాజరు శాతంపై అరా తీశారు. బాలికల వసతి గృహల్లో తల్లి తండ్రులను తప్ప ఎవ్వరిని కూడా అనుమతించ రాదని, అధికారులకు ఆదేశించారు.వైద్య బృందాలు ప్రతి హాస్టల్ ను విజిట్ చేసి విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయాలనీ వైద్య అధికారికి ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ట్రిని కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ డిఏ శ్రినివాస్, సంక్షేమ అధికారులు కమలాకర్ రెడ్డి, ఉపేందర్, జిల్లా వైద్యాదికారి లలితా దేవి, సివిల్ సప్లయ్ సుదర్శన్,మైనార్టీ అధికారి రాజేశ్వరి, ఎస్సి, బిసి, గిరిజన వసతి గృహాల వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థులకు నూతన వసతి గృహాలు నిర్మించాలి

- **ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు బేగరి అరుణ్ కుమార్**

చేవెళ్ల, ఆగస్టు 6 (జనంసాక్షి) : కళాశాల విద్యార్థులకు నూతన వసతి గృహాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు కార్యదర్శిలు ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్ కుమార్ అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఎస్సి బాలికల బాలుర నూతన వసతి గృహాలు నిర్మించాలని ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ...2018 సంవత్సరంలో చేవెళ్లకు ఎస్సీ బాలికల బాలుర కళాశాల హాస్టల్స్ మంజూరు అయ్యాయని అప్పటినుంచి ఇప్పటివరకు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే అద్దె సరిపోక అద్దె భవనాల యజమానులు హాస్టల్స్ నిర్వహణ కోసం భవనాలను ఇవ్వకపోవడం వల్ల హాస్టల్స్ మూతపడే ప్రమాదం ఉందని అన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారులు స్పందించి నూతన ఎస్సీ బాలుర బాలికల కళాశాల వసతి గృహాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. కళాశాల వసతి గృహాలు నిర్మించకపోవడం వల్ల ఈ సంవత్సరం ఫస్ట్ ఇయర్ విద్యార్థులు చాలామంది విద్యకు దూరం అయ్యారని, పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వెంటనే నూతన భవనాలు నిర్మించాలని అన్నారు. చేవెళ్ల ఎస్సీ నియోజకవర్గం అయినప్పటికీ ఎందుకు ఎస్సీ బాలురు బాలికల సమస్యలు పట్టించుకోవడం లేదని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి నూతన కళాశాల వసతి గృహాలు నిర్మించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్, చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు యశ్వంత్, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు మాల చందు, మణి గౌడ్, భరత్, సాయి చరణ్, వినీత్, సన్నీ గౌడ్, రాము, అభిరామ్, విష్ణు, వేణు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్ హత్య కేసులో నిందితుడు అరెస్ట్

- **నిందితులను రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (జనం సాక్షి) : జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మబండలో మంగళవారం జరిగిన హత్య కేసులో నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు డిసిపి సురేష్ కుమార్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. మృతుడు మహబూబ్ నిందితుడు సయ్యద్ పజిల్, అతని సోదరుని దగ్గర మొత్తం 11 లక్షల రూపాయల అప్పు తీసుకున్నాడు. తమ డబ్బును తిరిగి ఇవ్వాలని వారు అడిగిన సందర్భంలో మళ్లీ డబ్బుల గురించి అడిగితే చంపేస్తానని మృతుడు బెదిరించాడు. మహబూబ్ నుండి తనకు ప్రాణహాని ఉందని భావించిన నిందితుడు తన సమీప బంధువు సయ్యద్ జహంగీర్, అతని స్నేహితులు షేక్ కరీం, షేక్ అమీర్ లతో కలిసి మహబూబ్ ను చంపడానికి పథకం పన్నాడు. పథకం ప్రకారం డబ్బుల విషయము మాట్లాడుకుందామని మృతున్ని మంగళవారం ఎల్లమ్మ బండలోని గుడ్ విల్ హోటల్కు పిలిపించారు. వారి సంభాషణలో కొంతసేపు వాగ్వివాదం జరిగింది. ఈ క్రమంలో నిందితుడు సయ్యద్ జాంగిర్ కత్తి తీసుకొని మృతుడు తలపై దాడి చేశాడు. దీంతో అతను నేలపై కుప్పకూలిపోయాడు. వెంటనే సయ్యద్ పజిల్ తో పాటు అతని అనుచరులు కత్తులతో పొడిచి చంపారు. మృతుడు మహబూబ్ మృతి చెందినట్లు నిర్ధారించుకున్న తర్వాత వారు అక్కడి నుండి వెళ్లిపోయారు. కేసు నమోదు చేసుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు, బాలానగర్ ఎస్వోటీ పోలీసులు ఉమ్మడిగా నిందితుల కోసం గాలింపు చేపట్టారు.ఈ క్రమంలో బుధవారం ఆల్విన్ కాలనీలోని త్రిబుల్ ఆర్ వైస్ లో నిందితులను పోలీసులు చాకచక్యంగా పట్టుకొని నిందితుల వద్ద నుండి సెల్ ఫోన్లు, మూడు కత్తులను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడికి తరలించారు.

కామ్రేడ్ అయోధ్య మరణం సీపీఐకి తీరని లోటు

అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 6 (జనం సాక్షి) : బుధవారం ఉదయం విజయవాడ హైవే పై సూర్యాపేట సమీపంలో జరిగిన భయానక రోడ్డు ప్రమాదంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ అయోధ్య అకాల మరణం చెందారు. ఆయన ప్రయాణిస్తున్న కారు ఒక లారీని ఢీకొట్టగా, ప్రమాద స్థలంలోనే అయోధ్య మరణించారు. డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయని సమాచారం. కామ్రేడ్ అయోధ్య మణుగూరు ప్రాంతంలో పలు ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి, భద్రాద్రి పవర్ ప్లాంట్ భూముల విషయంలో బాధిత రైతులకు అండగా నిలిచిన నేతగా గుర్తింపు పొందారు. రాష్ట్ర స్థాయిలో కమ్యూనిస్టు ఉద్యమంలో ఆయన పాత్రను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారీ, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ యాదిరెడ్డి గుర్తు చేశారు. అయోధ్య మరణం పార్టీకి మరియు ప్రజా ఉద్యమాలకు తీరని లోటుగా వారు విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్ ఆధ్వర్యంలో రావినారాయణ రెడ్డి కాలనీ ఫేస్ -3లో గుడిసెవాసుల సమక్షంలో కామ్రేడ్ అయోధ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, మెట్టు సహాయ కార్యదర్శి కేతరాజు నర్సింహా, మండల నాయకులు యేశాల నర్సింహా, బీవోసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్, సైదులు ముదిరాజ్, దాసరి కుర్మయ్య, మాసయ్య, ఆవుల యాదిరెడ్డి, శంకర్ నాయక్, శ్రీధర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు జరగాలి

- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్, ఆగస్టు 6 (జనంసాక్షి) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు నిర్వహించాలని, వీలైనంత వరకు ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగే విధంగా ప్రజలలో అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు నందు జిల్లాలోని అందరూ ప్రోగ్రాం అధికారులు, ఎంఎల్‌హెచ్‌పిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంఘ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వైద్యాధికారి ఎం ఎల్ హెచ్ పి అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు జరిగేలా బాధ్యత వహించాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి, జిల్లాలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న జాగ్రత్తల గురించి తగు సూచనలు చేశారు.వ్యాధి నిరోధక టీకాలు, అసంక్రమిత వ్యాధులు , టీబీ నియంత్రణ కార్య క్రమల అమలు గురించి సమీక్షించారు . జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు జాతీయ నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న వివిధ రిపేరు పనుల గురించి నాణ్యంగా పనులు జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న 87 ఆరోగ్య ఉప కేంద్రాలలో పనులు నాణ్యంగా జరిగే విధంగా చూడాలని, మూడు నెలల్లో పనులు పూర్తయ్యే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది మరియు క్షేత్రస్థాయి సిబ్బంది ఆధార్ బేస్డ్ అటెండెన్స్ సిస్టం ద్వారా ప్రతిరోజు హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో శిశు మరణాలు లేదా మాతృ మరణాలకు సంబంధించి ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. ఈనెల ఆగస్టు 11 న నిర్వహించే నులిపురుగుల నివారణ కార్యక్రమం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏమాత్రం అజాగ్రత్త వహించకుండా నిర్దేశిత లక్ష్యాల మేరకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, అడిషనల్ కలెక్టర్ సుధీర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితాదేవి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్, పంచాయతి రాజ్ ఈ ఈ ఉమేష్, డాక్టర్ పవిత్ర వైద్యాధికారులు, ఎం ఎల్ హెచ్ పి లు తదితరలు పాల్గొన్నారు.

పర్యావరణ రహిత ఆకుపచ్చ తెలంగాణనే మన అందరి కర్తవ్యం

- **కలెక్టర్ రాహుల్ రాజ్**

నర్సాపూర్, ఆగస్టు 6 (జనం సాక్షి) : పర్యావరణ రహిత ఆకుపచ్చ తెలంగాణగా తీర్చిదిద్దడమే మనందరి కర్తవ్యం అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.బుధవారం నర్సాపూర్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన నిర్వహించి ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ ను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ రహిత ఆకుపచ్చ తెలంగాణగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు పోతుందని నర్సాపూర్ ప్రభుత్వ కళాశాలలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా 1000 మొక్కలు నాటడం జరిగిందని ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి వాటి సంరక్షణకు వారే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. విద్యార్థి దశ నుండే మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేటి మొక్కలే రేపటి వృక్షాలు అవే మానవాళి మనుగడకు జీవనాధారాలుగా ఉంటాయని నాటిన మొక్కలను సంరక్షించి మానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కలను పెంచే బాధ్యత మనమందరం తీసుకుందామని తెలిపారు. మన సొంత పిల్లల మాదిరిగానే చెట్లను పెంచితే తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆకుపచ్చ తెలంగాణ అవుతుందన్నారు. మనం మొక్కలను జాగ్రత్తగా చూసుకుంటే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని తెలిపారు. కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం మెరుగుపడిందని అన్నారు. 100% ఉత్తీర్ణత లక్ష్యంగా కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత విద్యావంతులు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు .అనంతరం కలెక్టర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించి తరగతి గదులలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి నాణ్యమైన మెనూ అందించడంలో రాజీ పడేది లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఇంటర్మీడియట్ అధికారి మాధవి, సంబంధిత ప్రిన్సిపల్స్ శేష చారి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
07 ఆగస్టు 2025

వివిధ విభాగాల వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

● జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి బ్యూరో, ఆగస్టు 6 (జనంసాక్షి) : వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరిసరాలు అన్ని పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రి చుట్టూ పక్కల పరిసరాలను పరిశీలించారు. వెంటనే పరిసరాలు శుభ్రం చేయించాలని అదేవిధంగా ఆసుపత్రి చుట్టూ అవసరమైన చోట సి.సి రోడ్డు, మురుగు కాలువ మరమ్మతు పనులు చేయించాలని అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పెట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.ఆసుపత్రి వెనక భాగములో ఉన్న ఖాళీ స్థలాన్ని వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలంగా ఉపయోగించుకోవాలని సూచించారు.

డాక్టర్లు ప్రొఫెసర్లు హెడ్ క్వార్టర్లో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలి. ఆసుపత్రిలో ఈ.ఎన్.టి వార్డు, ఎ.ఆర్.టి వార్డులను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత విభాగంలో సర్జన్ లు, డాక్టర్లు లేకపోవడాన్ని గమనించారు. డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. మల్లికార్జున్ ను ఆదేశించారు.అనంతరం సూపరింటెండెంట్ ఛాంబర్లో వైద్య సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు.ఆసుపత్రిలో రోజుకు ఎన్ని సర్జరీలు చేస్తున్నారు..? ప్రసవాలు ఎన్ని? ఎంత మంది అవుట్ పేషంట్ వస్తున్నారు ఎక్కువ మంది ఎలాంటి జబ్బులతో వస్తున్నారు ? ఎన్ని రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు అనే వివరాలు అడగటమే కాకుండా అందుకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. జ్వరం, వళ్ళు నొప్పులు వంటి వ్యాధి లక్షణాలతో వచ్చే రోగులకు తప్పనిసరిగా రక్త పరీక్షలు చేయాలని, ముఖ్యంగా డెంగ్యూ పరీక్షలు తప్పకుండా చేయాలని సూచించారు. జిల్లాలో డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధి రాకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.30 సంవత్సరాలు వయస్సు పై బడిన వారు ఆసుపత్రికి వస్తె ఖచ్చితంగా బి.పి. మధుమేహం పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.చాలా మందికి బి.పి, షుగర్ వంటి వ్యాధులు ఉన్నా త్వరగా పసిగట్టలేరని, వ్యాధి ఎక్కువ అయినప్పుడు చాలా నష్టపోతారని అన్నారు. అందువల్ల ఆసుపత్రికి వచ్చే రోగులకు వారు అడగకపోయినా ముందుగానే వైద్య పరీక్షలు చేసి నిర్ధారించాలని ఆదేశించారు.కంటికి సంబంధించిన కేటరాక్ట్ సర్జరీలు అవసరమైన వారందరికీ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని, కంటి వెలుగు ద్వారా కేటరాక్ట్ సమస్యలు గుర్తించిన వారిని గుర్తించి అవగాహన కల్పించి ఉచితంగా సర్జరీ చేయాలని ఆదేశించారు.మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. మల్లికార్జున్, జిల్లా వైద్య అధికారి డా శ్రీనివాసులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రంగారావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. రామచంద్ర రావు, డా. పరిమళ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

వృత్తి విద్యా కళాశాల భవన మరమ్మతులకు నిధులు మంజూరు పట్టణంలోని వృత్తి విద్యా కళాశాఖ భవన మరమ్మతులకు రూ. 20 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఇందులో కలెక్టరేట్ నుండి రూ. 10 లక్షలు మరో పది లక్షలు ఇంటర్మీడియట్ బోర్డు నుండి మంజూరు అయ్యాయి. మరమ్మతు పనులు దగ్గరుండి పకడ్బందీగా చేయించుకోవాలని, విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం కలెక్టర్ పట్టణంలోని వృత్తి విద్యా కళాశాలను సందర్శించారు. తరగతి గదులు పరిసరాలు పరిశీలించిన కలెక్టర్ కళాశాలకు అవసరమైన మరమ్మతులు దగ్గరుండి చేయించుకోవాలని ప్రిన్సిపాల్ను సూచించారు. మరుగుదొడ్లు నిర్మించుకోవడంతో పాటు పరిసరాలకు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థుల నమోదును అడిగి తెలుసున్నారు. మొదటి సంవత్సరం 544 విద్యార్థులు ఉండగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 350 మంది చదువుకుంటున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ రెడ్డి, లెక్చరర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

వనపర్తి జిల్లాలో ఖరీఫ్ పంటకు అవసరమైన ఎరువు నిల్వలు ఉన్నాయనీ ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా కృత్రిమ కొరతలు సృష్టిస్తే బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.బుధవారం వనపర్తి మున్సిపాలిటీలోని కిసాన్ మిత్ర ఫర్టిలైజర్ షాపును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

గ్రామ కంఠం భూమిని కాపాడాలని కాలనీవాసుల ఆందోళన

జడ్చర్ల, ఆగస్టు 6 (జనంసాక్షి) : మున్సిపాలిటీ పరిధిలోని 1, 2వ వార్డులలో అనుసంధానంగా ఉన్న గ్రామ కంఠం భూమిని కాపాడాలని కావేరమ్మపేట ప్రజలు ఆందోళన చేశారు. 1, 2వ వార్డులలో ఉన్న గ్రామ కంఠం నల్ల రాళ్ల భూమిలో బుధవారం కొందరు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి ముగ్గు పోయడంతో కాలనీల వాసులు ఆందోళన చేశారు. యువకులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఎన్నో ఏండ్లుగా గ్రామ కంఠం భూమిగా ఉన్న నల్లరాళ్ళలో కావేరమ్మపేటకు చెందిన ప్రజలు బహిర్భూమికి వెళ్లేవారని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న గ్రామకంఠం నల్ల రాళ్ల ప్రాంతాన్ని చదును చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం సబబు కాదని వాగ్వాదానికి దిగడంతో విషయం తెలిసిన మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి అక్కడికి చేరుకొని ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని నిలిపి వేయించి వారు మాట్లాడుతూ గ్రామ కంఠం భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్ట వద్దని, ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు పరిశీలించి చర్యలు చేపడతామని అన్నారు. గ్రామ పెద్దలు, యువకులు మాట్లాడుతూ కావేరమ్మ పేటలో గ్రామ కంఠం భూములు అన్యాక్రాంతం కాకుండా హద్దురాళ్ళు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ వేయించాలని, గ్రామ ప్రజల ప్రయోజనార్థం గ్రామకంఠం భూమిలో పార్కులు ఏర్పాటు చేయాలని, ప్రజా ప్రయోజనార్థం వినియోగించు కోవాలని, వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి గ్రామ కంఠం భూమిని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బుక్క మహేష్, కుమ్మరి రాజు, చైతన్య చౌహన్, నాయకులు కోనేటి నరసింహులు, పాలాది రామ్మోహన్, చింతకుంట లక్ష్మణ్, నరేష్ తదితరులు ఉన్నారు.

సీపీఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయండి

● సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్

హుస్నాబాద్, ఆగస్టు 6 (జనంసాక్షి) : ప్రతి మూడు సంవత్సరాలకు ఓసారి జరిగే సిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు 2025 ఆగస్టు 19 నుంచి 22 వరకు మెదక్జిల్ జిల్లాలో జరగనున్నాయని సిపిఐ మహాసభలకు ప్రతి పల్లే పల్లే గ్రామీణ,పట్టణ ప్రాంతాల నుంచి సిపిఐ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు యువతి యువకులు విద్యార్థినీ విద్యార్థులు,రైతులు కూలీలు సంఘటిత అసంఘటిత కార్మికులు హాజరై విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ పిలుపునిచ్చారు.బుధవారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి,సింగిరెడ్డి అమరుల భవన్ లో గడిపె మల్లేశ్ సిపిఐ నాయకులతో కలిసి గొడ పోస్టర్లు,కరపత్రాలను విడుదల చేసిన విజయవంతం చేయుటకు అందరూ కృషి చేయాలని గడిపె మల్లేశ్ కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్య నారాయణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోదిల కుమారస్వామి,ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ సిపిఐ పట్టణ కార్యదర్శి ఎగ్గోజు సుదర్శన్ చారి,

సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి,ఎండి అక్బర్,మౌటం బాలయ్య,వంగోజు భాస్కర్,ఎఐవైఎఫ్ పట్టణ కన్వీనర్ దొంతరవేని రజిత, మహిళా సమాఖ్య నాయకురాల్లు రోళ్ళ భాగ్యలక్ష్మి,దొంతరవేని రాజవ్వ,మర్యాల సులోచన రెడ్డి,పోగుల రాములు తదితరులు. పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్‌తో అధిక లాభాలు

● జిల్లా పట్టు పరిశ్రమ అధికారి ప్రతాప్ సింగ్

తూప్రాన్, ఆగస్టు 6 (జనం సాక్షి) : ఆయిల్ ఫామ్ పంట ద్వారా 30 సంవత్సరాల వరకు నిరువదిక ఆదాయం వస్తుందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ తెలిపారు. రావెల్లి శివారులో బాణాపురం బాలయ్, బొల్లెబోయిన రాఘవులు క్షేత్రంలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ చేసిన సందర్భంగా మాట్లాడారు ఆయన. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్‌పామ్ సాగుకు సబ్సిడీ అందిస్తుందన్నారు. చీడపీడల బెడద తక్కువగా ఉంటుందన్నారు. 30 ఏళ్ల వరకు ఆదాయం లభిస్తుంది అన్నారు. బై బ్యాక్ పద్ధతిలో కంపెనీ ఉత్పత్తిని కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకోవడం వల్ల పంట కొనుగోలు కు ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. ఆయిల్ పామ్ తోటలో అంతర్ పంటలు వేసుకొని కూడా ఆదాయం పొందవచ్చు అన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే ఎస్సీ ఎస్టీ రైతులకు డ్రిప్ సిస్టం కు 100% సబ్సిడీ కాగా బీసీలకు 90%, ఇతరులకు 80% రాయితీ లభిస్తుందన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ

ఆదాయం పొందవచ్చు అన్నారు మండలంలోని ఆసక్తిగల రైతులు మరిన్ని విషయాల కొరకు 8977725910 సంప్రదించ గలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగా మల్లు వ్యవసాయ విస్తరణ అధికారి సంతోష్ కుమార్, ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ కృష్ణ, అశోక్, ఫీల్డ్ ఆఫీసర్ నిశాంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

● జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి బ్యూరో, ఆగస్టు 6 (జనంసాక్షి) : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పాల్గొని నివాళులు అర్పించారు.కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అహర్నిశలు పాటుపడిన గొప్పవ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. స్వరాష్ట్ర ఏర్పాటే ఏకైక లక్ష్యంగా తెలంగాణ భావజాల వ్యాప్తికి నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

త్యాగాల చరిత్ర కలిగిన గొప్ప పార్టీ సీపీఐ

సిపిఐ రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ
సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్

చేర్యాల, ఆగస్టు 6 (జనంసాక్షి) : త్యాగాలు, పోరాటాల చరిత్ర కలిగిన గొప్ప పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు. సిపిఐ చేర్యాల మండల సమితి ఆధ్వర్యంలో ఈనెల 19 నుండి 22వ తేదీ వరకు జరుగబోయే సీపీఐ 4వ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ కార్యాలయంలో గోడ పోస్టర్లను ఆవిష్కరణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆవిర్భవించిన కష్టజీవులకు ఏ సమస్య వచ్చినా నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా ఆవిర్భవించిన సిపిఐ పార్టీ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రజా ఉద్యమాల పార్టీ అని, ఇది దేశంలోని పేదలకు, శ్రామిక వర్గాలకు అండదండగా నిలిచిన రాజకీయ శక్తి అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న 4వ మహాసభలు ప్రజా సమస్యలపై చర్చించే ఒక ముఖ్యమైన వేదిక అవుతాయని తెలిపారు. సీపీఐ నాయకులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మమత, నంగి కనకయ్య, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, సుంకోజు రజిత, బూరుగు సత్తయ్య గౌడ్, సత్తాల మహేష్, దాసరి హరిబాబు, మ్యాక యాదయ్య, నర్సిరెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

బిజినేపల్లి, ఆగస్టు 6 (జనంసాక్షి) : బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులు, ఔషధాల నిలువలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వైద్యులు, సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది అందరూ రెగ్యులర్ విధులకు హాజరవుతున్నారా లేదా అని ఆరా తీశారు. రోజు కి ఓపి కి ఎంత మంది వస్తున్నారు అని, ఇప్పటివరకు ఎంతమంది నమోదు అయ్యారని మెడికల్ ఆఫీసర్ని అడిగి తెలుసుకున్నారు. అన్నిమందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా అంటువ్యాధులకు అవసరమైన మందులు నిల్వ ఉంచాలన్నారు. ఈ ఆసుపత్రి లోఇప్పటి వరకు ఎన్ని డెలివరీ కేసులు నమోదు అయ్యాయని ఎన్ని నార్మల్ ప్రసవాలు జరిగాయని, జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని, వైద్యులకు కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పేద ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేలా క్షేత్రస్థాయిలో వైద్యులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

అనుమతులు గడువులోగా మంజూరు చేయాలి

● కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు 6 (జనం సాక్షి) : జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారాపరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. పరిశ్రమల స్థాపనకు 23 దరఖాస్తులు రాగా వాటిలో వివిధ శాఖల నుండి అనుమతి పొందిన16 మంజూరు కు దిఐపిసి కమిటీ లో ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎం భరత్ రెడ్డి, నర్సింగ్ రావు,జి. మేఘు గాంధీ ఆర్. టి. ఓ. సంబంధిత అధికా రులు తదితరులు పాల్గొ న్నారు.

ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మద్దూరు, ఆగస్టు 6 (జనం సాక్షి) : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం రోజు సైబర్ జాగృత దివాస్ సందర్భంగా మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మద్దూర్ గర్ల్స్ హైస్కూల్లో విద్యార్థులకు మాటల ద్వారా నాటకాల రూపంలో సైబర్ నేరాల పైన అవగాహన కల్పించి, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో టెక్నాలజీ తో పాటు సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటర్నెట్, మొబైల్ యాప్‌లు, సోషల్ మీడియా వేదికగా మోసాలు జరిగే ప్రమాదం అధికంగా ఉంది అని తెలిపారు. సాధారణంగా జరిగే సైబర్ నేరాల గురించి వివరించారు. ఫోన్ కాల్స్ ద్వారా బ్యాంక్ ఓటిపి, పాస్వర్డ్ అడిగి డబ్బు మోసాలు, ఫేక్ లింక్స్ క్లిక్ చేయించి పర్సనల్ డేటా దొంగతనం సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు ద్వారా మోసం లావాదేవీలకు సంబంధించి ఫిషింగ్, స్మిషింగ్, విషింగ్ మోసాలు, అపరిచిత యాప్‌లు ద్వారా మొబైల్ హ్యాకింగ్ అవుతున్నాయని అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.
బ్యాంక్ డిటైల్స్, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకండి. అనుమానాస్పద

లింకులు క్లిక్ చేయవద్దు. ఫోన్‌కు వచ్చిన అపరిచిత లింకులు, మెసేజ్‌లను వెంటనే డిలీట్ చేయండి. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం పంచుకోకండి. ఫేక్ కాల్స్, మోసపూరిత లింకులపై తక్షణమే 1930 ఫిర్యాదు చేయండి. ప్రజలందరూ పై సూచనలు పాటించి సైబర్ మోసాల నుంచి తమను తాము రక్షించుకోవాలి. ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించిన వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో మద్దూర్ పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించాలి

నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు 6 (జనం సాక్షి) : స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫ రెన్స్ హాల్లో 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పరడే గ్రౌండ్లో జరిగే ఉత్సవాలకు వచ్చే ముఖ్య అతిథి స్పీచ్ ను సీపీఓ ఆధ్వర్యంలో చూడాలన్నారు.ఎనిమిదో తేదీ వరకు అందరు అధికారులు సిపిఓ ను స్పీచ్ నోట్స్ ఇవ్వాలన్నారు. తాసిల్దార్ స్టేజి చూసుకోవాలని హార్టికల్చర్ వారు డెకరేషన్ ఏర్పాట్లు పోలీస్ శాఖ గార్డ్ అఫ్ హానర్, కల్పించాలన్నారు.డీఈవో సాంస్కృతిక కార్యక్రమాలు చూడాలని పిల్లలు ఎక్కువగా వచ్చేలా చేయాలన్నారు.ప్రతి శాఖ అవార్డ్స్ కొరకు రెండు లేదా మూడు పేర్లు పంపాలన్నారు. డీఎస్ఓ డిఎం సివిల్ సప్లై వారు స్నాక్స్ టి ఇతర వసతులు కల్పించాలని ట్రాన్స్కో వారు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలన్నారు. జనరేటర్ నుస్టాండ్ బై ఏర్పాటు చేయాలని ఫిషరీస్ అనిమల్ హస్బెండరీ కొన్ని శాఖల వారికి స్టాల్స్ ఏర్పాటు చేయాలనీ తెలిపారు కొన్ని శాఖల స్టాల్స్ ఏర్పాటు చేయాలని, మెడికల్ డిపార్ట్మెంట్ వారు క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటీ వారు వాటర్ ట్యాంకర్ ఏర్పాటు

చేయాలన్నారు ప్రతి శాఖ స్టాఫ్ అందరూ హాజరుకావాలని కలెక్టర్ కార్యాలయం పరేడ్గ్రౌండ్లో జరిగే కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్.శ్రీను ఆర్డీఓ రామచంద్ర సిపిఓ శైలేష్ సంబంధిత అధికారులు మున్సిపల్ కమీషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలి

● మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట ఆగస్టు 06 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం -2025 కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం చందారం, దౌడేపల్లి, వెంకట్రావుపేట, కొత్తూరు గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద నిర్వహిస్తున్న నర్సరీలు, మొక్కలు నాటే పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషిచేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని తెలిపారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, 4 దశలలో బిల్లులు సంబంధిత లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దశలవారీగా పనుల పురోగతి ఫోటోలను పోర్టల్ లో నవీకరించాలని తెలిపారు. చందారం, దౌడేపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దౌడేపల్లి పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలను స్వయంగా బోధించి ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. వెంకట్రావుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, ఈ క్రమంలో నీటి ట్యాంక్ మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. మహిళలు, పిల్లల సంక్షేమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన మందులు, పౌష్టిక ఆహారం అందించి వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ, ఎ. పి. ఓ. వేణుగోపాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి

● నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ రూరల్, ఆగస్టు 6 (జనంసాక్షి) : విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందేలా బోధన కొనసాగించాలని ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు.బుధవారం నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామ ప్రభుత్వ జడ్పీ హై స్కూల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా తరగతులను పరిశీలించి, విద్యార్థుల హాజరుతోపాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల సరఫరాపై ఆరా తీశారు.విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్,వారికి పాఠాలు చదివించడంతో పాటు లెక్కలు చేయించారు.పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి బోర్డు పరీక్షల్లో ఉత్తమ ఫలితాల కోసం ఇప్పటినుంచే పకడ్బందీగా సన్నద్ధమవాలని సూచించారు. విద్యార్థులు రూపొందించిన భారతదేశ భౌగోళిక పటాన్ని పరిశీలించి మెచ్చుకున్న కలెక్టర్,ప్రతి పాఠశాలలో ఇలాంటి పటాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని ప్రతిరోజూ అందించాలన్నారు. వంటకు కట్టెల పొయ్యి బదులుగా ఎల్పీజీ వాడాలని సూచించారు.వంటగది, డైనింగ్ హాల్,నిల్వ గదులు పరిశుభ్రంగా ఉండాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆరవ తరగతి విద్యార్థిని అక్షయ కలెక్టర్ ఫోటో ఆధారంగా గీసిన బొమ్మను అందించగా, కలెక్టర్ విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరు పోసిన కలెక్టర్,వాటి సంరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యం కీలకమన్నారు.కిచెన్ గార్డెన్‌లో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి కూరగాయల విత్తనాలను నాటారు.అక్కడ పండే కూరగాయలను మధ్యాహ్న భోజనంలో వినియోగించాలని కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు,తహసిల్దార్ సంతోష్,ఎంపీడీవో గజానన్,ఎంఈఓ వెంకటేశ్వర్లు,అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లికి రైల్వే లైన్ ఏర్పాటు చేయండి

● కేంద్ర మంత్రులకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు వినతి పత్రాలు

భూపాలపల్లి, ఆగస్ట్ 6 (జనం సాక్షి): భూపాలపల్లి కి రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి వర్యులు అశ్వినీ వైష్ణవ్ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ఎంపీ కడియం కావ్య ,వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ గణపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి,వర్ధన్నపేట శాసనసభ్యులు కె.నాగరాజు ,ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి నీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లికి రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. భూపాలపల్లికి కొత్త రైల్వేలైన్ అవసరం ఎంతగానో ఉందని బొగ్గు రవాణా,వ్యవసాయ ఉత్పత్తుల రవాణా,రహదారి ప్రమాదాల నివారణకు దోహదపడుతుందన్నారు. ఈ అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా పౌర విమానాల శాఖ కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుని వరంగల్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన అందుకుగాను వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

● తెలంగాణ స్వరాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేశారు
● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, ఆగస్ట్ 6 (జనం సాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సర్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వాణా అధికారి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు విజయలక్ష్మి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు, ఆలోచనలు నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేశారని ఆయన త్యాగనిరతిని కొనియాడారు . ఆచార్య జయశంకర్ సేవలు నేటి తరానికి తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా నిలిచారని పేర్కొన్నారు. స్వరాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుని ఆశయాలు సాధనకు మనమంతా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏఓ మురళీధర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఔదార్యం

● వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి వైద్య పరికరాలు పంపిణీ

వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 6(జనంసాక్షి): వరంగల్ ఎంజీఎం దవాఖానకు నిత్యం వివిధ వ్యాధులకు బాధపడే పేద రోగులకు వారికి సేవలు అందించడం కోసం కాకతీయ హై స్కూల్ సుబేదారి 1990 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఒక డీ – ఫీబ్రిలెటర్ 12 వీల్ చైర్లు ఎంజీఎం దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ , డాక్టర్ రాంకుమార్ రెడ్డి, ఆర్ఎంఓల సమక్షంలో ఎంజిఎం ఆర్ఎంఓకు అందించారు. కార్యక్రమంలో కాకతీయ హైస్కూల్ 1990 బ్యాచ్ తరపున పి. సత్యనారాయణ రావ్, యస్. విజయకుమార్, శ్రీనివాస్, చిట్టి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

నదిలో మునిగిపోతున్న వ్యక్తిని కాపాడిన గంగపుత్రులు

కాళేశ్వరం, ఆగస్టు 07 (జనంసాక్షి) : భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గోదావరిలో స్నానానికి వచ్చిన మలహార్ మండలం,పెద్దతుండ్ల (కిషన్ రావు పల్లి) గ్రామానికి చెందిన వ్యక్తి గోదావరి లో మునిగిపోతుండగా అది గమనించిన పడవలు నడిపే గంగపుత్రులు వెంటనే ఈదుకుంటు వెళ్లి ఆ వ్యక్తిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. దీంతో ప్రజలు, భక్తులు ఒక వ్యక్తి ప్రాణాలు కాపాడిన గంగపుత్రులను అభినందించారు.

హత్యాయత్నం కేసులో పరారీలో ఉన్న నిందితుడు అరెస్ట్

రామకృష్ణాపూర్, ఆగస్టు 6 (జనంసాక్షి): గత నెల తిమ్మాపూర్ గ్రామంలో చోటు చేసుకున్న హత్య యత్నం కేసులో పరారీలో ఉన్న నిందితుడు బొల్లం అంజి అలియాస్ ఆంజనేయులును రామకృష్ణాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. గత నెలలో సంతోష్ అనే వ్యక్తిపై కత్తులు, కర్రలతో దాడి చేసిన కేసులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురిపై కేసు నమోదు చేసి, వారిని అప్పట్లోనే రిమాండ్‌కు తరలించగా, ఈ కేసులో పరారీలో ఉన్న అంజిని బుధవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచిన అనంతరం రిమాండ్‌కు తరలించారని వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, నేరప్రవర్తన కలిగిన వారిపై నిరంతర నిఘా కొనసాగుతుందని, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రామకృష్ణాపూర్ పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రవర్తనను పోలీసులు సహించబోరని, నేరపూరిత ఆచరణల నుంచి తప్పుకోకపోతే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

ప్రైవేట్ ల్యాబ్‌లకు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ తప్పనిసరి

● జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు

ములుగు ప్రతినిధి, ఆగస్టు 06(జనంసాక్షి) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో ములుగు, వెంకటాపుర్, గోవిందరావుపేట మండలాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ల్యాబ్ టెక్నీషియన్లు మరియు ప్రైవేట్ ల్యాబ్ ల యజమాన్యం తో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారిని ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, ప్రైవేటు ల్యాబ్ లన్ని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారము రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని, లేనియెడల వారిపై క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. తప్పుడు రిపోర్టులు ఇచ్చినట్లు రుజువైతే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని, గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పరీక్షల జరిపినప్పుడు తీవ్రమైన రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీల వివరాలను, సంబంధిత మండల వైద్యాధికారులకు తెలియజేయాలని, రోగులకు అవసరం లేని పరీక్షలను చేసి ఇబ్బందులకు గురి చేయకూడదని ప్రైవేట్ ల్యాబ్ ల యజమాన్యం కు సూచించారు. అటు తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సబ్ యూనిట్ ఆఫీసర్లు మరియు ల్యాబ్ టెక్నీషియన్లు ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ల్యాబ్ టెక్నీషియన్ అందరూ రక్త పరీక్షలకు అవసరమగు రియేజెంట్ల ను మరియు ఆర్డిటి పరీక్షల సామాగ్రిని, ఈ వర్షాకాలము అయ్యేంతవరకు సరిపడు విధంగా నిల్వలను సమకూర్చుకోవాలని సూచిస్తూ, విధి నిర్వహణలో అలసత్వం వహించకూడదని, లేనియెడల వారిపై చర్యలు తీసుకోబడతాయని, జ్వరము తో బాధపడుతున్న ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి పరీక్షలు చేయాలని, గ్రామపంచాయతీ శాఖ వారిని సమన్వయపరచుకొని, గ్రామాలలో పరిశుభ్రతను క్లోరినేషన్ చేసిన నీటిని పంపిణీ చేయించి, దోమల నిర్మూలనకై యాంటీ లార్వా స్ప్రే మరియు ఫాగింగ్ చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీటక జనిత నియంత్రణ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, జిల్లా ప్రోగ్రాం అసెంబ్ అసంక్రమం అసంక్రమిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ పవన్ కుమార్, తల్లి ఆరోగ్యము మరియు పోషకాహారన జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ మధు, డాక్టర్ నిఖిల్, డాక్టర్ నాగన్వేష్, ఎమో దుర్గారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బొడ్డు ప్రసాద్,డిపిహెచ్ఎన్ శకుంతల, సబ్ యూనిట్ ఆఫీసర్స్ వెంకట్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సాంబయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ల్యాబ్ టెక్నీషియన్లు మరియు ప్రైవేట్ ల్యాబ్ ల యజమాన్యం పాల్గొన్నారు.

ప్రతి నెల అర్హులకు పెన్షన్ అందాలి

● ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు ప్రతినిధి, ఆగస్టు 06(జనంసాక్షి) : ప్రతి నెల అర్హులందరికీ పెన్షన్ అందే విధంగా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పెన్షన్ అమలుపై ఎంపీడీవో లకు, మున్సిపల్ కమిషనర్, పంచాయతీ కార్యదర్శులకు, బిల్లు కలెక్టర్లు మరియు పోస్టల్ డిపార్ట్మెంటుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పెన్షన్ కు అర్హత ఉన్న వారందరినీ ప్రతి నెల పెన్షన్ ఇప్పించే విధంగా కృషి చేయాలని అనహరులను గుర్తించి పెన్షన్ నుండి తొలగించాలని అలాగే ముఖచిత్రం ద్వారా పెన్షన్ ఇవ్వడం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా టీజీ సెర్ప్ పెన్షన్ డైరెక్టర్ గోపాల్ రావు, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ ఎం సంపత్ రావు చేయూత పెన్షన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి డిపిఓ దేవ్ రాజ్, అదనపు డిఆర్డీఓ గొట్టే శ్రీనివాస్, ములుగు మున్సిపాల్ కమిషనర్ సంపత్, టీజీ ఆన్టైన్ ప్రతినిధి రాజు, జిల్లాలోని ఎంపీడీవో లు, సెర్ప్ డిపిఎం లు, ఏపిఎం లు, సిసీలు, పంచాయతీ కార్యదర్శులు హాజరైనారు.

అడ్డు గోడ నిర్మిస్తే ఆందోళన చేస్తాం

ఖానాపూర్ ఆగస్టు 06 (జనం సాక్షి) : ఆర్టీసీ బస్టాండ్ ఇన్ గేట్ స్థలంలో అడ్డుగోడ నిర్మిస్తే ఆందోళన చేస్తామని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం బస్టాండ్ ప్రహరీ గోడ నిర్మాణం చేస్తున్న తరుణంలో స్థానికులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులతో మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ మాట్లాడారు. బస్టాండ్ కు వచ్చి పోయే ప్రయాణికులకు ఈ గోడ నిర్మాణం వల్ల ఆటంకాలు ఎదురవుతాయని గోడ నిర్మాణం ఆపివేయాలని రాకపోకలకు దారి వదిలి పెట్టాలని ఆయన అధికారులకు సూచించారు. వెంటనే స్పందించిన అధికారులు ఉన్నతాధికారులతో మాట్లాడి సర్ది చేస్తామని అంతవరకు గోడ నిర్మాణం నిలిపివేస్తామని చెప్పినట్లు ఆయన తెలిపారు. వెంటనే స్థానిక వ్యాపారులు తహసీల్దార్ సుజాత, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ లకు వినతి పత్రం సమర్పించి బస్టాండ్ ఇన్ గేట్లో నిర్మిస్తున్న అడ్డు నిర్మాణాన్ని ఆపి ప్రయాణికుల రాకపోకలకు దారి ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులు సానుకూలంగా స్పందించి ఆర్టీసీ అధికారులకు విన్నవిస్తామని తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు మోరే సుభాష్, షికారి రవీందర్, షికారి రమేష్, కట్ట రాజన్న, సుతారి శంకర్, చిన్నం శ్రీనివాస్, సంతోష్ రావు, డాక్టర్ కే హెచ్ ఖాన్, అడిదెల శరత్, నాగరాజు, తదితరులు ఉన్నారు.

ఎస్బీఐ సేవలు అభినందనీయం

● ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
● అభ్యాసన సామర్థ్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్న కలెక్టర్

ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) : ఎస్బిఐ సేవలు అభినందనీయం అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం ఆయన స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో నిర్మాణ్ ఫౌండేషన్ వారి సహకారంతో,బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బంగారు గూడ యందు బ్యాగులు, స్కూల్ కిట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివేటువంటి పేద విద్యార్థులకు సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నిర్మాణ్ సంస్థ వారి సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు త్రాగునీరు శుద్ధి చేసే వాటర్ ప్యూరిఫైయర్, ,అయిదు అల్మారాలు, 155 స్కూల్ బ్యాగులు ,155 జతల స్కూల్ షూస్ పాఠశాలకు, 2 కంప్యూటర్ లు ఒక మైక్ సెట్ ను, పాఠశాల బ్యాగులో పది నోట్బుక్కులు ఒక పెన్నుల ప్యాకెట్టు, ఒక పెన్సిల్ బాక్స్ ఒక పరీక్ష అట్ట ,ఒక లాంగ్ స్కేలు జామెంట్రీ బాక్స్, వాటర్ బాటిల్ కలవు. వీటన్నిటిని ఎస్బీఐ వారు విరాళంగా ఇచ్చారు. దీనిలో భాగంగాకలెక్టర్ 5 వ తరగతి గణిత పాఠ్యాంశం ఉపాధ్యాయుడు బోదిస్తున్నపుడు గమనించి, వర్క్ బుక్ లను పరిశీలించి సంతృప్తి చెంది కొన్ని సలహాలు ఇవ్వడం జరిగింది తెలంగాణా స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో నమోదు చేశారు. కార్యక్రమంలో రామచం ద్రరావు, రీజినల్ మేనేజర్, ఆదిలాబాద్ లీడ్ బ్యాంకు మేనేజర్ ఉత్పల్ కుమార్,, బాలకృష్ణ ,మేనేజర్ (మానవ వనరులు), విద్యాశాఖ అధికారి కార్యాలయ సెక్టర్ అధికారులు , ప్రధానోపాధ్యాయురాలు గంగాదేవి, ఉపాధ్యాయులు రాజేశ్వర్, ప్రశాంత్, సుదర్శన్ విద్యార్థిని విద్యార్థులు తల్లి తండ్రులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
07 ఆగస్టు 2025

పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

జడ్చర్ల, ఆగస్టు 6 (జనంసాక్షి) : వర్షాకాల నేపథ్యంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పాఠశాల, వసతి గృహ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని జెడ్పి సీఈవో వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ఆలూరు రోడ్డులో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలను జడ్పీ సీఈవో వెంకట్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో జరుగుతున్న శానిటేషన్, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. సిబ్బంది పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, పట్టణ వైద్యాధికారిని డాక్టర్ మనుప్రియ, కౌన్సిలర్ రమేష్, వార్డ్ ఆఫీసర్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద పిల్లలను గుర్తించి ఆధార్ నమోదుకు కృషి చేద్దాం

● **సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్**

నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6 (జనం సాక్షి) : జాతీయ న్యాయ సేవల అథారిటీ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ, హైదరాబాద్ జులై 1న జారీ చేసిన ఆదేశాల ప్రకారం నారాయపేట జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు ఆదేశంషారం లీగల్ సర్వీసెస్ సంస్థ వింధ్య నాయక్ అధ్యక్షతన జులై 7న జిల్లా సాథి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం కోర్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో జిల్లా సాథి కమిటీ మెంబెర్స్‌తో న్యాయమూర్తి మాట్లాడుతూ నారాయపేట జిల్లాలో ఉన్న నిరుపేద పిల్లలను గుర్తించి వారికి మద్దతు ఇవ్వడం ద్వారా ఆధార్ నమోదు, న్యాయ సహాయం, సంక్షేమ పథకాలకు అనుసంధానం చేయడం ద్వారా ఏ బిడ్డకూ చట్టపరమైన గుర్తింపు లేదా హక్కులు మరియు అర్హత లేకుండా ఉండకుండా చూసుకోవడం లక్ష్యంగా "సర్వే ఫర్ ఆధార్ అండ్ యాక్సెస్ టు ట్రాకింగ్ అండ్ హెూలిస్టిక్ ఇంక్లూజన్" అనే ప్రచారాన్ని జిల్లా సాథి కమిటీ మెంబెర్స్‌కి

సీనియర్ సివిల్ మరియు లీగల్ సర్వీసెస్ సంస్థ శ్రీమతి వింధ్య నాయక్ జడ్జి తెలియజేయడం జరిగింది. దానిలో భాగంగా కమిటీ ఉన్న మెంబెర్స్ కి వారి పని పాత్ర/ఫ్రేమ్ వర్క్, అనాథ పిల్లల జనన నమోదులను సేకరించడానికి జిల్లా సాథి యూనిట్ తగిన ప్రభుత్వ సంస్థలు/అధికారులు/మునిసిపల్ కార్పొరేషన్/పంచాయత్ రాజ్ సంస్థలు/ఆసుపత్రులు పాఠశాల, విద్యాసంస్థలు, అనాథ శరణాలయాలు/శిశు సంరక్షణ సంస్థలు మొదలైన వాటికి అభ్యర్థన చేసి నిరుపేద పిల్లలను గుర్తించి ఆధార్ నమోదుకై కృషి చేద్దాం అన్నారు.జిల్లా సాథి యూనిట్ ప్రచారం సకాలంలో అమలు చేయాలని ఆదేశించారు. నారాయణపేట జిల్లా సాథి యూనిట్, ప్రచారాన్ని విస్తృతం చేయడానికి తగిన పద్ధతులను ఉపయోగించడం ద్వారా ప్రింట్/ఎలక్ట్రానిక్ మరియు సోషల్ మీడియాలో సాథి ప్రచారాన్ని చేపట్టాలి.ప్రచార ప్రచారం కోసం జిల్లా సాథి యూనిట్, జిల్లా/తాలూకా జాగృతి యూనిట్‌తో సహకరించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సంస్థ వింధ్య నాయక్ ,జిల్లా బాలల సంరక్షణ నుంచి తిరుపతయ్య, ఆధార్ మౌలిక సదుపాయాలు మరియు నమోదు అమరేంద్ర కృష్ణ, జిల్లా విద్యాశాఖాధికారి .గోవిందరాజు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య సంస్థ నుంచి శైలజ ,జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి అధికారి నుంచి జయ, అనాథాశ్రమాలు లేదా పిల్లల సంరక్షణ సంస్థల ప్రతినిధులు శివలీల,శ్వేతా, సీనియర్ అడ్వొకేట్ రఘువీర్, నారాయణ, పారాలీగల్ వాలంటీర్లు జ్యోతి, ఇందిరమ్మ,కృష్ణవేణి పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్

● **కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాచలం, ఆగష్టు 6 (జనంసాక్షి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి.వేణు గోపాల్ తో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి ని రాష్ట్ర పండుగ లాగా

నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, డి సి ఓ రుక్మిణి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15, 16న రిటైల్ బీఫ్ దుకాణాలను మూసివేయండి

హైదరాబాద్, ఆగస్టు 6 (జనం సాక్షి) : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆగస్టు 15, 16, 2025 తేదీల్లో స్వాతంత్ర్య దినోత్సవం, శ్రీ కృష్ణ జన్మాష్టమి దృష్ట్యా తన పరిధిలోని అన్ని పశువుల కబేళాలు, రిటైల్ బీఫ్ దుకాణాలను మూసివేయాలని జీహెచ్ఎంసి ఆదేశాలు జారీ చేసింది. జీహెచ్ఎంసి చట్టం, 1955లోని సెక్షన్ 533(బి) కింద జారీ చేసిన నోటీసు ప్రకారం స్వాతంత్ర్య దినోత్సవం, జన్మాష్టమిల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంది. పశువుల కబేళాలు, బీఫ్ దుకాణాలను మూసివేతను అమలు చేయడంలో పురపాలక అధికారులకు పూర్తి సహకారం అందించాలని హైదరాబాద్, సైబరాబాద్ రాచకొండ పోలీసు కమిషనర్లను జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ కోరారు.

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ముందస్తు అరెస్ట్

బెజ్జంకి, ఆగస్టు 6 (జనం సాక్షి) : మండల కేంద్రంలో బుధవారం మధ్యాహ్న భోజన పథకంలో పని చేసే ఉద్యోగులు వారి జీతాలు పెంచాలని,ఇవాల్టి వారి వీధులను బహిష్కరించి ధర్నా చేయడానికి హైదరాబాద్ వెళ్లడానికి బయలుదేరగా 26 మంది ఉద్యోగులను నిలువరించి,ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఎస్సై బి సౌజన్య పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.అనంతరం జాగృతి దివాస్ సందర్భంగా కస్తూరి బాలికల విద్యాలయంలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల,ఫోన్ లో వాట్సాప్ లో టెక్ట్ మెసేజ్ లలో వచ్చే లింకులను ఓపెన్ చేసి సైబర్ నేరగాల్లో ఉచ్చు లో పడకుండా మీ తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని,సమాజంలో సైబర్ నేరాల పట్ల సోషల్ అవేర్నెస్ కలిగించడం కూడా మన బాధ్యతగా తీసుకోవాలని ఎస్సై బి సౌజన్య అన్నారు.అనంతరం నాకాబందీ కార్యక్రమం నిర్వహించి వాహనాల తనిఖీ,మైనర్లకు డ్రైవింగ్ ఇవ్వరాదని,బండి యొక్క అన్ని ద్రవ పత్రాలు బండితో ఉండాలని,హెల్మెట్ కచ్చితంగా ధరించాలని సూచనలు చేస్తూ,సరియైన వాహన ధ్రువపత్రాలు,లైసెన్సులు లేని వారికి చలానా విధించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్రావు,హెడ్ కానిస్టేబుల్లు సుధాకర్ రెడ్డి,జబ్బర్ లాల్ కానిస్టేబుళ్లు సౌజన్య,సునీల్,కిరణ్ బ్లూ కోర్టు సిబ్బంది శ్రీను,రవి హెూంగార్డు సంపదలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం హెల్త్‌కార్డులను వెంటనే అమలు చేయాలి

చేవెళ్ల, ఆగస్టు 6 (జనంసాక్షి) : ప్రభుత్వ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం హెల్త్‌కార్డులను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయుఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కె.హన్మంత్ రావు తెలిపారు. స్వభ్యత్వ అభియన్లో నమోదు భాగంగా బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించేందుకు ముందుకు సాగాలని సూచించారు. కోర్టు సూచన ప్రకారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఎపీఎస్ అమలు చేయాలని స్పష్టం చేశారు. కామన్ సర్వీస్ రూల్స్ అమలుకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. పీఆర్సీ కాలపరిమితి తీరిందని కాబట్టి వెంటనే నూతన పీఆర్సీని అమలు చేయాలని ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోట్ల కాశీరావు, గౌరవ అధ్యక్షుడు గణపురం సురధీర్, చేవెళ్ల మండల కోశాధికారి దూత కృష్ణ, అధ్యక్షప్రధాన కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్ గౌడ్, మోర లక్ష్మణ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

చంద్రుగొండ, ఆగస్టు 6 (జనం సాక్షి) : ములకలపల్లి మండలంలోని మంగపేట గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలిసి విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల మరియు ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీలకు నిర్వహిస్తున్న వైద్య సేవల గురించి తెలుసుకొని, నిల్వలో ఉన్న గుడ్లు, ఇతర ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. గర్భిణీలకు రక్తహీనత రాకుండా చూడాలని, నిర్దేశిత మెనూ ప్రకారం సేవలు అందించాలని సూచించారు. ప్రహరీ గోడ లేకపోవడం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు, పఠన సామర్థ్యం, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు

బహుకరించారు. పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించాలని, అవసరమైన బెంచీలను త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపీ, ల్యాబ్, వైద్యుల హాజరు, ఔషధ నిల్వలు తదితర విభాగాలను తనిఖీ చేశారు. అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో తాసిల్దార్ గన్యా, ప్రధానోపాధ్యాయురాలు కోటమ్మ, అంగన్వాడీ టీచర్ సుజాత, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

● **నీటి కొరత సమస్యపై పరిష్కరించాలి**

● **ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగనమోని బంగారు బాబు**

నాగర్ కర్నూల్ ఆర్సీ, ఆగస్టు 6 (జనంసాక్షి) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో పాటు కలిసి మధ్యాహ్నం భోజనం ఏబీవీపీ నాయకులు చేయడం జరిగింది. అనంతరం ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటూ ఆయన మాట్లాడుతూ, మధ్యాహ్నం భోజనం సరిగా ఉన్నప్పటికీ విద్యార్థులకు త్రాగునీరు సదుపాయం సరిగ్గా లేకపోవడంతో విద్యార్థులందరూ వారి సమస్యలు వివరించడం జరిగింది. అలాగే విద్యార్థులకు పాఠశాలలో గత మూడు నెలల నుంచి నీళ్లు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే ఈ విషయాన్ని ఏబీవీపీ నాయకులు పాఠశాల హెచ్ఎం కు ఫిర్యాదు చేసి పాఠశాలకు విద్యార్థులందరూ ఏబీవీపీ నాయకులు మండల విద్యాశాఖ అధికారి రావాలని వచ్చే సమస్యలను పరిష్కరించాలని %వీజూ% భాస్కర్ రెడ్డి ని పాఠశాలకు పిలవడం జరిగింది. అనంతరం అక్కడున్న సమస్యలను చూసి నీటి కొరతను త్వరలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తాం అక్కడ ఉన్న వాటర్ ని ఎంఈఓ తాగారు. విద్యార్థులకు

నాణ్యమైన భోజనం పెట్టిస్తాం విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడొద్దు అని విద్యార్థులకు ఏబీవీపీ నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ కుమార్, జిల్లా కేలో భారత్ కన్వీనర్ రమేష్, కళాశాల ప్రెసిడెంట్ శివ, శివ, రమేష్, ఏబీవీపీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

● **జిల్లా కలెక్టర్ సంతోష్**

గద్వాల నడిగడ్డ, ఆగస్టు 6 (జనం సాక్షి) : ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ బస్తీ దవాఖానను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యుల అటెండెన్స్, ఓపీ నమోదు, సిబ్బంది హాజరు, ప్రసవాల సంఖ్య, వ్యాక్సినేషన్, మందుల లభ్యత తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని వైద్య సేవలు జిల్లా స్థాయిలోనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎవరికైనా కర్నూల్ లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు జరిపించాలని, డెలివరీల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి ఏఎన్ఎం,ఆశా కార్యకర్త గర్భవతుల్లో ఉన్న ప్రమాదకర పరిస్థితులను ముందుగా గమనించి తగిన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల గర్భిణీలకు అవగాహన కల్పించాలన్నారు. గర్భవతులకు సుఖ ప్రసవం జరిగే వరకు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గర్భిణుల ఆంటీనెంటల్ కేర్ నమోదు ఖచ్చితంగా చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఒకవేళ గర్భిణి వేరే ప్రాంతానికి వలస వెళ్ళిన పక్షంలో, ఆ వలసకు సంబంధించిన నివేదికను సక్రమంగా తయారు చేసి,జాబితా రూపంలో అందుబాటులో

ఉంచాలన్నారు.రోగులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ,చికెన్ గునియా వంటి వ్యాధులకు అవసరమైన మందులు నిల్వ ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప, డాక్టర్ మాధుర్య, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ ఆధిపత్య దాడులను ఖండిద్దాం

● **నేడు జరిగే భారీ ర్యాలీలో కలిసికట్టుగా పాల్గొందాం**

● **ఖమ్మంలో ముస్లిం మత పెద్దల పిలుపు**

ఖమ్మం, ఆగస్టు 6 (జనంసాక్షి) : పాలస్తీనాపై ఇజ్రాయిల్ దేశం ఆధిపత్య దాడులను, హింసాకాండను ముక్తకంఠంతో ఖండించాలని ఖమ్మంలోని మస్జీద్ -ఈ- మామినార్ ప్రెసిడెంట్ హఫీజ్ మహమ్మద్ జఖీవుల్లా, ఇమామ్ ఖదీర్ జైనుల్ అబీద్ హఫీజ్ మహమ్మద్ జవాద్ పిలుపునిచ్చారు. ఇజ్రాయిల్ అరాచకవాదాన్ని యావత్ ప్రపంచ దేశాలు ఖండించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఖమ్మం లోని బీకే బజార్ మసీదులో జరిగిన మత పెద్దల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సాన్నిహిత్య సంబంధాలను మెరుగుపరుచుకోగలిగితే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అలా కాకుండా ఒక దేశంపై మరో దేశం ఉగ్రదాడిని తలపించేలా విచక్షణారహిత కాల్పులు, దాడులు, అరాచకత్వానికి తెగబడడం హేయమైన చర్యలుగా భావించాల్సి వస్తుందన్నారు. గడిచిన సంవత్సర కాలంగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ బరితెగింపు దాడులకు లక్షకు పైగా పాలస్తీనీయులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ జరుపుతున్న ఈ మారణకాండను భారతదేశంలోని ప్రతి పౌరుడు తిప్పి కొట్టాలని సూచించారు. కుల, మత, వర్గ, వర్ణాలకు అతీతంగా ఇజ్రాయిల్ ను ఖండిస్తూ పాలస్తీనాకు సానుభూతి తెలపాలని సూచించారు. ఈ క్రమంలోనే ఖమ్మం జిల్లాలోని అన్ని సంస్థలు, సంఘాలు, వర్గాలు, యూనియన్లు కుల మతాలకు అతీతంగా పాలస్తీనాకు మద్దతు తెలపడానికి ముందుకు వచ్చాయని చెప్పారు. ఇదే క్రమంలో ఖమ్మంలోని ముస్లిం మత పెద్దలు, ఇమాములు ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ పాలస్తీనాకు మద్దతు తెలుపుతూ మసీదుల్లో నమాజు చేయాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. అలాగే

ఖమ్మంలో నేడు జరిగే భారీ ప్రదర్శనలో ముస్లింలు పెద్దఎత్తున పాల్గొని పాలస్తీనాకు మద్దతుగా, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముక్తి ఇమ్రాన్, ముక్తి మహమ్మద్, మౌలానా సల్మాన్ ముక్తి, సల్మాన్ హఫీజ్ అబ్దుల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

అమరబాయిలో తాగునీటి కోసం ధర్నా..

మానపాడు, ఆగస్టు 6 (జనం సాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం.. మానపాడు మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో,మూడు నెలలుగా తాగునీటి సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తూ నీళ్లు రావడంలేదని ఆరోపించారు. నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం అవసరాలకు కూడా నీరు దొరకడం లేదని, అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేదని తెలిపారు. స్థానిక అధికారులు స్పందించకపోతే కలెక్టర్ కార్యాలయం దగ్గర త్వరలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఎవరైనా కోటీశ్వరులు కావచ్చు

జనంసాక్షి:ఆర్థిక సంక్షోభం, మార్కెట్ క్రాష్, ఇతర పెట్టుబడుల గురించి సూచనలు చేసే అమెరికా వ్యాపారవేత్త 'రాబర్ట్ కియోసాకి' తాజాగా ఎవరైనా కోటీశ్వరులు కావచ్చు అంటూ ట్వీట్ చేశారు.ఇది ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.బిట్‌కాయిన్ ఎవరినైనా ధనవంతులను చేస్తుంది. ఎలాంటి గందరగోళం లేదు, ఒత్తిడి లేదు. దాన్ని (బిట్‌కాయిన్) సెట్ చేసి మర్చిపో. నువ్వు ధనవంతుడైపోతావని అంటారు కియోసాకి. బిట్‌కాయిన్‌తో కోటీశ్వరులుగా మారడం చాలా సులభం అని మీరు చెబితే.. ఇన్ని లక్షల మంది పేదలు ఎందుకు ఉన్నారు? అనే ప్రశ్నకు.. నేనే దానికి ఉదాహరణ అంటూ రాబర్ట్ కియోసాకి పేర్కొన్నారు.నేను (రాబర్ట్ కియోసాకి) నా మొదటి మిలియన్ సంపాదించడానికి చాలా కష్టపడ్డాను. నిద్రలేని రాత్రులు గడిపాను. చాలా రిస్క్ తీసుకున్నాను, చాలా సమయం పట్టింది. మొదటి మిలియన్ సంపాదించినా తరువాత.. బిట్‌కాయిన్ గురించి కొంత అధ్యయనం చేసి, అందులో కొంత పెట్టుబడి పెట్టి మర్చిపోయాను. అదే మిలియన్ డాలర్లకు చేరింది. ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండానే మిలియన్స్ సంపాదిస్తున్నాను, మీకు కూడా అదే అదృష్టం కలగాలని కోరుకుంటున్నాను. అయితే జాగ్రత్తగా ఉండాలని అని రాబర్ట్ కియోసాకి పేర్కొన్నారు.

రెండోరోజూ నష్టాలే..

ఒడిదొడుకుల్లో దేశీయ స్టాక్ మార్కెట్‌లు



జనంసాక్షి:దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండోరోజూ నష్టాల్లో ముగిశాయి. ఆర్‌బీఐ ఈసారి కీలక రేట్లను స్థిరంగా ఉంచడం ప్రభావం చూపింది. ఆర్‌బీఐ నిర్ణయం మార్కెట్ అంచనాలకు అనుగుణంగానే ఉన్నప్పటికీ.. రేట్ సెన్సిటివ్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. మరోవైపు ట్రంప్ టారిఫ్‌ల హెచ్చరికలూ సూచీలను ప్రభావితం చేశాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందు రాబోయే 24 గంటల్లో భారత్‌పై టారిఫ్‌లు విధిస్తానని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఫార్మా, సెమీకండక్టర్ పరిశ్రమపైనా సుంకాలు వేస్తానని ప్రకటించారు. దీంతో మదుపర్లు అప్రమత్తత పాటించారు.సెన్సెక్స్ ఉదయం 80,694.98 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,710.25) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీ.. చివరికి 166.26 పాయింట్ల నష్టంతో 80,543.99 వద్ద ముగిసింది. నిఫ్టీ 75.35 పాయింట్ల నష్టంతో 24,600 స్థాయిని కోల్పోయి 24,574.20 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.73గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టపోయాయి. ఏషియన్ పెయింట్స్, బీఈఎల్, ట్రెంట్, అదానీ పోర్ట్స్, ఎస్‌బీఐ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.69 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3419 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

కెమరా ఫోకస్ పెట్టు... సినిమా మజా పట్టు!

మనం కొన్ని నగరాలను సందర్శించినప్పుడు.. అక్కడ రోడ్డుపక్కన గోడలపైన లేదా కొన్ని హోటల్‌లో ఆకర్షణీయమైన చిత్రాలు కనిపిస్తాయి. అవి చూడగానే ఆకట్టుకునే విధంగా ఉంటాయి.అంతగా ఆకట్టుకునే చిత్రాలు మాట్లాడితే?, వచ్చే అనుభూతి మాటల్లో చెప్పలేము. ఈ ఆలోచనకే న్యూజెర్సీలోని ఫ్రాంక్లిన్ పార్క్‌లోని ఒక రెస్టారెంట్ కార్యరూపం దాల్చింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.వీడియోలో గమనించినట్లయితే.. రెస్టారెంట్‌కు విచ్చేసిన కస్టమర్లు గోడలపై ఉన్న చిత్రాలను మొబైల్ ఫోన్ కెమెరా ద్వారా చూస్తుంటే, కొన్ని బొమ్మలు డైలాగ్స్ చెబుతున్నాయి, మరికొన్ని డ్యాన్స్ వేస్తున్నాయి. ఇవన్నీ కస్టమర్లను మరో ప్రపంచంలోకి తీసుకెళ్తున్నాయి. భారతీయ వంటకాలను ఆస్వాదిస్తూ.. ఇండియన్ సినిమా డైలాగ్స్ కూడా వినవచ్చు.

ఒబెన్ ఎలక్ట్రిక్ కొత్త బైక్

175 కిమీ రేంజ్

బెంగళూరు: ఒబెన్ ఎలక్ట్రిక్ సంస్థ మోటార్ సైకిల్ విభాగంలో 'రోర్ ఈజెడ్ సిగ్మా' పేరుతో కొత్త మోడల్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది.ఈ ఎలక్ట్రిక్ మోటార్ బైక్ రెండు వేరియంట్లలో లభిస్తుంది. 3.4 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ సామర్థ్యం ఉన్న వేరియంట్ ధర రూ.1.27 లక్షలు, 4.4 కేడబ్ల్యూహెచ్ సామర్థ్యం ఉన్న వేరియంట్ ధర రూ.1.37 లక్షలుగా ఉంది.కంపెనీ ఈ బైక్ కోసం బుకింగ్స్ స్వీకరించడం ప్రారభించింది. రూ.2,999 టోకెన్ అమౌంట్‌ను చెల్లించి, బుక్ చేసుకోవచ్చు. డెలివరీలు ఆగస్టు 15 నుంచి మొదలవుతాయి. బ్రాండ్ అభివృద్ధి చేసిన ఎల్ఎఫ్‌పీ బ్యాటరీ టెక్నాలజీను ఇందులో ఉపయోగించారు. ఒకసారి పూర్తి చార్జింగ్‌తో 175 కిమీ వరకు ప్రయా ణించవచ్చు. 3.3 సెకన్లలో 0 నుంచి 40 కి.మీ.ల వేగాన్ని అందుకుంటుంది. రెండు వేరియంట్‌ల టాప్ స్పీడ్ 95 కిలోమీటర్లు. గంటన్నరలో 80% వరకు చార్జ్ అవుతుంది.

ప్లాట్ల వేలం.. రూ.100 కోట్ల ఆదాయం

హైదరాబాద్: రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ బహిరంగ వేలం ద్వారా చేపట్టిన ఓపెన్ ప్లాట్ల విక్రయాలకు అనూహ్య స్పందన లభిస్తోంది. గత రెండు రోజులుగా నగరంలోని పలు ప్రాంతాల్లో ఓపెన్ ప్లాట్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.మంగళవారం మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలోని బహదూర్ పల్లి ప్రాంతంలోని 68 ప్లాట్లకు సంబంధించిన బహిరంగ వేలం ప్రక్రియ చేపట్టారు.వేలం నిర్వహించిన 50 ప్లాట్ల విక్రయానికి సంబంధించి దాదాపు రూ.100 కోట్ల మేర ఆదాయం వచ్చిందని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం తెలిపారు. అవుటర్ రింగ్ రోడ్డుకు అతి సమీపంలోని ఈ భూములను కొనుగోలు చేయడానికి సుమారు 119 మంది బిడ్డర్‌లు పాల్గొన్నారు.200- 1000 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్లలో, కార్నర్ ప్లాట్‌కు రూ 30 వేలు, ఇతర ప్లాట్లకు రూ.27 వేలు ఆఫ్ సెట్ ధరగా నిర్ణయించారు. ఒక్కో ప్లాట్ కోసం దాదాపు 30 మంది వరకు పోటీ పడ్డారు. కార్నర్ ప్లాట్లకు మంచి డిమాండ్ రేటు పలికింది. రాత్రి 8 గంటల వరకు నిర్వహించిన 50 ప్లాట్లకు సంబంధించిన వేలంలో గరిష్టంగా చదరపు గజానికి రూ. 46,500 ధర పలికింది.



భారతదేశవ్యాప్తంగా సమగ్ర బీమా సొల్యూషన్స్

ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుతో చేతులు కలిపిన ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్

హైదరాబాద్ (జనంసాక్షి):భారతదేశపు అత్యంత విశ్వసనీయ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, దేశీయంగా అతి పెద్ద స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ అయిన ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుతో వ్యూహాత్మక కార్పొరేట్ ఏజెన్సీ భాగస్వామ్యం కుదుర్చుకుంది. '2047 నాటికి అందరికీ బీమా' కల్పించాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా, భారతదేశవ్యాప్తంగా అంతగా సేవలందని వర్గాలు, వర్ధమాన మార్కెట్లలోని వారికి ఆర్థిక భద్రతను అందించేలా, దేశవ్యాప్తంగా బీమా సొల్యూషన్స్‌ను సమగ్రంగా అందుబాటులోకి తేవాలనేది ఈ భాగస్వామ్య లక్ష్యం. ఎస్‌బీఐ లైఫ్ ఈవీపీ, చీఫ్ ఆఫ్ ఇనిస్టిట్యూషనల్ అలయెన్సెస్ గిరీష్ ధంపితో పాటు రెండు సంస్థలకు చెందిన ప్రముఖుల సమక్షంలో ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ హెడ్ ఆఫ్ బ్యాంకెష్యూరెన్స్, క్రాస్ సేల్స్ దిలీప్ కె. విద్యార్థి, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ రీజనల్ డైరెక్టర్ (ముంబై మెట్రో) అశ్విని కుమార్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఎస్‌బీఐ లైఫ్‌కి చెందిన ప్రొటెక్షన్, సేవింగ్స్, ఇన్వెస్ట్‌మెంట్స్, చైల్డ్, మనీ బ్యాక్, రిటైర్మెంట్ సహా జీవిత బీమా పథకాలను 21 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాల్లోని తమ 2,505 బ్యాంకింగ్ టచ్‌పాయింట్ల పటిష్ట నెట్‌వర్క్ ద్వారా ఏయూ ఎస్ఎఫ్‌బీ విక్రయిస్తుంది. ఏకీకృత బ్యాంకింగ్, బీమా అనుభూతిని అందించడం ద్వారా కస్టమర్ల విస్తృత ప్రొటెక్షన్, దీర్ఘకాలిక ఆర్థిక ప్లానింగ్ అవసరాలను తీర్చేందుకు ఇది దోహదపడుతుంది. బీమా విస్తృతిని పెంచడంలో, విశ్వసనీయమైన ప్రొటెక్షన్ సాధనాలను అందించడంలోనూ అపార అనుభవం గల ఎస్‌బీఐ లైఫ్ సంస్థ, ఏయూ ఎస్ఎఫ్‌బీతో జట్టు కట్టడమనేది గ్రామీణ, సెమీ-అర్బన్ మార్కెట్లలో బీమా సాధనాలను మరింతగా అందుబాటులోకి తెచ్చేందుకు తోడ్పడనుంది. ఏయూ డిజిటల్ ప్లాట్‌ఫాంలు, కస్టమర్ ఎంగేజ్‌మెంట్ మాధ్యమాల ద్వారా బీమా కొనుగోలు ప్రక్రియను సరళతరంగా, పారదర్శకంగా అందించేందుకు ఇది ఉపయోగపడుతుంది. "ఆర్థిక భద్రతనేది ప్రాథమిక హక్కు అని ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ విశ్వసిస్తుంది. ప్రతి ఇంటికి, ముఖ్యంగా గ్రామీణ భారతదేశంలో అంతగా సేవలందని ప్రాంతాల్లోని వారి అవసరాలకు అనుగుణంగా ఉండే, విశ్వసనీయమైన బీమా సొల్యూషన్స్‌ను అందుబాటులోకి తేవాలనేది మా ఉమ్మడి లక్ష్యం. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌తో భాగస్వామ్యం దీన్నే పునరుద్ఘాటిస్తుంది. ఇరు సంస్థల బలాలను మేళవించడం ద్వారా సిసలైన ఆర్థిక సమ్మిళితత్వ సాధనకు తోడ్పడుతూ, కోట్ల మందికి మెరుగైన భవిష్యత్తును అందించాలనేది మా లక్ష్యం" అని ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, డిప్యూటీ సీఈవో ఉత్తమ్ టిబ్రెవాల్ తెలిపారు. "భారతదేశవ్యాప్తంగా బీమాను మరింతగా అందుబాటులోకి తెచ్చేందుకు ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో భాగస్వామ్యం తోడ్పడుతుంది. కుటుంబాల ఆర్థిక భవిష్యత్తుకు భద్రత కల్పించడం ద్వారా వ్యక్తులకు స్వేచ్ఛను కల్పించేందుకు ఎస్‌బీఐ లైఫ్ కట్టుబడి ఉంది. ఒక్కొక్క కుటుంబానికి బీమా భద్రతను అందుబాటులోకి తీసుకొస్తూ '2047 నాటికి అందరికీ బీమా' కల్పించాలన్న ఉమ్మడి లక్ష్య సాకారానికి, గ్రామీణ ప్రాంతాలు, కమ్యూనిటీల్లో పటిష్టమైన కార్యకలాపాలున్న ఏయూతో భాగస్వామ్యం తోడ్పడగలదు" అని ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రెసిడెంట్ (బిజినెస్ స్ట్రాటెజీ) అభిజిత్ గులానికర్ తెలిపారు.

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 4.35	₹ 4.37

బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

₹ 93,800 (22 క్యారెట్లు)	₹ 1,02,330 (24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,26,000

త్వరలో యూఎస్ కొత్త వీసా బాండ్ పైలట్ ప్రోగ్రామ్

జనంసాక్షి:యునైటెడ్ స్టేట్స్ నిర్దిష్ట దేశాల నుంచి కొంతమంది వీసా దరఖాస్తుదారులకు 12 నెలల వీసా బాండ్ పైలట్ కార్యక్రమాన్ని అమలు చేయాలని చూస్తుంది. వీసాపై యూఎస్ వచ్చి వ్యవస్థలోని నిబంధనలు ఉపయోగించుకుంటూ, ఏదో కారణాలతో అక్కడే తిష్టవేస్తున్న వారి సంఖ్య(ఓవర్ స్టే) పెరుగుతోంది.ఇది అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులకు ఆందో ళన కలిగిస్తోంది. దీన్ని కట్టడి చేసేందుకు ఆగస్టు 20, 202 5న ఈ ప్రోగ్రామ్‌ను అమల్లోకి తేనున్నారు. దీని ప్రకారం. .నిర్దిష్ట దేశాలకు చెందిన బీ-1 (వ్యాపారం), బీ-2 (పర్యా టక) వీసా దరఖాస్తుదారులు రిఫండబుల్ బాండ్ సమర్పించా ల్సి ఉంటుంది. దరఖాస్తుదారుడు పుట్టిన దేశాన్ని బట్టి ఈ బాండ్ కోసం 5,000 డాలర్ల నుంచి 15,000 డాలర్ల వరకు చెల్లించాలి. పెరుగుతున్న వలసలు, జాతీయ భద్రతపై ప్రమాదాన్ని గుర్తించి వీసా నిబంధనల్లో ఈ మేరకు మార్పులు చేశారు.ఈ నిర్ణయం వల్ల ప్రభావితమయ్యే దేశాలు ఈ 12-నెలల వీసా బాండ్ పరిధిలోకి వచ్చే దేశాల వివరాలను ప్రాథమికంగా అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది.

1. మలావి: ఈ దేశంలోని వారు బీ-1, బీ-2 కింద యూఎస్ వెళ్లాలంటే 15,000 డాలర్ల వరకు బాండ్ తీసుకోవాలి.2. జాంబియా: 15,000 డాలర్ల వరకు బాండ్ అవసరం.

అమెరికా కొత్త వీసా ప్రోగ్రామ్ పరిధిలో ప్రస్తుతానికి భారత్ ఈ జాబితాలో లేదు. ఏదేమైనా ఈ ప్రోగ్రామ్‌లోని అంశాలను పరిగణించి క్రమంగా ఈ విధానాన్ని ఇతర దేశాలకు విస్తరించే అవకాశం ఉన్నట్లు యూఎస్ అధికారులు సూచించారు.

ఈ బాండ్ ఎలా పని చేస్తుంది?

వీసా ఓవర్ స్టే(అధిక కాలంపాటు యూఎస్‌లో నివసించడం)ను నిరోధించడానికి, ప్రయాణికులు వారి వీసా నిబంధనలకు కట్టుబడి ఉండేందుకు ఈ బాండ్ వ్యవస్థను రూపొందించారు. దీనికి సంబంధించిన కొన్ని విషయాలు కింద తెలుసుకుందాం.వీసా అప్రూవల్ తర్వాతే బాండ్ అవసరం అవుతుంది. దరఖాస్తుదారులు యూఎస్ ట్రెజరీ ప్లాట్‌ఫామ్ ద్వారా బాండ్ చెల్లింపులు చేయాలి.దరఖాస్తుదారులు తమ పుట్టిన దేశాన్ని బట్టి 5,000 డాలర్ల నుంచి 15,000 డాలర్ల వరకు చెల్లించాల్సి ఉంటుంది.వీసా నిబంధనలు పాటిస్తూ, వీసా గడువు ముగియకముందే అమెరికాను వీడే ప్రయాణికులకు బాండ్ పూర్తి రీఫండ్ లభిస్తుంది.వీసా హోల్డర్ తమ వీసా నిబంధనలను ఉల్లంఘించినట్లయితే (అనధికార ఉద్యోగం లేదా వారి వీసా పరిధినిదాటి కార్యకలాపాలు సాగిస్తే) బాండ్ జప్తు చేసుకుంటారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రయాణికులు నిర్దేశిత విమానాశ్రయాల ద్వారానే యూఎస్‌లోకి ప్రయాణం సాగించాలి.బోస్టన్ లోగాన్ అంతర్జాతీయ విమానాశ్రయం (బీఓఎస్).న్యూయార్క్ లోని జాన్ ఎఫ్ కెన్నడీ అంతర్జాతీయ విమానాశ్రయం (జేఎఫ్‌కే).వాషింగ్టన్ అంతర్జాతీయ విమానాశ్రయం (ఐఏడీ).ఇతర దేశాలతో పోలిస్తే భారతీయులు పరిమితంగానే 'ఓవర్ స్టే రేట్లు' కలిగి ఉన్నారని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) గుర్తించింది. బాండ్ అవసరాలకు సంబంధించి భవిష్యత్తు నిర్ణయాలను ఈ డేటా ప్రభావితం చేస్తుంది.ఈ కార్యక్రమం పైలట్ పీరియడ్‌లో భారతదేశాన్ని చేర్చలేదు. అయితే ఇది శాశ్వతం మాత్రం కాదు. భారతీయ బీ -1 / బీ -2 దరఖాస్తుదారులు త్వరలో బాండ్ చెల్లించాలని కూడా ప్రకటించే అవకాశాలు లేకపోలేదని గుర్తుంచుకోవాలి.వీసాపై యూఎస్ వచ్చి వ్యవస్థలోని ఏదో కారణాలతో అక్కడే తిష్టవేస్తున్న వారి సంఖ్య(ఓవర్ స్టే) పెరుగుతోంది. ఇది అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులకు ఆందోళన కలిగిస్తోంది. 2023లో యూఎస్‌లోకి వచ్చి అక్కడే నిలిచిపోతున్న వారి సంఖ్యలో గణనీయమైన పెరుగుదల నమోదైంది. చాలా ఓవర్ స్టేలు హానికరం కానప్పటికీ, కొన్ని భద్రతా ప్రమాదాన్ని కలిగిస్తాయి. వాటిని ట్రాక్ చేయడం కష్టం. సందర్శకులు, ఇతరులు సకాలంలో దేశం వదిలి వెళ్లేలా చర్యలు తీసుకోవడం ద్వారా ఈ ప్రమాదాలను తగ్గించవచ్చని ఈ బాండ్ ప్రోగ్రామ్‌ను తీసుకొచ్చారు. బాండ్ రీఫండబుల్.. సందర్శకులకు వీసా నిబంధనలను పాటించేలా చేస్తుంది.

ఆ ఏనుగుకు అక్కడే అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం

అనంత్ అంబానీ నిర్వహిస్తున్న వన్యప్రాణి సంరక్షణ, పునరావాస కేంద్రం వంతారాలో సంరక్షిస్తున్న మాధురి అనే ఏనుగును తిరిగి కొల్హాపూర్‌కు తరలించే ప్రయత్నాలకు తాము పూర్తిగా సహకరిస్తామని గుజరాత్‌ని జంతు సంరక్షణ కేంద్రం వంతారా తెలిపింది.కోర్టు ఆదేశాల మేరకే ఆ ఏనుగును వంతారాకు తీసుకొచ్చామని, ఇందులో తమ ప్రమేయమేమీ లేదని వంతారా మరోసారి స్పష్టం చేసింది.పీపుల్ ఫర్ ది ఎథికల్ ట్రీట్ మెంట్ ఆఫ్ యానిమల్స్ (పెటా) పిటిషన్ ఆధారంగా బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు గత నెలలో మాధురి ఏనుగును కొల్హాపూర్ లోని నందిని మఠం నుంచి జామ్ నగర్ లోని వంతరా కేంద్రానికి తరలించారు. స్థానికులు మాధురి ఏనుగును పవిత్రంగా భావించే కొల్హాపూర్ లో ఈ నిర్ణయంపై నిరసనలు వెల్లువెత్తాయి. అనంతరం హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. దీంతో ఈ అంశంపై మహారాష్ట్ర ప్రభుత్వం మరోసారి అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తుందని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తాజాగా చెప్పారు. దీనిపై స్పందించిన వంతరా ఒక ప్రకటన విడుదల చేసింది.మాధురిని కొల్హాపూర్ కు తిరిగి రప్పించాలని కోరుతూ జైన మఠం, మహారాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వంతరా పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపింది. సుప్రీం కోర్టు అనుమతికి లోబడి మాధురి ఏనుగును సురక్షితంగా, గౌర వప్రదంగా తిరిగి కొల్హాపూర్‌కు తరలించడానికి పూర్తి సాంకేతిక, పశువైద్య సహాయాన్ని అందిస్తుందని పే ర్కొంది. అంతేకాకుండా దీర్ఘకాలిక పరిష్కారంగా కొల్హాపూర్ లో మాధురి కోసం శాటిలైట్ పునరావాస కేంద్రాన్ని ఏర్పాటును వంతరా ప్రతిపాదించింది. మఠం, మహారాష్ట్ర ప్రభుత్వం, జంతు సంక్షేమ నిపుణుల సహకారంతో ఈ కొత్త సదుపాయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపింది. మఠం అధిపతి, రాష్ట్ర అధికారులతో చర్చించి భూమిని ఎంపిక చేస్తామని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు తమ బృందం సిద్ధంగా ఉందని వంతరా తెలిసింది.

ప్రతిపాదిత కేంద్రంలో కల్పించే సౌకర్యాలు

హైడ్రోథెరపీ పాండ్, స్విమ్మింగ్ ప్రాంతంలేజర్ థెరపీ గదులు, పునరావాస ప్రదేశాలు.
నైట్ షెల్టర్, గొలుసులు లేని భారీ బయలు ప్రదేశం సహజ ప్రవర్తన, ఆట కోసం ఇసుక గుంట
24/ 7 సంరక్షణ కోసం పూర్తిస్థాయి సౌకర్యాలతో పశు వైద్యశాల.కీళ్ల నొప్పులు,పాదాల కుళ్లడం వంటి వాటి నుంచి ఉపశమనం, విశ్రాంతి కోసం మృదువైన రబ్బరు ఫ్లోర్లు, ఇసుక దిబ్బలు

ప్రధాని మోడీ చైనా పర్యటన ఖరారు

ప్రభుత్వ కార్యాలయాలు సీసీఎస్ ప్రాజెక్టు కింద నిర్మితమయ్యే నూతన భవనాల్లోకి క్రమంగా మారిపోతాయి. అన్ని కార్యాలయాలు కొత్త భవనాల్లోకి మారిన తర్వాత పాత భవనాల కూల్చివేతకు టెండర్లు పిలువనున్నట్లు సమాచారం.

రాహుల్ గాంధీకి ఊరట

రాహుల్ గాంధీ కోర్టుకు హాజరవుతున్న నేపథ్యంలో కోర్టు చుట్టూ భద్రతను పెంచారు. శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని స్థానిక యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు చేసింది. రాంచీ నుంచి చాయిబాసాకు రాహుల్ హెలికాప్టర్‌లో వచ్చారు. ఇందుకోసం టాటా కాలేజీ గ్రౌండ్స్‌లో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు రాహుల్ మంగళవారంనాడు రాష్ట్రానికి వచ్చారు. రాహుల్ గాంధీ 2018లో జరిగిన ఒక ర్యాలీలో అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి పరువునష్టం కేసు వేశారు. జూన్ 26న ప్రత్యేక కోర్టు ముందు రాహుల్ హాజరు కావాల్సి ఉండగా ఆయన తరపు న్యాయవాది తన క్లయింట్ ఆరోజు హాజరుకాలేరని, ఆగస్టు 6వ తేదీని హాజరయ్యేందుకు వీలు కల్పించాలని కోర్టును కోరారు.

వైరస్‌పై చైనాలో కొత్త యుద్ధం

జనంసాక్షి:చైనాలోని దక్షిణ ప్రాంతంలోని గ్వాంగ్‌డాంగ్‌లో ప్రావిన్స్ ఫోషన్ నగరంలో ప్రభుత్వం వైరస్‌పై యుద్ధం ప్రకటించింది. ఇందుకోసం కొవిడ్ తరహాలో ఆంక్షలను అమల్లోకి తీసుకొచ్చింది.ఇక్కడ నెల వ్యవధిలో 7,000 గన్యా కేసులు నమోదయ్యాయి. గత 20 ఏళ్లలో చైనాలో ఇంత తీవ్రస్థాయిలో రావడం ఇదే తొలిసారి. 2008లో ఈ స్థాయిలో వైరస్ వ్యాపించింది.దీంతో సైన్యాన్ని రంగంలోకి దింపి.. రక్షణచర్యలు చేపట్టింది. వీధులను ఫాగింగ్‌తో పూర్తిగా డిస్ ఇన్‌ఫెక్ట్ చేస్తోంది. దోమలు పెరిగే ప్రదేశాలను గుర్తించేందుకు ప్రత్యేక డ్రోన్లను ప్రయోగిస్తోంది. ఇక పరిశోధకులు భారీ ఎలిఫెంట్ దోమలను కూడా రంగంలోకి దించారు. వీటితోపాటు దోమలను తినే ప్రత్యేక రకమైన 5,000 చేపలను కాల్వల్లోకి వదిలారు. వీటి అసలు పేరు 'టెక్సోరెంకైటిస్'. 'ఎలిఫెంట్ మస్కిటో' అని కూడా అంటారు. ప్రపంచంలోకెల్లా అతిపెద్ద దోమ జాతి ఇదే. అమెరికా, ఆస్ట్రేలియా, ఆసియా దేశాల్లో ఎక్కువగా జీవిస్తుంటాయి. వీటిల్లో దాదాపు 90 రకాలు ఉన్నాయి.వీటికి ప్రధానంగా అడవులే ఆవాసం. 18 మిల్లీమీటర్ల నుంచి 24 మిల్లీమీటర్ల వరకు పెరుగుతాయి. వీటిలో చాలారకాల వల్ల మనుషులకు ప్రమాదం లేదు. సాధారణంగా ఆడదోమలు మన రక్తాన్ని తాగుతాయి. కానీ చాలారకాల ఎలిఫెంట్ మస్కిటోలు ఆడవైనా సరే మొక్కలు, చెట్ల రసాలను పీల్చే బతుకుతాయి. వీటికి కార్బోహైడ్రేట్స్ ఉన్న ఆహారం అవసరం. రాత్రి వేళల్లో పడుకొంటాయి. వీటి ఆడదోమలు నీటి ఉపరితలం మీద గుడ్లు పెడతాయి. సాధారణ దోమలు కూడా ఇలాంటి ప్రదేశాల్లోనే సంతానోత్పత్తి చేస్తాయి. ఎలిఫెంట్ మస్కిటోల గుడ్ల నుంచి కేవలం 40 నుంచి 60 గంటల్లోనే లార్వాలు బయటకు వస్తాయి. అవి సమీపంలోని సాధారణ దోమల గుడ్లు తిని పెరుగుతాయి. ఒక్క లార్వా కనీసం 100 దోమల గుడ్లను తింటుంది. దీంతో ఇతర దోమల సంతానం పెరగదు.ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా 2,40,000 గన్యా కేసులు నమోదు కాగా.. వీటిల్లో 90 మరణాలు సంభవించినట్లు యూరోపియన్ సెంటర్ ఫర్ డిసీజ్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దక్షిణ అమెరికా దేశాల్లో అత్యధికంగా వ్యాపించింది.

చెబితే రాసే యంత్రం..

సరికొత్త టెక్నాలజీ

జనంసాక్షి:టెక్నాలజీ పెరుగుతోంది, కొత్త ఉత్పత్తులు పుట్టుకొస్తున్నాయి. ఇందులో భాగంగానే కేరళకు చెందిన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ ఒకరు 'టాక్ టు రైట్' అనే ఏఐ డివైజ్ రూపొందించారు.దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో చూసేద్దాం..లింక్డ్‌ఇన్ పోస్ట్‌లో, అజయ్ హెచ్ అనే విద్యార్థి.. ఈ పరికరం బేస్డ్ వాయిస్-టు-పెన్ సిస్టమ్ అని, ఇది పెన్ ప్లాటర్‌ని ఉపయో గించి మనం మాట్లాడే పదాలను చేతితో రాసిన టెక్స్ట్‌గా మారుస్తుందని వెల్లడిం చారు. ఈ పరికరాన్ని రాస్బెర్రీ పై, ఆర్డునో పైథాన్‌లతో రూపొందించారని వెల్లడించారు. దీనిని ఎంటే కేరళం ఎక్స్‌పో 2025లో ఆవిష్కరించారు. లింక్డ్‌ఇన్ పోస్ట్‌లో షేర్ చేసిన వీడియోలో గమనించినట్లయితే.. అక్కడ అమర్చిన టాక్ టు రైట్ పరికరం మైక్‌లో అజయ్ మాట్లాడుతూ 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్' అని చెబుతాడు. ఆ యంత్రం కాగితంపై ఆ ఎలాంటి తప్పులు లేకుండా రాస్తుంది. ఇది వైకల్యం ఉన్న వ్యక్తులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**ఉత్తరాఖండ్‌లో మెరుపు వరదలు, క్లౌడ్ బరస్ట్‌ల వేళ కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం ఆచూకీ గల్లంతైంది. వీరిలో 20 మంది మహారాష్ట్రలో స్థిరపడిన వారు కాగా.. మిగిలిన 8 మంది కేరళలోని వివిధ జిల్లాలకు చెందినవారిగా గుర్తించారు.ఈ బృందంలోని ఓ జంట బంధువు మీడియాతో మాట్లాడుతూ వారితో మాట్లాడి ఒక రోజు గడిచిందన్నారు. తాము మాట్లాడినప్పుడు "ఉత్తరకాశీ నుంచి ఉదయం గంగోత్రికి బయల్దేరినట్లు వెల్లడించారు. వారి మార్గంలో క

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
7 ఆగస్టు 2025

పెన్షన్ తీసుకునేవారికి
ముఖమే గుర్తింపు

- వృద్ధులకు తొలగిపోనున్న వేలిముద్రల భారం
- యాప్ ద్వారా సేవలు..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 5 (జనంసాక్షి) :
పెన్షన్ తీసుకోవాలంటే గతంలో వేలు ముద్రలు వేయాల్సి ఉంటుంది. కానీ వృద్ధుల చేతి వేళ్ళు ఇప్పుడు సహకరించడం లేదు...రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన యాప్ ద్వారా ఫేస్ స్కాన్ విధానం వృద్ధుల జీవితాల్లో కొత్త ఆశలు చిగురుస్తున్నాయి.గతంలో లాగా బయోమెట్రిక్ వేదికలు చుట్టు తిరిగే రోజులు పోయాయి.పెన్షన్ తీసుకునేవారు మొబైల్ ఫోన్ కెమెరా ముందు తమ ముఖం చూపిస్తే చాలు పింఛన్ డబ్బులు వృద్ధుల చేతుల్లోకి వస్తున్నాయి. ఈ నెల నుంచే ఈ వ్యవస్థ అమల్లోకి వచ్చింది. వృద్ధుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఫేస్ యాప్ ను తీసుకురావడంతో గతంలో మృతి చెందిన వారిపై కూడా పెన్షన్ తీసుకున్న అక్రమార్కులకు అడ్డుకట్ట పడనుంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక యాపు ద్వారా పెన్షన్ దారుల ముఖాన్ని స్కాన్ చేసి వారి వివరాలను ధ్రువీకరించుకున్న పిదప వారికి పెన్షన్లు అందజేస్తున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయింది. ముద్దల వేలిముద్రలు రాని వారికోసం ముఖం స్కాన్ చేయడంతో వృద్ధులకు, వికలాంగులకు,ఒంటరి మహిళలకు దీని ద్వారా పెన్షన్ పంపిణీ చేస్తున్నారు. గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యదర్శులు,బిల్ కలెక్టర్లు, పోస్ట్ ఆఫీస్ ద్వారా పోస్ట్ మాస్టర్లు ఈ ప్రత్యేక యాప్ ద్వారా పెన్షన్ పంపిణీ చేస్తున్నారు. ఈ యాప్ లో ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు.

కల్తీ మద్యం గుట్టు రట్టు

- బ్రాండెడ్ మద్యం సీసాల్లో చీప్ లిక్కర్
- గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జనంసాక్షి) :
బ్రాండెడ్ మద్యం సీసాల్లో చీప్ లిక్కర్ నింపుతూ గుట్టు చప్పుడు కాకుండా అమ్ముతున్న విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను మంగళవారం రాత్రి వేములవాడ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు.బుధవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ రాజశేఖర్ రావు మాట్లాడుతూ వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన తునికి కార్తీక్ అనే యువకుడు బ్లాక్ అండ్ వైట్,విలియమ్స్ సన్స్,బ్లాక్ డాగ్,రెడ్ లేబుల్,సిగ్నేచర్ వంటి బ్రాండెడ్ కంపెనీలకు చెందిన ఖాళీ మద్యం సీసాలను సేకరించి వాటిలో చీప్ లిక్కర్ మద్యాన్ని నింపి స్థానికంగా అమ్మకాలు జరుపుతున్నాడు. ఎక్సైజ్ వారికి వచ్చిన సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం కార్తీక్ ఇంటికి వెళ్లి తనిఖీలు నిర్వహించగా అక్కడ ఖాళీ నీళ్ల సీసాలలో నింపిన మద్యంతో పాటు బ్రాండెడ్ సీసాల్లో నింపిన మద్యం లభించిందన్నారు. కార్తీక్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా వేములవాడకు చెందిన దామరపల్లి సంతోష్ అనే మరో యువకుడి సాయంతో గత 6 నెలలుగా ఈ కల్తీ మద్యం దందా నిర్వహిస్తున్నట్లు ఒప్పుకున్నాడన్నారు. ఇరువురిని అదుపులోకి తీసుకొని కార్తీక్ వద్ద నుండి 9 రెండు లీటర్ల వాటర్ బాటిల్స్, 9 ఒక లీటర్ వాటర్ బాటిల్స్, 3సిగ్నేచర్ బాటిల్స్ లోని మద్యాన్ని, అట్లాగే సంతోష్ వద్ద నుండి 750 మిల్లీ

లీటర్ల పరిణామంతో కూడిన 3 సిగ్నేచర్ బాటిల్స్, 3 విలియమ్స్ బాటిల్స్ తో పాటు ఐబి,ఆర్సి రెడ్, రాయల్ గ్రీన్ బాటిల్స్ ఒక్కొక్కటి, అర్ధ లీటర్ ఆర్సి రెడ్ బాటిల్ ఒక్కటి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ 50 వేల వరకు ఉంటుందని గత 6 నెలలుగా వీరు సుమారు రూ 2 లక్షల వరకు వ్యాపార లావాదేవీలు కొనసాగించినట్లు ప్రాథమిక అంచనా వేసినట్లు ఆయన తెలిపారు. ఇద్దరిని కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు సీ.ఐ తెలిపారు. తునికి కార్తీక్ అనే యువకుడిది ఈనెల 13న వివాహం జరుగుతున్న క్రమంలో వివాహ ఖర్చుల కోసం ఇలా చేస్తున్నట్లు చెప్పడం కోస మెరుపు. ఈ సమావేశంలో ఎక్సైజ్ ఎస్సై రవి రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ శైలజ, సిబ్బంది రాజు,యుగంధర్, సాయికృష్ణ, శ్రీనివాస్, రాకేష్ ,సంజీవ్, ప్రవంతి, లత పాల్గొన్నారు.

ఆరోగ్య శాఖ పేరుతో ఏరా!
పోలీసులకు చిక్కిన నేరగాళ్లు

రాజన్న సిరిసిల్ల బ్యూరో, (జనంసాక్షి) :
ఆరోగ్య శాఖ పేరు చెప్పి డబ్బులు ఇప్పిస్తామంటూ మోసాలకు పాల్పడుతున్న కేటుగాళ్లను పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. బుధవారం డి.ఎస్.పి చంద్రశేఖర్ రెడ్డి తెలిపిన తెలిపిన వివరాల ప్రకారం.. ఆరోగ్యశ్రీ ద్వారా డబ్బులు ఇప్పిస్తామంటూ మోసాలకు పాల్పడుతున్న వాళ్లను చాకచక్యంగా వ్యవహరించి పోలీసులు అరెస్టు చేసి అదుపు లోకి తీసుకున్నారు. హాస్పిటల్ ఖర్చులకు సంబంధించి డబ్బులు రిఫండ్ చేపిస్తామంటూ మోసాలకు పాల్పడుతున్న ఆంధ్రప్రదేశ్లోని కడప జిల్లాకు చెందిన ముల్గుంటి సలీం మాలిక్ (38) ను హైదరాబాదులో అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రా లలో 79 ఫిర్యాదులకు సంబంధించి 60 లక్షల వరకు సలీం మోసాలకు పాల్పడ్డట్లు తెలిపారు. సలీం మాటలు నమ్మి ముస్తాబాద్ మండలానికి చెందిన రాజిరెడ్డి 40 వేలు, నష్టపోయారని వారి ఫిర్యాదు మేరకు ముస్తాబాద్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేశారని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సలీం మాలిక్‌ను రిమాండ్‌కు తరలించారు. చాకచక్యంగా వ్యవహరించి సలీం పట్టుకున్న పోలీసులను అభినందించారు.

యూరియా కోసం రైతుల పడిగాపులు

ఒక్క బస్తా కోసం గంటల తరబడి క్యూలో నిల్చున్న వైనం
బస్తాలు దొరకక బోసిపోయిన రైతన్నల ఆశలు

రాయికల్ ఆగస్టు 6 (జనం సాక్షి) :
రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం వద్ద యూరియా కోసం రైతులు పడిగాపు లు పడుతున్నారు. మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా వర్షాలు లేక పంటలు నెల ఆలస్యంగా సాగు చేస్తున్న సమయంలో ఎరువుల కొరత మరోసారి రైతులను ఆవేదన కు గురిచేస్తుంది. సొసైటీ వద్ద యూరియా బస్తాల కొరత కారణంగా రైతులు బస్తాకు గంటల తరబడి బారులు తీరుతున్నారు. కొన్ని గంటలు ఎదురుచూడినా, చివరికి ఖాళీ చేతులతో వెనుదిరిగుతున్నారు. ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ జిరాక్స్‌లతో వచ్చిన రైతులకు "ఎకరానికి ఒక బస్తా" మాత్రమే ఇవ్వడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వచ్చిన బస్తాలు సరిపోక చాలా మంది రైతులకు యూరియా అందక నిరాశ ఎదురైంది. అందుబాటులో ఉన్న కొన్ని బస్తాల కోసం నానా తంటాలు పడాల్సి వచ్చింది. ఒకరి తర్వాత ఒకరు ఆధార్ కార్డులు వరుసలో పెట్టి బస్తా కోసం వేచిచూస్తున్నారు. అయినా తీరా దక్కేది ఒక్క బస్తా కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
రెండు గంటల క్యూలో నిలిచినా యూరియా దొరకలేదు.. ఖాళీ చేతులతో వెనుదిరిగిన వైనం "సొసైటీకి సరిపడా యూరియా పంపిణీ చేయాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేదు. ఎరువులు లేకుండా సాగు ఎలా జరుగుతుంది?" అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి రైతుల అవసరాలకు తగినన్ని యూరియా బస్తాలు పంపిణీ చేయా లని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే మరింత అవినీతికి, కలకాలకు తావిచ్చే పరిస్థితులు నెలకొంటాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.
(యూరియా కొరతపై అల్లీపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) కార్యదర్శి ఉపేందర్ ను వివరణ కోరగా)
రైతులకు సరిపడే యూరియా అందుబాటులో ఉందని, ప్రతి ఎకరానికి ఒక బస్తా చొప్పున మాత్రమే యూరియా ఇవ్వాలన్నదే తమ విధానమని తెలిపారు. రైతులు సాధారణం కంటే ఎక్కువగా వాడుతున్నారని,అందుకే నియమితంగా పంపిణీ చేస్తున్నామని చెప్పారు.మంగళవారం రోజున వచ్చిన లారీలో 340 బ్యాగులు మాత్రమే వచ్చాయని,కొన్ని బస్తాలు మంగళవారం,మరికొన్ని బుధ వారం ఇవ్వగలిగామని పేర్కొన్నారు. మిగిలిన రైతులకు తదుపరి సరఫరా వచ్చిన తర్వాత ఇవ్వనున్నట్లు వెల్లడించారు.
రైతులు ముందస్తుగా యూరియా తీసుకుని ఇంట్లో స్టాక్ చేసుకుంటున్నారని, అందులో కొంతమంది యూరియా తీసుకున్న తర్వాత మళ్లీ లైన్‌లో నిలబడుతున్నట్లు గుర్తించామని చెప్పారు. బయోమెట్రిక్ తంబు వేసి యూరియా తీసుకున్న రైతులకు మళ్లీ యూరియా ఇవ్వ లేమని ఆయన స్పష్టం చేశారు.
ప్రతి రైతు దగ్గర సరిపడే యూరియా ఉందని,గత సంవత్సరం కంటే ఈ ఏడాది రైతులు ఎక్కువగా యూరియా తీసుకున్నారని, అందుకు సంబంధించి తగిన రికార్డులు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. యూరియా కొరత ఉందనే వార్తా కథనాలు చూసి కొంతమంది రైతులు ఆవేదనకు గురవు తున్నారని, అలాంటిదేమీ లేదని రైతులు అధైర్య పడవద్దని కార్యదర్శి అన్నారు.

ఎరువులు లేకపోతే సాగు ఆలస్యం
(ఎర్రవేణి రాజేశం రైతు ఆవేదన)
అల్లీపూర్ గ్రామానికి చెందిన రైతు ఎర్రవేణి రాజేశం, రెండు గంటల పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం ఎదుట యూరియా కోసం వేచి ఉన్నాడు. ఎరువులు లేకపోతే సాగు ఆలస్యం అవుతుందని ఆందోళన చెందుతూ క్యూలో నిల్చున్నాడు. కానీ, చివరకు అతనికి బస్తా అందక నిరాశతో తిరిగి వెనుదిరిగాడు. యూరియా కోసం ఎన్నో ఆశలతో వచ్చినా, రెండు గంటల పాటు క్యూలైన్లో వేచి చూసిన ఫలితం లేకపోవడం తనను తీవ్రంగా నిరుత్సాహ పరిచిందని రాజేశం ఆవేదన వ్యక్తం చేశాడు. ఇదే పరిస్థితి మరో పెద్ద సంఖ్యలో రైతులను వెంటాడుతోంది.గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడి ఉన్నా, యూరియా అందక చాలామంది రైతులు నిరాశతో వెనుదిరిగారు. "ఇంత తిప్పలు పడ్డాక ఒక్క బస్తా కూడా దొరకకపోవడం బాధ కలిగిస్తోంది. పంటల కాలంలో ఇదే పరిస్థితి అయితే రైతుల పరిస్థితి ఏమవుతుంది?" అంటూ రాజేశం ప్రశ్నించారు.

బస్తా దొరకలేదు.. సాగు ఎలా సాగుతుంది?
(రైతు సిరిపురం అంజి ఆవేదన)
అల్లీపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ ఎదుట గంటల తరబడి క్యూలో నిల్చున్నా.. చివరకు ఖాళీచేతులతో వెనుదిరిగి న రైతు సిరిపురం అంజి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఉదయం నుండి క్యూ లైన్ లో నిలబడ్డాను.బస్తాలు లేవంటున్నారు. పంటకూ సమయం తప్పుతోంది. సాగు పనులు ఆపేసి వచ్చినా ఫలితం లేదు. ఇప్పుడేం చేయాలి?" అంటూ రైతన్న అంజి ఆవేదన వ్యక్తం చేశాడు. ఆయన మాటల్లోనే –"ఎకరానికి ఒక్క బస్తా ఇస్తున్నామంటున్నారు. అది కూడా అందడంలేదు. మేం మాత్రం రోజంతా పని వదిలేసి బస్తా కోసం కుస్తీ పడుతున్నాం. కష్టం పడి రైతుకు కనీసం ఎరువు కూడా అందకపోతే... ఇక వ్యవసాయం ఎలా నడుస్తుంది?" "అందుకే కొంతమంది రైతులు సాగును వాయిదా వేసే పరిస్థితిలో ఉన్నామని" అని తెలిపారు.

రాజన్న ఆలయంలో జాబ్‌సోర్సింగ్
ఉద్యోగాల పేరిట మోసాలు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలోని అతి పెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జాబ్ సోర్సింగ్ ఉద్యోగాల పేరిట డబ్బులు వసూలు చేస్తున్న సంఘటన చోటుచేసుకుంది.ఈ విషయంలో మాట్లాడుకుంటున్న ఆడియో క్లిప్ సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది.ఆట్టి ఆడియో క్లిప్ ఆలయ అధికారుల దృష్టికి రావడంతో వెంటనే ఆలయ ఈవో విచారణ చేపట్టారు. ఆడియోలో ఉన్న గొంతు ఆలయంలో విధులు నిర్వహిస్తున్న జాబ్‌సోర్సింగ్ సూపర్‌వైజర్ బూర్ల లక్ష్మినారాయణదని గుర్తించారు. ప్రణయన్ హౌస్ కీపింగ్ మరియు సెక్యూరిటీ సర్వీసెస్, శాన్వి సర్వీసెస్, శివ బాలాజీ కన్సల్టెన్సీలకు ఆయన పనిచేస్తున్నట్లు తేలింది. ఆలయ ఈవో ఆదేశాల మేరకు వేములవాడ పోలీస్ స్టేషన్లో బూర్ల లక్ష్మినారాయణపై ఎన్ఐఆర్ నమోదు చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ ఎం. రామకృష్ణారావు, డిప్యూటీ కమిషనర్ టి. వెంకటేష్ లను ఈ విషయంపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం రాజన్న ఆలయంలో విచారణ నిర్వహించారు.ఈ వ్యవహారంపై పట్టణంలో చర్చలు కోనసాగుతోంది. ఇట్టి విషయాలపై ఆలయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

అభాగ్యులను, మతిస్థిమితం లేని వారిని గుర్తించాలి
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 06 (జనంసాక్షి) : కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, ప్రధాన కూడళ్ల వద్ద ఉండే అనాథలు, అభాగ్యులు, మతి స్థిమితం లేని వారిని, కుటుంబ సభ్యులకు దూరమైన వారిని గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. వారిని హైదరాబాద్ లోని ఎన్జీవోలకు అప్పగించాలని పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నగరపాలిక కార్యాలయంలో కమిషనర్ ప్రపుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, పోలీస్ ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అలాంటి వ్యక్తుల నుంచి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా రాత్రిళ్ళు రోడ్లపై తిరగకుండా వారికి తాత్కాలికంగా వసతి ఏర్పాటు చేయాలన్నారు. వారి వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చి అప్పగించాలన్నారు. అనాథలను వారికి అండగా నిలిచే ఎన్జీవోలకు అప్పగించి బాగోగులు చూడాలని సూచించారు. సమావేశంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సతీష్ , సీఐ రవీందర్, మెప్మా పీడీ వేణుమాధవ్ రెడ్డి, డీడబ్ల్యూఓ కార్యాలయ సిబ్బంది, వీబీ ఫౌండేషన్ నిర్వాహకులు వీరమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా రవాణశాఖ కార్యాలయంలో ఏసీబీ దాడులు
డీటీవో భద్రు నాయక్ లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు

జగిత్యాల, ఆగస్టు 6, (జనంసాక్షి) : జగిత్యాల జిల్లా రవాణశాఖ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జిల్లా రవాణశాఖ అధికారి (డీటీవో) భద్రు నాయక్ రూ.22,000 లంచం స్వీకరిస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారు లకు చిక్కాడు. శశిధర్ అనే వ్యక్తి నుంచి పట్టుకున్న జేసీబీని విడిపించేందుకు భద్రు నాయక్ రూ.22, 000 లంచం డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఏసీబీ అధికారులు, సమాచారం ఆధారంగా ట్రాప్ ఏర్పాటు చేసి, లంచం స్వీకరిస్తుండగా భద్రు నాయక్‌ను అరెస్టు చేశారు. భద్రు నాయక్ ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్నాడు. అయినప్పటికీ, అతను అవినీతి పనులకు పాల్పడినట్లు ఏసీబీ వెల్లడించింది. ఈ ఘటన జగిత్యాల జిల్లాలో అవినీతి అధికారులపై ఏసీబీ దృష్టి సారించినట్లు సూచిస్తోంది. ఏసీబీ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ఎవరైనా అధికారులు లంచం డిమాండ్ చేస్తే, వెంటనే 1064 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

అల్ఫోర్స్ హై స్కూల్ లో ప్రారంభమైన సీబీఎస్ఇ క్లస్టర్ సెవెన్
బాలికల టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్

కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 06 (జనంసాక్షి) :
కరీంనగర్‌లోని కొత్తపల్లిలో గల అల్ఫోర్స్ హైస్కూల్ (సీబీఎస్ఇ)లో నిర్వహించిన క్లస్టర్ సెవెన్ టేబుల్ టెన్నిస్ బాలికల టోర్నమెంట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, కరీంనగర్ డిసిపి (అడ్మిన్) పి. వెంకటరమణ, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, కరీంనగర్ డివైఎస్ఓ శ్రీనివాస్, రాష్ట్ర అబ్జర్వర్ పద్మారావు, జిల్లా ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రారంభోత్సవానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జ్యోతిని వెలిగించి, పూజా కార్యక్రమాలతో టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో ఆసక్తిని పెంపొందించుకొని, కష్టపడి విజయం సాధించాలని, ఎల్లప్పుడూ ఉత్సాహంతో చరిత్ర సృష్టించాలని సూచించారు. పారా ఒలింపిక్ అథ్లెట్ దీప మాలిక్ సాధించిన విజయం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని, ఆమె తెలంగాణ క్రీడారంగానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటం శుభపరిణామమని కొనియాడారు. పరాజయం నుంచే విజయం సాధించాలని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు డాక్టర్ నరేందర్ రెడ్డి సారథ్యంలో క్రీడారంగంలో విద్యార్థులకు అద్భుతమైన అవకాశాలు కల్పిస్తున్నాయని, ఇది ఇతర సంస్థలకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. నరేందర్ రెడ్డి చేపట్టిన జాతీయ స్థాయి టోర్నమెంట్‌లు వారి గుర్తింపును నిరూపిస్తున్నాయని తెలిపారు. సీబీఎస్ఇ పాఠశాలలకు ఈ క్రీడా ప్రాంగణం గొప్ప అవకాశమని, క్రీడారంగంలో రాణించే వారికి వివిధ విభాగాల్లో ప్రాధాన్యం లభిస్తుందని వివరించారు. వెంకటరమణ మాట్లాడుతూ, విద్యార్థులు పోటీ తత్వంతో పాటు విజయం సాధించాలనే తపనతో ప్రయత్నాలు కొనసాగించాలని కోరారు. ప్రాథమిక దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకొని, వివిధ స్థాయిల పోటీలలో పాల్గొని విజయం వైపు పయనించాలని సూచించారు. డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాల వార్షిక ప్రణాళికలో భాగంగా నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయుల ద్వారా క్రీడల శిక్షణ ఇస్తున్నామని, అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను పోటీలకు ఎంపిక చేసి, కావలసిన వనరులను కల్పిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు ప్రేరణ కల్పించాలని, ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, గౌరవ వందనం ఆకర్షణీయంగా నిలిచాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి 35 పాఠశాలల నుండి సుమారు 2500 మంది విద్యార్థులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల ప్రతినిధులు, క్రీడా కోచ్‌లు, టీం మేనేజర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వాసవీ నిర్మాణ సంస్థపై హైడ్రా చర్యలు

- వరద కాలువ ఆక్రమణలపై పోలీసు కేసు నమోదు
- వాసవి నిర్మాణ సంస్థ ఆవరణలో తొలగించిన మట్టి

హైదరాబాద్, ఆగస్టు 6 (జనంసాక్షి) :
నాలాలు, వరద కాలువల కబ్జాలను హైడ్రా సీరియస్‌గా తీసుకుంది. భరత్‌నగర్ – ఖైతలాపూర్ మార్గంలోని కాముని చెరువు – మైసమ్మ చెరువులను కలుపుతూ సాగే వరద కాలువను కబ్జా చేసిన వాసవీ నిర్మాణ సంస్థపై హైడ్రా ఆగ్రహం వ్యక్తం చేసింది. 17 మీటర్ల వెడల్పుతో పాటు.. ఇరువైపులా 9 మీటర్ల చొప్పున బఫర్ విడిచి పెట్టకుండా.. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా కమిషనర్ ఏవీరంగనాథ్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ సమీపంలోని ముల్లకత్వ చెరువు – కాముని చెరువు – మైసమ్మ చెరువులను కలుపుతూ వెళ్లే వరద కాలువలో మట్టి పోసినట్టు నిర్ధారణ అయ్యింది. నిర్మాణ సంస్థపై కేసు పెట్టాలని హైడ్రా కమిషనర్ అధికారులను ఆదేశించారు. నాలా ఆక్రమణలను వెంటనే తొలగించాలని సూచించారు. ఈ మేరకు హైడ్రా అధికారులు జేసీబీలతో, టిప్పర్లతో మట్టిని తొలగించారు. ఆ మట్టిని వాసవీ నిర్మాణ సంస్థకు చెందిన స్థలంలోనే పడేశారు. వరద కాలువను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారంటూ వాసవీ నిర్మాణ సంస్థపై కూకట్‌పల్లి పోలీసు స్టేషన్‌లో ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. కొంతమేర ఇరువైపులా రిటైనింగ్ వాల్స్‌తో నిర్మించిన కాలువ మధ్యలో స్లాబ్ వేసేందుకు ఉద్దేశించిన పిల్లర్లను కూడా తొలగించాల్సి ఉందని హైడ్రా అధికారులు గుర్తించారు. వాసవీ సరోవర్ పేరిట ఖైతలాపూర్‌లో నిర్మాణాలు చేపడుతున్నప్పుడే వరద కాలువకు సంబంధించిన నిబంధనలను పాటించాలని హైడ్రా హెచ్చరించిన విషయాన్ని అధికారులు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

సెప్టెంబర్‌లో ఆసియా కప్

ఇంగ్లండ్ పర్యటన ముగించిన భారత క్రికెట్ జట్టు స్వదేశానికి తిరిగి వచ్చింది. శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో టీమిండియా అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఇప్పుడు జట్టు దృష్టి సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో జరిగే ఆసియా కప్‌పై కేంద్రీకృతమైంది. ఈ సారి టీ20 ఫార్మాట్‌లో నిర్వహించబడే ఈ టోర్నమెంట్ కోసం జట్టు ఎంపిక సవాలుగా మారింది. బీసీసీఐ ఈ నెల మూడో వారంలో 17 మంది సభ్యులతో ఆసియా కప్ జట్టును ప్రకటించనుందని సమాచారం. యశస్వి జైస్వాల్, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ జట్టులో స్థానం కోసం పోటీపడు తున్నారు. గత ఐపీఎల్ సీజన్‌లో యశస్వి 559 పరుగులు 160 స్ట్రైక్ రేట్‌తో, గిల్ 15 మ్యాచ్‌లలో 650 పరుగులు 155కి పైగా స్ట్రైక్ రేట్‌తో, సాయి సుదర్శన్ 759 పరుగులు 156 స్ట్రైక్ రేట్‌తో ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు. ఈ ముగ్గురూ టాప్ ఆర్డర్‌లో కీలక ఆటగాళ్లుగా భావించబడు తున్నారు, అయితే సెలెక్టర్లు జాగ్రత్తగా ఎంపిక చేయనున్నారు. ఆసియా కప్ ఫైనల్ సెప్టెంబర్ 28న జరిగితే, అక్టోబర్ 2 నుంచి అహ్మదాబాద్‌లో వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ ప్రారంభమవుతుంది, దీంతో ఆటగాళ్ల వర్క్‌లోడ్‌పై సెలెక్టర్లు దృష్టి సారించనున్నారు. బౌలింగ్ విభాగంలో జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌ల ఎంపిక అనిశ్చితంగా ఉంది, ఎందుకంటే వారు ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో భారీ వర్క్‌లోడ్‌ను భరించారు. ఆసియా కప్‌కు ముందు వీరి ఫిట్‌నెస్ అంచనా వేయనున్నారు. యూఏఈ పిచ్‌లు, ఆరు నెలల్లో జరిగే టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకొని, యశస్వి, గిల్, సుదర్శన్‌లు టాప్ ఆర్డర్‌లో స్థానం దక్కించుకునే అవకాశం ఉంది. సాయి సుదర్శన్ టీ20ల్లో అద్భుత ఫామ్‌లో ఉన్నాడు, అయితే సంజు సామ్సన్, అభిషేక్ శర్మలు కూడా బలమైన పోటీని ఇస్తున్నారు. 21 రోజుల్లో ఆరు మ్యాచ్‌లు ఆడే ఈ టోర్నమెంట్‌లో ఆటగాళ్ల ఎంపిక కీలకంగా మారనుంది.

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు సిరాజ్ బౌలింగ్ ను చూసి ఫిదా అయ్యారు.ముఖ్యంగా ఐదు టెస్టుల సుదీర్ఘ సిరీస్ లోని అన్ని మ్యాచ్ లు ఆడటంతోపాటు 185కిపైగా ఓవర్లు బౌలింగ్ చేశాడని గుర్తు చేశారు. అలాగే 23 వికెట్లు సాధించి, సిరీస్ లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు.

ఇంగ్లాండ్ తో జరిగిన ఐదో టెస్టులో టీమిండియా విజయం సాధించడం వెనకాల హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో తొమ్మిది వికెట్లతో చెలరేగిన సిరాజ్..

సిరాజ్ సిరీస్‌లో అదరగొట్టిన విధానం

సిరాజ్ ఇంగ్లాండ్ సిరీస్‌లో 23 వికెట్లతో రెండు జట్లలోనూ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ముఖ్యంగా ఐదో టెస్టులో 9 వికెట్లు (తొలి ఇన్నింగ్స్‌లో 4, రెండో ఇన్నింగ్స్‌లో 5) తీసి ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో పూర్తిగా ఆడిన ఏకైక బౌలర్‌గా సిరాజ్ నిలిచాడు, వర్క్‌లోడ్ లేకుండా స్థిరమైన ప్రదర్శన కనబరిచాడు. బ్యాటింగ్‌లో యశస్వి జైస్వాల్ 792 రేటింగ్ పాయింట్లతో 5వ స్థానానికి, రిషభ్ పంత్ 768 పాయింట్లతో 8వ స్థానానికి, శుభ్‌మన్ గిల్ 725 పాయింట్లతో 13వ స్థానానికి చేరారు. రవీంద్ర జడేజా 405 రేటింగ్ పాయింట్లతో ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతూ, 516 పరుగులు, 7 వికెట్లతో సిరీస్‌లో రాణించాడు.

సిరాజ్ ఆల్-టైమ్ బెస్ట్ ర్యాంక్

ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో సత్తా

సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ కెరీర్ బెస్ట్ ర్యాంక్

టీమ్ ఇండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లో అద్భుత ప్రదర్శనతో ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో 12 స్థానాలు ఎగబాకి, 674 రేటింగ్ పాయింట్లతో 15వ స్థానానికి చేరాడు. ఇది అతని కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంక్. ఇదే సిరీస్‌లో 14 వికెట్లు తీసిన ప్రసిద్ధ్ కృష్ణ 25 స్థానాలు మెరుగుపరచుకొని, 368 రేటింగ్ పాయింట్లతో 59వ స్థానంలో నిలిచాడు, ఇది అతని కెరీర్ బెస్ట్ ర్యాంక్ కూడా. జస్‌ప్రీత్ బుమ్రా 889 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు, టాప్-10లో భారత్ నుంచి ఒక్కడే ఉన్నాడు.

సిరాజ్ జీతం, డీఎస్పీ పదవి

ఇంగ్లాండ్ సిరీస్‌లో సిరాజ్ అద్భుత ప్రదర్శనతో హైదరాబాద్‌కు చెందిన ఈ ఫాస్ట్ బౌలర్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాడు. తెలంగాణ ప్రభుత్వం అతని సేవలను గుర్తించి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) పదవిని అందించింది. సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. 7వ వేతన సంఘం ప్రకారం, సిరాజ్‌కు డీఎస్పీగా నెలకు 58,850 నుంచి 1,37,050 రూపాయల జీతం, అలాగే ఇంటి అద్దె, మెడికల్, ట్రావెల్ అలవెన్స్‌లు లభిస్తాయి. 8వ వేతన సంఘం అమలైతే, ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 2.57కి పెరిగి, సిరాజ్ కనీస జీతం 80,000 రూపాయలు, గరిష్టంగా 1.85 లక్షలు దాటవచ్చని అంచనా. హైదరాబాద్ వీధుల నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన సిరాజ్, ఆటో డ్రైవర్ తండ్రి, సాధారణ గృహిణి తల్లి నేపథ్యం నుంచి వచ్చి, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి టీమ్ ఇండియాలో కీలక బౌలర్‌గా నిలిచాడు. బుమ్రా లేని రెండు టెస్టుల్లో సిరాజ్ ముందుండి జట్టును విజయాలకు నడిపించాడు. అతని ప్రయాణం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

టీమిండియా విజయంపై పాక్ మాజీ క్రికెటర్

షబ్బీర్ అహ్మద్ నిరాధార ఆరోపణలు

ఓవల్ టెస్టులో టీమ్ ఇండియా అద్భుత పోరాటంతో ఇంగ్లాండ్‌పై 6 పరుగుల తేడాతో చిరస్మరణీయ విజయం సాధించింది. అయితే, ఈ గెలుపును జీర్ణించుకోలేని పాకిస్తాన్ మాజీ క్రికెటర్ షబ్బీర్ అహ్మద్ సోషల్ మీడియాలో కక్షపూరిత ఆరోపణలు చేశాడు. భారత బౌలర్లు బంతికి పెట్రోలియం జెల్లీ రాసి ఉంటారని, 80 ఓవర్ల తర్వాత కూడా బంతి మెరుపు కోల్పోలేదని, అంపైర్లు దాన్ని ల్యాబ్‌కు పంపి పరీక్షించాలని ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. ఈ నిరాధార ఆరోపణలపై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, టీమ్ ఇండియా విజయాన్ని ఓర్వలేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. షబ్బీర్ అహ్మద్ 1999 నుంచి 2007 వరకు పాకిస్తాన్‌కు 10 టెస్టులు, 32 వన్డేలు, ఒక టీ20 మ్యాచ్ ఆడాడు. అతడి బౌలింగ్ యాక్షన్ నిబంధనలకు విరుద్ధంగా ఉందని 12 నెలల నిషేధాన్ని ఎదుర్కొన్న తొలి క్రికెటర్ కావడం గమనార్హం. ఈ విషయాన్ని నెటిజన్లు గుర్తు చేస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తి నిపుణుల్లా మాట్లాడటం సిగ్గుచేటని విమర్శిస్తున్నారు.

భారత క్రికెట్ ఎవరి కోసమూ ఆగదు: సౌరభ్ గంగూలీ

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ ముందు టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించడంతో భారత జట్టు బ్యాటింగ్ విభాగం బలహీనపడుతుందని అందరూ భావించారు. అయితే, అనుభవం లేని యువ ఆటగాళ్లు ఇంగ్లాండ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమం కాగా, టాప్-6 బ్యాటర్లలో నలుగురు భారత ఆటగాళ్లే ఉన్నారు. ఈ నేపథ్యంలో మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత క్రికెట్ ఎవరి కోసమూ ఆగదని, స్టార్ ఆటగాళ్ల లోటును యువ క్రికెటర్లు భర్తీ చేస్తారని అన్నారు. భారత్‌లో అపార ప్రతిభ ఉందని, సునీల్ గావస్కర్ రిటైర్మెంట్ తర్వాత సచిన్ తెందూల్కర్, రాహుల్ ద్రావిడ్, వీరేంద్ర సెహ్వాగ్, వీవీఎస్ లక్ష్మణ్‌లు వచ్చారని, ఆ తర్వాత విరాట్ కోహ్లి స్టార్‌గా ఎదిగాడని, ఇప్పుడు యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్, శుభ్‌మన్ గిల్‌లు ఆ స్థానాన్ని భర్తీ చేస్తున్నారని గంగూలీ తెలిపారు. దేశవాళీ క్రికెట్, ఐపీఎల్, భారత్ ఎ, అండర్-19 జట్లు భారత క్రికెట్‌కు బలమైన వేదికలని పేర్కొన్నారు. ఇంగ్లాండ్ సిరీస్‌లో గెలవకపోయినా, టీమిండియా ప్రదర్శనపై గంగూలీ సంతృప్తి వ్యక్తం చేశారు. మాంచెస్టర్ టెస్టులో రెండో ఇన్నింగ్స్‌లో 0/2తో కష్టాల్లో ఉన్న జట్టు ఆ మ్యాచ్‌ను డ్రా చేసుకుందని, ఓవల్‌లో గెలిచి సిరీస్‌ను సమం చేసిందని, కెఎల్ రాహుల్, గిల్, యశస్వి, పంత్, జడేజా, వాషింగ్టన్ సుందర్ అద్భుతంగా రాణించారని, శుభ్‌మన్ గిల్, గౌతమ్ గంభీర్‌లకు అభినందనలు తెలిపారు.

వాషింగ్టన్ సుందర్‌కు ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు

టీమ్ ఇండియా ఇంగ్లాండ్‌లో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌ను 2-2తో సమం చేసి ఘన విజయం సాధించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 754 పరుగులతో సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించగా, కేఎల్ రాహుల్ 532 పరుగులు, రవీంద్ర జడేజా 516 పరుగులు, 7 వికెట్లతో రాణించారు. రిషభ్ పంత్ 479 పరుగులు, యశస్వి జైస్వాల్ 411 పరుగులు చేశారు. బౌలింగ్‌లో మహ్మద్ సిరాజ్ 23 వికెట్లతో అగ్రస్థానంలో నిలిచాడు, జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ చెరో 14 వికెట్లు, ఆకాశ్ దీప్ 13 వికెట్లు తీశారు. ఓవల్‌లో జరిగిన చివరి టెస్టులో భారత్ 6 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. సిరీస్ ముగింపులో టీమ్ ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో యువ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌కు 'ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు లభించింది. రవీంద్ర జడేజా ఈ మెడల్‌ను సుందర్‌కు అందజేశాడు, జట్టు సభ్యులు చప్పట్లతో ప్రశంసించారు. తొలి టెస్టులో అవకాశం లభించనప్పటికీ, ఎడ్జ్‌బాస్టన్ నుంచి వరుసగా నాలుగు మ్యాచ్‌లలో ఆడిన సుందర్, మాంచెస్టర్ టెస్టులో జడేజాతో 203 పరుగుల అజేయ భాగస్వామ్యంతో (సుందర్ 101*, జడేజా 107*) ఓటమి నుంచి జట్టును కాపాడాడు. ఎనిమిది ఇన్నింగ్స్‌లలో 47.33 సగటుతో 284 పరుగులు, ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ సాధించాడు. బౌలింగ్‌లో 7 వికెట్లు, ముఖ్యంగా లార్డ్స్‌లో 4/22తో సత్తా చాటాడు. ఓవల్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 53(46) పరుగులతో 374 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించడంలో కీలక పాత్ర పోషించాడు. ఇంగ్లాండ్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడటం గొప్ప అనుభూతి అని, జట్టు ఫీల్డింగ్‌లో సమిష్టి శక్తితో రాణించినట్లు సుందర్ తెలిపాడు. ఈ ప్రజెంటేషన్ వీడియోను బీసీసీఐ సోషల్ మీడియాలో షేర్ చేసింది.

శుభ్‌మన్ గిల్‌కు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ నామినేషన్

టీమ్ ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో అద్భుత ప్రదర్శనతో ఐసీసీ పురుషుల ప్లేయర్ ఆఫ్ ది మంత్ (జూలై 2025) అవార్డుకు నామినేట్ అయ్యాడు. ఈ అవార్డుకు అతనితో పాటు ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, సౌతాఫ్రికా ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్ కూడా పోటీలో ఉన్నారు. గిల్ మూడు టెస్టుల్లో 94.50 సగటుతో 567 పరుగులు చేశాడు, ఇందులో బర్మింగ్‌హామ్‌లో రెండో టెస్టులో 269, 161 పరుగులు, నాలుగో టెస్టులో 103 పరుగులతో మ్యాచ్‌ను డ్రా చేయడంలో కీలక పాత్ర పోషించాడు. గతంలో జనవరి 2023, సెప్టెంబర్ 2023, ఫిబ్రవరి 2025లో ఈ అవార్డు గెలిచిన గిల్, నాలుగోసారి ఈ గౌరవాన్ని ఆశిస్తున్నాడు. వియాన్ ముల్డర్ జింబాబ్వేతో రెండు టెస్టుల్లో 265.50 సగటుతో 531 పరుగులు (147, 367*), 7 వికెట్లతో సౌతాఫ్రికా తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు సృష్టించి, సిరీస్ ప్లేయర్ అవార్డు గెలుచుకున్నాడు.

చరిత్ర సృష్టించిన రషీద్ ఖాన్

టీ20ల్లో 650 వికెట్లు తీసిన తొలి బౌలర్

అఫ్గానిస్తాన్ స్పిన్ సంచలనం రషీద్ ఖాన్ టీ20 క్రికెట్‌లో అసాధారణ రికార్డు నెలకొల్పాడు. ఈ ఫార్మాట్‌లో 650 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. ఇంగ్లాండ్‌లో జరిగిన ది హండ్రెడ్ లీగ్ తొలి మ్యాచ్‌లో ఈ అరుదైన ఘనత సాధించాడు. ఓవల్ ఇన్విన్సిబుల్స్ తరఫున ఆడిన రషీద్, లండన్ స్పిరిట్‌తో జరిగిన ఆరంభ పోరులో 20 బంతుల్లో 11 పరుగులిచ్చి 3 వికెట్లు (3/11) తీసి విజృంభించాడు. 15 డాట్ బంతులతో వేన్ మాడ్సెన్, లియామ్ డాసన్, ర్యాన్ హిగ్గిన్స్‌లను పెవిలియన్‌కు చేర్చి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. మ్యాచ్‌లో లండన్ స్పిరిట్ 94 బంతుల్లో 84 పరుగులకే ఆలౌట్ కాగా, స్టార్ బ్యాటర్లు డేవిడ్ వార్నర్ (9), కేన్ విలియమ్సన్ (9) విఫలమయ్యారు. ఓవల్ ఇన్విన్సిబుల్స్ 4 వికెట్లు కోల్పోయి, 31 బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని ఛేదించింది. టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో రషీద్ ఖాన్ 651 వికెట్లతో (478 ఇన్నింగ్స్) అగ్రస్థానంలో ఉండగా, డ్వేన్ బ్రావో (631 వికెట్లు, 546 ఇన్నింగ్స్), సునీల్ నరైన్ (589 వికెట్లు, 544 ఇన్నింగ్స్), ఇమ్రాన్ తహీర్ (547 వికెట్లు, 417 ఇన్నింగ్స్), షకీబ్ అల్ హసన్ (498 వికెట్లు, 443 ఇన్నింగ్స్) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

నిషేధిత జాబితా భూములను రిజిస్ట్రేషన్ చేస్తే కఠిన చర్యలు

ఆ భూముల జాబితాను నవీకరించాలి

- రిజిస్ట్రేషన్, రెవిన్యూ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయాలి.
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 06 (జనంసాక్షి) : నిషేధిత భూముల జాబితా భూములను రిజిస్ట్రేషన్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఆ భూముల జాబితాను నవీకరించాలని, రెవిన్యూ, రిజిస్ట్రేషన్, మునిసిపల్ శాఖలు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, తహసిల్దార్లు, మునిసిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే రిజిస్ట్రేషన్లు జరపాలని ఆదేశించారు. ప్రతి నిషేధిత జాబితా సర్వే నెంబర్లను క్రోడీకరించి, నవీకరించిన సమగ్ర జాబితా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో ఈ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారుల వద్ద నవీకరించిన నిషేధిత భూముల జాబితా ఉండాలని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులు నిర్ణయించాలని మున్సిపల్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇంటి నెంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేయాల్సి వస్తే సంబంధిత నిర్దిష్ట డాక్యుమెంట్లతో పాటు మునిసిపల్ లేదా గ్రామపంచాయతీ నుండి ఎన్ఓసి తీసుకోవాలని ఆదేశించారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములు, ప్రభుత్వ స్థలాలు రిజిస్ట్రేషన్ చేయడం వల్ల కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల ముందు నిషేధిత జాబితా సర్వేనెంబర్ లను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలు భూములు కొనుగోలు చేసే ముందు ఆ భూములు నిషేధిత జాబితాలో ఉన్నవో లేవో పరిశీలించుకోవాలని, ఎలాంటి సమస్యలు లేని భూములనే కొనుగోలు చేయాలని సూచించారు. తప్పుడు ధృవీకరణ పత్రాలు పరిశీలించకుండా రిజిస్ట్రేషన్ చేస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, రిజిస్ట్రేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

టీబీజీకేఎస్‌కు కొత్త సారథి ఎవరు?

మిర్యాలకు అధికారిగా పదోన్నతి

- వైదొలగక తప్పని పరిస్థితి
- పగ్గాలు ఎవరికి అప్పగించాలనీ అధిష్టానం సమాలోచనలు

గోదావరిఖని, జనంసాక్షి :

టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డికి ఈ1గ్రేడ్ అధికారిగా పదోన్నతి లభించడంతో సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతంలో టీబీజీకేఎస్ యూనియన్‌కు కొత్త సారథి ఎవరు రాబోతున్నారనే చర్చ మొదలైంది. గడిచిన ఎన్నికల్లో సింగరేణి వ్యాప్తంగా ఎమ్మెల్యే ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు రావడం, వెంకట్రావ్, కెంగర్ల మల్లయ్య, మిర్యాల రాజిరెడ్డి ముగ్గురు మూడు ముక్కల్లాగా యూని యన్‌లో వర్గాలు ఏర్పడటంతో సింగరేణి ఎన్నికలకు దూరంగా ఉండాలని పార్టీ అధిష్టానం ఈ ముగ్గురు నాయకులను ఆదేశం చింది. దాంతో సింగరేణి యూనియన్ ఎన్నికలకు నామినేషన్ వేసినప్పటికి పోటీకి దూరంగా ఉండటంతో పాటు ముగ్గురు మూకుమ్మడిగా టీబీజీకేఎస్‌కు రాజీనామా చేశారు. అనంతరం వెంకట్రావ్ తిరిగి కాంగ్రెస్‌లో చేరగా కెంగర్ల మల్లయ్య న్యూట్రల్ గా ఉంటున్నాడు. ఈ తరుణంలో మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షునిగా తిరిగి యూనియన్ పగ్గాలు చేపట్టాడు. టీబీజీకేఎస్ యూనియన్ కు, బీఆరెస్ మధ్య సఖ్యత నెలకొల్పి తిరిగి పార్టీని, యూనియన్ ను బలోపేతం చేయడానికి మాజీ మంత్రి, సింగరేణి కార్మికునిగా కార్మికుల సమస్యల పట్ల అపార అనుభవం కల్గిన కొప్పుల ఈశ్వర్ ను టీబీజీకేఎస్ ఇంచార్జ్ గా నియమించారు. ఈ దశలో ఇద్దరు నేతలు ఇటు టీబీజీకేఎస్ ద్వారా గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్ది పార్టీ, యూనియన్‌ల మధ్య సఖ్యతతో ముందుకు సాగుతూ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ సమయంలో మిర్యాల రాజిరెడ్డికి అధికారిగా పదోన్నతి లభించ డంతో టీబీజీకేఎస్‌కు కొత్త సారథిని నియమించడం అనివార్యంగా మారింది.

అధికారుల ప్రవర్తనా నియమావళి ఏం చెబుతోంది:

సింగరేణిలో అధికారిగా చలామణి అయ్యే వ్యక్తి ఎలాంటి రాజకీయాలు కార్యకలాపాల్లో పాల్గొనరా దు. ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గాని ఎవరికీ మద్దతు పలుకరాదు. రాజకీయ వ్యవహారాలకు సంబంధించిన ఎలాంటి ఆర్గనైజషన్ కు ప్రాతినిత్యం వహించరాదు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా టీవీల్లో గానీ, రేడియోలో గానీ, పత్రికల్లో గానీ ఎలాంటి ప్రకటన చేయరాదు. మొత్తంగా సింగరేణి అధికారి రాజకీయ పార్టీలో గానీ రాజకీయ పార్టీకి అనుబంధంగా ఉన్న యూనియన్ లో గానీ పనిచేయడానికి రూల్స్ అనుమతించవు. దానికి తోడు ఇప్పటికే ఏ రాజకీయ పార్టీకి అయినా లేక యూనియన్ కు అయినా ప్రాతినిత్యం వహిస్తుంటే నిబంధనల ప్రకారం తక్షణం రాజీనామా చేయాలి.

అధికారిగా పదవీవిరమణ తర్వాత యూనియన్‌కు ప్రాతినిత్యం వహించవ చ్చా: సింగరేణిలో టీబీజీకేఎస్ అధ్యక్షు ని హోదాలో కార్మిక నాయకునిగా చలామణి అవుతున్న రాజిరెడ్డి అధికారి గా పదోన్నతి పొందడంతో యూనియన్ కు రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా రాజిరెడ్డికి ఆగష్టు ఒక్క నెల మాత్రమే పదవీవిరమనకు గడువు ఉండడంతో పదవీవిరమణ అనంతరం కార్మిక నాయకునిగా కొనసాగవచ్చా అనే సందేహాలను పలువురు వ్యక్తపరుస్తున్నారు. టీబీజీకేఎస్ పుట్టక నుండి కార్మిక నాయకునిగా ఉన్నటువంటి రాజిరెడ్డికి కార్మికుల సమస్యల పట్ల అవగాహన ఉందని, కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి ఉందని ఒక్క నెల అధికారిగా చేసినంత మాత్రాన అతన్ని కార్మికుల నుండి దూరం చేయలేమని కాబట్టి ఆయన పదవీవిరమణ అనంతరం నిచ్చింతగా కార్మిక నాయకునిగా కొనసాగావచ్చని కొంతమంది వాదిస్తున్నారు. ఇక మరికొంత మంది మాత్రం అధికారిగా మారిన వ్యక్తి కార్మికుల కు ఏవిధంగా ప్రాతినిత్యం వహిస్తారని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అంతేకాకుండా నిజంగానే ఆయనకు కార్మికుల పట్ల ప్రేమ ఉంటే ఆయన ఈ ఒక్క నెల కోసం ప్రమోషన్ తీసుకునేవాడా అని ప్రశ్నిస్తు న్నారు. కార్మికుల్లో ఒక్కనిగా పదవీవిరమణ పొందడానికే ఇష్టం లేని వ్యక్తి ఇంకా చిత్తశుద్ధితో కార్మికుల కోసం పనిచేస్తాడంటే ఎలా నమ్మేదని వారు పెదవి విరుస్తున్నారు. ఫ్యూడల్ భావాలు కల్గిన వ్యక్తి కాబట్టే రెండుసార్లు గుర్తింపు సంఘంగా గెలిచిన యూనియన్ కు ప్రాతినిత్యం వహిస్తున్నప్పటికీ పదోన్నతికి అంగీకరించాడని విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. కేవలం తన గుర్తింపు కోసమే ఇన్నాళ్లు కార్మిక నాయకునిగా చలామణి అయ్యాడని, ఆయనకు కార్మికుల్లో ఒక్కనిగా ఉండేకంటే అధికారిగా దర్పం ప్రదర్శించిందానికే మక్కువ ఎక్కువని అందుకే అవకాశం రాగానే అధికారిగా పదోన్నతికి అంగీకరించాడని చర్చించుకుంటు న్నారు. ఇటు తన గొప్పతనాన్ని చాటుకోవడానికి అధికారిగా పదవీవిరమణ చేసి మళ్ళీ తనకు గుర్తింపు కోసం కార్మిక నాయకు నిగా కొనసాగుతా అంటే అది కార్మికులను వంచించిందానికే అని నిజంగా కార్మికులపై ప్రేమే ఉంటే నెల రోజుల కోసం అధికారిగా పదోన్నతికి అంగీకరించే వాడా అని ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా అధికారిగా పదోన్నతి పొందిన మిర్యాల రాజిరెడ్డి కార్మిక నాయకునిగా వైదొలగక తప్పని పరిస్థితి నెల కొనడంతో అధిష్టానం కొత్త సారథి కోసం కసరత్తు ప్రారంభించగా అదృష్టం ఎవరిని వరించనుందో అని టీబీజీకేఎస్ కార్యకర్తలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ప్రైవేటు స్కూళ్ల మధ్య పోరు

మరో యూనియన్ ఏర్పాటుకు రంగం సిద్ధం

నేడో,రేపో అధికారులను కలవనున్న కొత్త సంఘం బాధ్యులు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జనంసాక్షి) : వేములవాడలోని ప్రైవేటు స్కూల్ల మధ్య పోరు మొదలైనది.గుర్తింపు పొందిన పాఠశాలలని ఒక సంఘంగా ఉన్నాయి.కానీ గుర్తింపు పొందిన వాటిలో ఎన్ని లోసుగులు ఉన్నాయంటు మరో సంఘం ఆరోపణలు చేసుకుంటున్నారు. కొన్ని పాఠశాలకు అనుమతులు లేవంటూ ఆరోపణలు వచ్చిన ఆ పాఠశాలల యజమాన్యం వేములవాడ ప్రైవేట్ పాఠశాలల వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తుంది. వేములవాడలోని ప్రవేట్ పాఠశాలలు ట్రస్మ ద్వారా తీసుకునే నిర్ణయాలతో ప్రైవేట్ పాఠశాలలకు ఇబ్బందులు రావచ్చు.కొన్ని పాఠశాలలు కొత్త సంఘానికి ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నట్లుగా తెలుస్తోంది.

ముందుగా అడహక్ కమిటీ..

గత ప్రభుత్వ హయాంలో రాజకీయ లబ్ధి కోసమే ఏర్పాటైన ట్రస్మాకు ప్రత్యామ్నాయంగా మరింత బలమైన సంఘం ఏర్పాటు చేయాలన్న దిశగా తెలంగాణ ప్రైవేటు పాఠశాలల సంక్షేమ సంఘం ఏర్పాటు చేయాలని వేములవాడలో సన్నాహక సమావేశం జరిగినట్లుగా విశ్వసనీయ సమాచారం. దీని విధి విధానాలను త్వరలోనే ప్రకటించి ఉన్న సంఘం పేరిట జరుగుతున్న వాటిపై శ్వేతపత్రం విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఒకటి రెండు రోజుల్లో అడహక్ కమిటీ ఏర్పాటు చేసి ముందుకెళ్ళనట్లు చర్చ జరుగుతుంది.

ముందుగా కొన్ని పాఠశాలలపై.

సంఘం ఏర్పాటు చేసిన తొలి రోజున మండల విద్యాధికారికి వేములవాడలోని అనుమతి పొందిన పాఠశాలలకు ఉన్న అనుమతులపై ఫిర్యాదు చేయనున్నట్

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
7 ఆగస్టు 2025

బీసీలు వెనకబడ్డవారు కాదు.. వెనక్కి నెట్టివేయబడ్డవారు

• మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్ (జనంసాక్షి) : బీసీలు వెనకబడ్డవారు కాదు.. వెనక్కి నెట్టివేయబడ్డవారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అని అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన బీసీ ధర్నాలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం దేశానికే ఆదర్శంగా తెలంగాణలో కులగణన చేశామని తెలిపారు. జితనీ ఆబాదీ.. ఉతనీ హిస్సెదారీ.. ఎవరంతో..వారికంతా రావాల్సిందే.. అని అన్నారు. బీసీలకు 42%రిజర్వేషన్లు హక్కుగా వారికి దక్కాల్సిందేనని తెలిపారు. క్యాబినెట్ లో నిర్ణయం తీసుకొని..అసెంబ్లీలో ఆమోదం తెలిపి గవర్నర్ వద్దకు పంపామని, బీజేపీ గల్లీలో ఒక మాట,ఢిల్లీలో ఒక మాట మాట్లాడుతున్నారని తెలిపారు. అగ్రవర్ణ ముఖ్యమంత్రి, మంత్రులం మీతో పాటు ఇక్కడ ఉన్నామంటే బీసీలకు న్యాయం చేయడం కోసమేనని తెలిపారు. ఖచ్చితంగా బీసీల న్యాయమైన డిమాండ్ నెరవేర్చేందుకు మేమెప్పుడూ మద్దతుగానే ఉంటామని అన్నారు.

తెలంగాణ ఉద్యమానికి జయశంకర్‌సార్ చుక్కాని



• బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

న్యూఢిల్లీ (జనంసాక్షి) : తెలంగాణ ఉద్యమానికి జయశంకర్ సార్ చుక్కానిగా నిలిచారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్మరించుకున్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనే ధ్యేయంగా, తెలంగాణ ఉద్యమమే ఊపిరిగా జీవించిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఢిల్లీలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. తెలంగాణ భావజాలవ్యాప్తికే తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమ రథసారథి కేసీఆర్ గారికి అనునిత్యం అండగా ఉంటూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు కడదాక పోరాడిన ప్రొఫెసర్ జయశంకర్ గారి పేరు తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ నిలిచి ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలుగుతున్న నేటి తరుణంలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఇప్పుడు ఎంతగానో ఉందని.. దీనికి తెలంగాణవాదులందరూ కంకణబద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఫ్లోర్ లీడర్ సురేష్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, దామోదర్ రావు, పార్థ సారథి రెడ్డి, మాజీ ఎంపీ బొయిన్ పల్లి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే : జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట, ఆగస్టు6 (జనంసాక్షి) : వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, కేసీఆరే మళ్లీ సీఎం అవుతారని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం నివేదిక, ఢిల్లీలో కాంగ్రెస్ బీసీ ధర్నాపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి స్పందించారు. అది కాళేశ్వరం కమీషన్ రిపోర్ట్ కాదు.. కాంగ్రెస్, బీజేపీల ఆరోపణల చిట్టా అని విమర్శించారు. అసలు కమీషన్ రిపోర్ట్ తొక్కిపెట్టి కాంగ్రెస్ సొంత కథలు అల్లుతోంది. కాళేశ్వరమే తెలంగాణాకు జీవ ధార. మళ్ళీ కేసీఆర్ వస్తాడు కాళేశ్వరం నీరు అందిస్తారు. మోదీ, చంద్రబాబు డైరెక్షన్‌లో కేసీఆర్‌ను బద్నాం చేయాలని కుట్ర చేస్తున్నారు. కాళేశ్వరం నివేదిక పేరుతో కాంగ్రెస్ మోసపూరిత ప్రచారం చేస్తోంది. కాళేశ్వరం నీళ్ళ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు పోరాటానికి సిద్ధమౌతున్నారు. బనకచర్ల కోసమే కాళేశ్వరాన్ని పండబెడుతున్నారు. కాళేశ్వరం కుట్రలపై శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని జగదీశ్ రెడ్డి తేల్చిచెప్పారు. అరెస్టులు ఉండొచ్చని చిల్లర ప్రచారం చేస్తున్నారు.. ఈ బెదిరింపులకు భయపడేది లేదు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే కాంగ్రెస్ చిల్లర ప్రయత్నం చేస్తోంది. డైవర్షన్ పాలిటిక్స్‌తో విషప్రచారం చేసి మరోసారి ప్రజల్ని మోసం చేయాలని కాంగ్రెస్ చూస్తుంది. బీసీ రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తుంది. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో ఓట్లు వేయించుకుని జంతరమంతర్ వద్ద ధర్నా పేరుతో కాంగ్రెస్ పార్టీ వేషాలు వేస్తుంది. అన్ని రంగాల్లో కాంగ్రెస్ విఫలమై కప్పిపుచ్చుకునేందుకు నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.

వేధింపుల కేసులో హెచ్‌డీ రేవణ్ణ పిటిషన్

బెంగుళూరు, ఆగస్టు 6(జనంసాక్షి) : జేడీయూ ఎంపీ, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణను లైంగిక వేధింపుల కేసు నుంచి బయటపడేసేందుకు అతడి తండ్రి, జేడీయూ ఎమ్మెల్యే హెచ్‌డీ రేవణ్ణ అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. తన కుమారుడిపై నమోదైన లైంగిక వేధింపుల కేసును కొట్టివేయాలంటూ కర్ణాటక హైకోర్టులో పిటిషన్ వేశాడు. పని మనిషిని లైంగికంగా వేధించాడనే ఆరోపణలతో హసన్ జిల్లాలోని హొలెనరసిపుర పోలీస్‌స్టేషన్‌లో ప్రజ్వల్ రేవణ్ణపై కేసు నమోదైంది. దాంతోపాటు అతడిపై మరో మూడు లైంగిక వేధింపుల కేసులు కూడా నమోదయ్యాయి. వాటిలో ఒక కేసులో ఇటీవల ప్రజాప్రతినిధుల కోర్టు ప్రజ్వల్‌ను దోషిగా తేల్చింది. అతడికి జీవితఖైదు కూడా విధించింది. ఈ నేపథ్యంలో హొలెనరసిపుర పీఎస్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని హెచ్‌డీ రేవణ్ణ హైకోర్టును ఆశ్రయించారు.

సంక్షేమ పథకాలపై సీఎం చిత్రం వాడుకోవచ్చు

• మద్రాస్ హైకోర్టు తీర్పును తోసిపుచ్చిన సుప్రీం

ఉత్తర్వులను సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి భారీ ఊరట కల్పించింది. జులై 31న ఇచ్చిన తన ఉత్తర్వులో సంక్షేమ పథకాల్లో ప్రస్తుత, మాజీ ముఖ్యమంత్రుల ఫొటోలను ఉపయోగించకూడదని డీఎంకే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్ అయిన ఏఐఏడీఎంకే నాయకుడు సీవీ షణ్ముగంకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్ వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం రూ.10 లక్షల జరిమానా విధించింది. తమిళనాడు సంక్షేమ పథకాలలో ముఖ్యమంత్రి పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖల్చిన పిటిషన్ సరికాదని, చట్టపరమైన ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోలను వినియోగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ మద్రాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు.. కొత్తగా తీసుకురానున్న సంక్షేమ పథకాల్లో ప్రస్తుతం జీవించి ఉన్న నాయకుల పేర్లు వాడొద్దని.. పథకాలపై ప్రచారం చేసుకునే సమయంలో మాజీ సీఎంల ఫొటోలు, పార్టీ జెండాలను ఉపయోగించకుండా నిషేధం విధించింది. దీన్ని సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఎన్నో రాష్ట్రాల్లో నాయకుల పేర్లతో పథకాలు ప్రవేశపెట్టారని.. దీనిపై ఎలాంటి న్యాయపరమైన నిషేదాజ్ఞలు లేవని ధర్మాసనం ఎదుట తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. పిల్ దాఖలు చేసిన పిటిషనర్‌పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయంలో పిటిషనర్‌కు ఆందోళన ఉంటే.. అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నేతలతో ఉన్న పథకాలను ఎందుకు సవాల్ చేయలేదని ప్రశ్నించింది. పలు పథకాలకు ప్రధాని, రాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తుల ఫొటోలు ఉపయోగించుకోవచ్చని సుప్రీం గతంలో అనుమతి ఇచ్చిందని.. దేశవ్యాప్తంగా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని.. రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వేదికలు చేసుకోవద్దంటూ హెచ్చరిస్తూ పిటిషనర్‌కు రూ.10లక్షల జరిమానా విధించింది.

కంచెతో కబ్జాలకు చెక్ పెడదాం

• 250 కోట్ల సంవత్సరాల చరిత్రను కాపాడుకుందాం

• రాక్ సొసైటీ ఫిర్యాదులను పరిశీలించిన హైడ్రా కమిషనర్

హైదరాబాద్, ఆగస్టు 06 (జనంసాక్షి) : రంగారెడ్డి జిల్లా గండిపేట మండలంలోని పుప్పాలగూడ గ్రామంలో 200ల ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా చుట్టూ కంచె ఏర్పాటు చేస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. ఇక్కడ దేవాలయాలకు, దర్గాకు 10 ఎకరాల వరకూ భూమి ఇచ్చినట్టు చెబుతున్నారని, దీనిని కూడా రెవెన్యూ వాళ్లతో పరిశీలిస్తామన్నారు. ఆ మేరకు హద్దులు నిర్ధారించి కంచెలు వేస్తామన్నారు. 452/1, 454/1 సర్వే నంబర్లలో ఉన్న కొండలను పరిరక్షించాలని కోరుతూ సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వివిధ మతాలకు సంబంధించి కేటాయించిన భూముల వివరాలను తెలుసుకున్నారు. త్వరలోనే వారందరితో సమావేశం ఏర్పాటు చేసి వారికి కేటాయించిన భూముల మేరకు ఫెన్సింగ్ వేసి అంతవరకే పరిమితం చేసి, మిగతా భూమిని పరిరక్షిస్తామన్నారు. ఎంతో ఎత్తుగా సహజ సిద్ధంగా ఉన్న గుట్టలను, 250 కోట్ల సంవత్సరాల చరిత్ర గల కొండలను కాపాడితే ప్రకృతిని పరిరక్షించనవాళ్లం అవుతామన్నారు. ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదనే హైకోర్టు ఉత్తర్వులను కూడా పరిశీలిస్తామన్నారు. ఈ గుట్టలను ఆసుకుని ఉన్న భగీరథమ్మ చెరువును కూడా పరిరక్షించాలని స్థానికులు కోరారు. చెరువుకు వరదను తెచ్చే ఇన్లెట్స్ కూడా మూసేసారని, చారిత్రక గుట్టల చెందనే ఉన్న ఈ చెరువును కాపాడితే ప్రకృతిని పరిరక్షించినట్టు అవుతుందన్నారు. నార్సింగ్ ప్రాంతంలో 160 ఎకరాల మేర ఉన్న చారిత్రక రాళ్ల గుట్టలను కూడా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు.

అదుపు తప్పి నదిలో పడిపోయిన కారు

ముగ్గురు మృతి

ఢిల్లీ, ఆగస్టు 6(జనంసాక్షి) : హిమాచల్ ప్రదేశ్‌లో ప్రమాదం చోటు చేసుకుంది. సిమ్లాలో ఓ కారు అదుపుతప్పి నదిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిర్గావ్ ప్రాంతానికి చెందిన నలుగురు వ్యక్తులు కారులో వెళ్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో డ్రైవర్ కారుపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో కారు అదుపుతప్పి పబ్బర్ నదిలోకి పడిపోయింది. ఈ ప్రమాదంలో కారులోని ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మృతులను విశాల్ ఠాకూర్, అభ్య కందియాన్, హిమాన్షుగా గాయపడిన వ్యక్తిని హర్ష్ చౌహాన్‌గా గుర్తించారు. నది నుంచి మృతదేహాలను బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం సివిల్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భర్త వేధింపులు తాళలేక బలవన్మరణం

న్యూఢిల్లీ, ఆగస్టు6 (జనంసాక్షి) : కోటి ఆశలతో అత్తింట్లో అడుగుపెట్టిన ఓ మహిళ.. పెళ్లైన ఐదు నెలలకే తనువు చాలించింది. భర్త వేధింపులు తాళలేక బలవన్మరణానికి పాల్పడింది. అయితే, భర్త మాత్రం తన భార్య ఆత్మహత్య చేసుకుందని చెప్తుండగా.. యువతి కుటుంబం మాత్రం కట్నం కోసం తమ బిడ్డను హింసించి హత్య చేశారని ఆరోపిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్నోకు చెందిన అనురాగ్ సింగ్ హాంకాంగ్‌కు చెందిన షిప్ మేనేజ్‌మెంట్ సంస్థలో సెకండ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నాడు. అతడికి మధు (32) అనే మహిళతో ఈ ఏడాది ఫిబ్రవరి 25న వివాహం జరిగింది. అయితే, వివాహం సమయంలో రూ.15 లక్షలు కట్నం డిమాండ్ చేసినట్లు యువతి తల్లిదండ్రులు ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను కూడా యువతి ఫ్యామిలీ చూపించింది. పెళ్లి సమయంలో రూ.5 లక్షలు ఇవ్వగలిగినట్లు చెప్పారు. అయితే, పెళ్లైన తర్వాత అనురాగ్ తనకు కట్నం కోసం పదేపదే ఫోన్ చేసి ఒత్తిడి చేశాడని మధు తండ్రి ఫతే బహదూర్ సింగ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పెళ్లైన నెలలోపే తొలిసారి తన కూతురు మధుపై అల్లుడు అనురాగ్ దాడి చేశాడని, దీంతో ఆమె పుట్టింటికి తిరిగి వచ్చినట్లు చెప్పారు. అడిగిన కట్నం చెల్లించామని.. దీంతో బిడ్డను తిరిగి తీసుకెళ్లినట్లు వివరించారు. అయితే, తన కూతురిని హింసించడం మాత్రం ఆపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు అనురాగ్ వేరే అమ్మాయితో వివాహేతర సంబంధంలో ఉన్నాడని ఆరోపించారు. ఇటీవలే ఓ హోటల్‌లో తన మాజీ ప్రియురాలితో ఓ రాత్రి గడిపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. జులై 31న హోటల్ బుకింగ్‌కు సంబంధించిన వివరాలను కూడా ఫిర్యాదులో పంచుకున్నారు. ఆగస్టు 3 ఆదివారం నాడు అనురాగ్ తనపై దాడి చేసినట్లు మధు తన అక్క ప్రియతో చెప్పినట్లు యువతి తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. తన కూతురు గర్భవతి అని, తనను కడుపు తీయించుకోమని ఒత్తిడి చేసినట్లు చెప్పారు. 'ఆగస్టు 4న సాయంత్రం 4:32 గంటలకు అతను ఫోన్ చేసి నా కూతురు ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని చెప్పాడు. అతడే నా కూతురిని చంపాడని నేను అనుకుంటున్నాను' అని మధు తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోవైపు మధు అక్క ప్రియ మాట్లాడుతూ.. 'నా చెల్లి చాలా లైవ్‌లీ పర్సన్. కానీ అనురాగ్ మాత్రం ఆమె ఎవరితోనూ మాట్లాడటం ఇష్టపడేవాడు కాదు. స్నేహితులతో కూడా మాట్లాడనిచ్చే వాడు కాదు. ఆఖరికి మాతో కూడా మాట్లాడొద్దని చెప్పేవాడు. అతను ఊర్లో లేనప్పుడు మాత్రమే మేము మాట్లాడుకునే వాళ్లం. ఆమె ఫోన్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేసేవాడు. ఎటువంటి కారణం లేకుండానే మా చెల్లిని కొట్టేవాడు. తనతో కలిసి డ్రింక్ చేయమని ఒత్తిడి తెచ్చేవాడు. చివరి సారిగా తనతో మాట్లాడినప్పుడు.. అనురాగ్ కొట్టినట్లు చెప్పింది. అప్పుడు తనని ఇంటికి తీసుకురావాలని అనుకున్నాను. కానీ మళ్లీ గొడవ జరుగుతుందనే భయంతో ఆగిపోయాను' అంటూ చెప్పుకొచ్చింది.

రిజర్వేషన్ల ధర్నాతో బిజెపి కళ్లు తెరవాలి

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

న్యూఢిల్లీ, ఆగస్ట్6 (జనంసాక్షి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం జంతర్ మంతర్ చలో ఢిల్లీ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణఅన్నారు. ఈ ధర్నాతో బిజెపి కళ్లు తెరవాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం తమ పోరాటం ఆగబోదన్నారు. ఈ మహాధర్నాకు 50 మంది కాంగ్రెస్ ఎంపీలు మద్దతిచ్చారని చెప్పారు. బీజేపీకి రిజర్వేషన్లు అంశంలో క్లారిటీ లేదన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఇస్తూ.. తెలంగాణలో అడ్డుకుంటాం అంటున్నారని ఫైర్ అయ్యారు. రిజర్వేషన్ల కోసం తమపోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. తెలంగాణ బీజేపీ నేతలకు రిజర్వేషన్లపై క్లారిటీ లేదన్నారు. బీసీలకు రిజర్వేషన్ ఇస్తే అడ్డుకుంటామని బీజేపీ నేతలు మాట్లాడుతున్నారు. బీజేపీ తెలంగాణ నేతలు పార్టీ సమావేశాలు పెట్టుకుని రిజర్వేషన్ అంశాల్లో క్లారిటీ తీసుకోవాలని సూచించారు. ప్రజలకు బీసీలకు ఏ విధంగా న్యాయం చేయాలో బీజేపీ నాయకులు ఆలోచన చేయాలన్నారు. బీసీలకు న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను కేంద్రం ఆమోదించాలనే డిమాండ్ తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆగస్టు 6న జంతర్‌మంతర్ దగ్గర మహా ధర్నా జరుగుతోంది. ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ హేశ్ కుమార్ గౌడ్‌తోపాటు మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీలోని బీసీ నేతలు, బీసీ సంఘాల నాయకులంతా హాజరయ్యారు.

తొలగించిన ఓటర్ల వివరాలు ఇవ్వండి

ఆగస్టు 9వ తేదీలోగా అందించాలి

బీహార్ ఎన్‌ఐఆర్ వ్యవహారంలో ఈసీకి సుప్రీం ఆదేశం

అనంతరం మరోసారి కోర్టును ఆశ్రయించింది. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను ఇచ్చినప్పటికీ ఓటర్ల తొలగింపునకు కారణాలు చెప్పలేదని ఎన్‌జీవో తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తమ వాదనలు వినిపించారు. దీనిపై న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం స్పందిస్తూ, తొలగించిన ఓటర్ల జాబితా వివరాలు ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఇచ్చినందున ఆ వివరాలను ఎన్‌జీవోకు కూడా అందించాలని ఈసీ తరఫు న్యాయవాదిని ఆదేశించింది. ప్రస్తుతం జాబితా వివరాలను అందిస్తుందని, ఆ తర్వాత కారణాలను వివరిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ డ్రామాలు

• ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

న్యూఢిల్లీ, ఆగస్టు6 (జనంసాక్షి) : బీసీలను రిజర్వేషన్ల పేరుతో మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ పూనుకున్నదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేసే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అలవికాని హామీలిచ్చి తెలంగాణలో అధికారంలోకి వచ్చింది అని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక దిక్కుతోచని స్థితిలో రేవంత్ రెడ్డి మంత్రిమండలిని, పార్టీ ఎమ్మెల్యేలను, బీసీ సోదరులను వెంటబెట్టుకుని వచ్చి జంతర్ మంతర్ వద్ద డ్రామా చేస్తుండు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ధర్నాలు, డ్రామాతో ఏ మాత్రం లాభం లేదు, బీసీలకు ఒరిగేదేమీ ఉండదు అని పేర్కొన్నారు. రాజ్యాధికారంలో మా న్యాయమైన వాటా కోసం, హక్కుల సాధనకు ఇటువంటి ధర్నాలు,ఉద్యమాలు ఎన్నో చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తొలినాళ్లలోనే మహానేత కేసీఆర్ మహిళలు, బీసీలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలంటూ అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపారు. మోసపు మాటలు చెప్పి, 432 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుండు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మున్నూరు కాపు, ముస్లిం, లంబాడ, రజక, యాదవ్, కుర్మ కులాల వారికి చోటు లేకపోవడం బాధాకరం. రేవంత్ రెడ్డి ఆదరాబాదరాగా బీసీ కులాల కార్పొరేషన్స్ ఏర్పాటు చేసి ఏడాదిన్నర పూర్తయినా కూడా అణా పైస విడుదల చేయలే అని మండిపడ్డారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయడంలో చిత్తశుద్ధి ఉంటే రాహుల్ గాంధీ పార్లమెంటులో గళమెత్తాలి, కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచాలి. లోకసభ, రాజ్యసభల్లో కలిపి కాంగ్రెస్, ఇండియా కూటమికి 300 మందికి పైగా సభ్యులు ఉన్నారు, కేంద్రాన్ని ఒప్పించి బీసీ బిల్లు పెడితే బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుంది, రిజర్వేషన్స్ కు చట్టబద్ధత లభిస్తుంది అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.

స్త్రీలను గౌరవించండి : మెతుకు ఆనంద్

హైదరాబాద్, ఆగస్టు6 (జనంసాక్షి) : అందాల పోటీలు పెట్టామని గొప్పలు చెప్పుకోవడం కాదు.. ముందు స్త్రీలు, మహిళా ప్రతినిధులను గౌరవించడం నేర్చుకోండి అని కాంగ్రెస్ నేతలను మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సూచించారు. మహేశ్వరం నియోజక వర్గం పరిధిలోని బాలాపూర్‌లో ప్రభుత్వం అధికారి కంగా నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశపూర్వకంగా అవమానించడం విచారకరం అని ఆయన పేర్కొన్నారు. తన నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రా రెడ్డి.. ప్రోటోకాల్ పాటించకుండా ఓడిపోయిన కాంగ్రెస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని వేదిక మీద కూర్చోబెట్టి, తనకు చోటు లేకపోవడంతో అధికారిక కార్యక్రమంలో ఇదెక్కడి అన్యాయం అని ప్రశ్నించినందుకు గాను స్థానిక ఎమ్మెల్యే, అందులోనూ మహిళా ఎమ్మెల్యే అని కూడా చూడకుండా కాంగ్రెస్ కార్యకర్తలు సబితా ఇంద్రా రెడ్డి మీదకు దూసుకురావడం కాంగ్రెస్ పార్టీలో మహిళలకు దక్కుతున్న గౌరవానికి నిదర్శనం అని మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. ఒక ఆడబిడ్డకు ఇంత అవమానం జరుగుతుంటే చూసి చూడనట్టు వ్యవహరించిన బాధ్యతరహిత మంత్రి శ్రీధర్ బాబు అని ఆనంద్ ధ్వజమెత్తారు. మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే అని చూడకుండా గతంలో కూడా నిండు సభలో కించపరిచారు. రాజ్యాంగ పరమైన నియమాలకు అనుగుణంగా, సబితా ఇంద్రారెడ్డికి పూర్తి భద్రత కల్పించాల్సిన పోలీసులు కాంగ్రెస్ నాయకులకు భయపడి రక్షణ కల్పించలేకపోయారు. ప్రభుత్వం తరపున జరిగే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సైతం గాంధీ భవన్‌లో జరిగే రాజకీయ కార్యక్రమంలాగా కాంగ్రెస్ పార్టీ మార్చేసిందని ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా దినోత్సవం నాడు మాట్లాడుతూ.. అవకాశం వస్తే ఆడవారు ఏ రంగంలోనైనా రాణిస్తారని, రాజకీయాల్లోకి మహిళలు కూడా రావాలని పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ముందు మీరు మహిళలను గౌరవించండి. రాష్ట్రంలో అసెంబ్లీ సాక్షిగా, టీవీ చర్చా కార్యక్రమాల్లో, మీడియా సమావేశాల్లో మహిళల హుందాతనానికి భంగం కలిగించేలా మీరు వ్యాఖ్యానిస్తుంటే, మీ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు మిమ్మల్ని అనుసరిస్తూ.. మహిళలను ప్రత్యక్షంగా వేదికలపైన సైతం కించపరుస్తూ శునకానందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370